కొత్తల్లుడలిగాడా—కొత్తకోడలు సిగ్గుపడుతోందా? మావయ్య ఆవేశంగా ఉన్నాడా?—అత్తయ్యకు అయాసంగా ఉన్నదా?- ఆడపడుచు మూతి ముడుచు కూర్చుందా? తాతయ్య కోపంగా ఉన్నాడా?—నాన్నమ్మ నసగడం మానలేదా?

అయితే—

ఇంటిల్లిపాదినీ నవ్వించి కవ్వించే

ప్రభవ

సరికొత్త సుచిత్ర మాసపత్రిక

సంచలన చిత్రనిర్మాత శ్రీ ఎమ్వీయస్ సంచాలకుడిగా,

సంక్రాంతికి ప్రారంభ సంచికగా, డిసెంబర్‌లో అనేకానేక ఆకర్షణలతో సర్వాంగ సుందరంగా వెలువడుతోంది.

ఆదరించి, అభిమానించి, ఆనందిస్తూ ఆశీర్వదించండి.

మేనేజింగు పార్టనర్ : శ్రీరంగనాయకులు

ఎడిటర్ & పబ్లిషర్ : లలితా గోపాలకృష్ణ

వివరాలకు : మేనేజర్, 'ప్రభవ' సుచిత్ర [illegible] పత్రిక,
అరండల్ పేట, ఏలూరు రోడ్, విజయవాడ-520 002.

సంస్థాపకులు
కీ॥ శే॥ వి.వి. రాఘవయ్య

జ్యోతి

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి. లీలావతి
రాఘవయ్య

సచిత్ర మాసపత్రిక
డిసెంబర్ 1977

సహకార సంపాదకుడు : వేమూరి సత్యనారాయణ

సంపుటి 15

విషయసూచిక

సంచిక 11

మయసభ	11	ఎ. రామసంజీవి
భూమి గుండ్రంగావుంది (సీరియల్)	16	బీనాదేవి
వస్త్ర సన్యాసిని కథ	33	వసుంధర
చెట్టూ-ఛాయా (సీరియల్)	43	ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి
పక్షులు	57	పామర్తి రాజేంద్రప్రసాద్
అతిథి	66	ముప్పిడి ప్రభాకరరావు
నా మాటే నెగ్గింది	73	స్వామి చిత్రానంద
నళ్ళ కళ్ళజోడు	77	గుత్తుల భాస్కరరావు
మనిషికి ఏం కావాలి? (సీరియల్)	84	కొమ్మూరి వేణుగోపాలరావు
మధురవాణి	98	కె. వి. నాగేశ్వరరావు
మెరుపు	100	వీరభద్రరావు పమ్మి
ఆడదాన్ని ఉద్ధరించాలా ఎందుకు? ఎలా?	109	బీనాదేవి
పదబంధ ప్రహేళిక	114	శ్రీ శ్రీ
మీ ప్రశ్నకు మా జవాబు / మా ప్రశ్నకు మీ జవాబు	116	ధనికొండ హనుమంతరావు

నవలానుబంధం

ఉదయాగమం—తల్లావఝ్ఝల సుందరం

ముఖచిత్రం : 'ఆమె కథ'లో మురళీమోహన్, శ్రీప్రియ

జ్యోతి, 17 B రాజారాం కాలనీ, P. B నెం 2650, మద్రాసు 600 024.
ఫోన్: 423123. సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో) రు. 42/-

తొలిమాట

జ్యోతి నిర్వహించిన దీపావళి నవలల పోటీలో పాల్గొన్న రచయితలకు, ఉత్తమ నవలల ఎన్నికలో సహకరించిన న్యాయ నిర్ణేతలకు మా కృతజ్ఞతలు. బహుమతులను పొందిన రచయితలకు మా అభినందనలు.

మేమాశించినదానికన్నా అధిక సంఖ్యలో పోటీ పరిశీలనకు నవలలు రావడం సంతోషం కల్గించింది. అయితే ఉత్తమ నవలలు ఎన్నికలో పాల్గొన్న ఒక న్యాయ నిర్ణేత వ్యాఖ్యానించినట్లు "అధికభాగం నవలలపై సినిమా కథల ప్రభావం చాలా ఎక్కువగా ఉన్నది. ఒక మంచి నవల రాసే ప్రయత్నంకన్నా ఒక సినిమాకు పనికొచ్చేలా కథ రాద్దామన్న ధ్యేయం ప్రధానంగా కన్పిస్తూంది అధికభాగం నవలలలో" ఇది నిజంగా 'తెలుగు నవల'కు ఆందోళన కలిగించే ప్రభావమేనని మేము భావిస్తున్నాము. అలాగే ఎక్కువ నవలలో సహజంగా కథ నడిపేకంటే 'టూ మచ్ డ్రమెటైజేషన్'కు రచయిత లెక్కువగా ప్రయత్నించినట్లు కన్పిస్తూంది. అవసరమైనచోట, అవసరమైన మేరకు 'డ్రమెటైజ్' చెయ్యడం అవసరమే నన్నది మేంకాదనము. అలా కాకుండా అందుకు విరుద్ధంగా జరిగిన రచనల విషయంగా బాధపడ్డాము.

'ఎమర్జన్సీ-దాని ఫలితాలు'—ఈ విషయంపై కొంతమంది రచయితలు నవలలు పంపేరు. తొలి పరిశీలనలో ఈ సమస్యపై పది నవలలు చూపి తప్పకుండ ఒక్క నవలయినా ఎన్నికవుతుందేమోనని ఆశించాము. కాని వాటిలో ఒక్కటికూడ ప్రచురణకు స్వీకరించబడలేదు. ఆ సమస్య సమగ్రంగా గాని, సవ్యంగాగాని, సమర్థవంతంగా గాని ఏ నవలలోనూ చిత్రింపబడలేదు.

అన్నిటికన్నా మాకు బాధకలిగించిన మరో విషయం. పోటీలో 'మొదట పన్నెండు నవలల స్థాయి'కి చేరిన వాటిలో రెండు నవలలు 'అతి తక్కువ పేజీలు (ముద్రణలో కనీసం 80 పేజీలు కూడా మించకుండా) వస్తున్నాయన్న సాంకేతి పరమైన లోపంవల్ల పరిశీలననుంచి తొలగించబడ్డాయి. రచయితలు పోటీ విబంధనల సరిగా గమనించక పోవడంవల్ల ఇలా జరిగి ఉండవచ్చును.

బహుమతు లివ్వబడ్డ మూడు నవలలు కాక, మరో ఏడు నవలలు సాధార ప్రచురణకు స్వీకరించబడ్డాయి. ఆ వివరాలు లోపల మరో పేజీలో ఉన్నాయ చూడగలరు.

ఉత్తరాలు

జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక చదివేను. ముఖ్యంగా, సుధామగారి 'కార్టూన్ సిద్ధాంత వ్యాసం' చదివాక, ఈ పదిహేను పైసలూ ఖర్చుపెట్టాల్సి వచ్చింది! ధ్వని సిద్ధాంత ప్రయోగకులుగా జయదేవ్, బాబుగార్లు ప్రముఖులని ఆయన రాశారు. నేనూ అంగీకరిస్తాను. అయితే, రేఖా ధ్వనిని అత్యుత్తమంగా ప్రయోగిస్తున్న కార్టూనిస్టు, (బాపు తరవాత అంతటి స్థానం ఆక్రమిస్తున్నవాడు!) చంద్ర పేరు వ్యాసంలో ఎక్కడా దొర్లక పోవటం(?) పెద్దలోపం. ఇందుకు కారణం-చంద్ర ఇప్పుడు 'వందలకొద్దీ' కార్టూన్లు గియ్యకపోవటమేనా? వాసి కాక. రాశి ముఖ్యమంటే నేనేం మాట్లాడలేను.

-పి. వి. ఆర్. శివకుమార్. హైదరాబాదు

మీరు నవంబర్ నెలలో ప్రచురించిన "మయసభ" అనే శీర్షిక చాలా బాగా ఉన్నది. రచయిత నవీన యుగములో "మయసభ"ను చాలా చక్కగా వర్ణించినారు. ప్లేటుఫిరాయింపు రాజకీయవేత్తల శీలాన్ని, ఇందిరాగాంధీ అంతరాత్మను, ప్రస్తుత రాష్ట్రపతికి 1967లో జరిగిన అన్యాయాన్ని కూడా చక్కగా వర్ణించినారు.

రచయిత ఎ. రామసంజీవిగార్కి నా హృదయ పూర్వక అభివందనములు.

—లోయ తాండవకృష్ణ, రేపల్లె.

రెండు వాదాలువిని మీరిచ్చిన తీర్పూ, మీ తప్పిదాన్ని కప్పి పుచ్చుకున్న నేర్పూ, బాగుంది! నా ఉత్తరంగానీ శ్రీ సి.యస్. రావు ఉత్తరంగానీ ప్రచురించక తప్ప దాట్లు వేయటం, సంపాదకుడిగా మీ చాకచక్యం, లౌక్యం చక్కగా ప్రదర్శించుకున్నారు

"రాజీ" "కోళ్ళపందెం" కథావస్తువు లొక్కటే అని మీరు ఒప్పుకున్నారు. అందుకు అభినందనలు. అయితే-ఇందువల్లనైనా సంవత్సరాంతపు ఉత్తమ కథ ఎన్నిక పోటీలో "రాజీ" కథను చేర్చకూడదు. అది మీ కనీస కర్తవ్యంగా భావిస్తున్నాను.

—నందిని సిద్దారెడ్డి, హైదరాబాదు.

("రాజీ" కధ కాపీగా మేం భావించలేదని గత సంచికలోనే వివరించాము. ఉత్తరాలు ప్రచురించకపోవడం "కప్పదాట్లు" వేయడంకోసం గాదు. అవసరమయిన అంశాల్ని మాత్రం తీసుకొంటే చాలన్న మా నిర్ణయాన్ననుసరించి అలా చేయబడింది. గత సంచికలోని మా సమాధానంలో మా అభిప్రాయమే ఉంది. అందులో "చాకచక్యమూ", "లౌక్యమూ" పై పాఠకునికి కన్పించటం దురదృష్టం.

—ఎడిటర్)

పదబంధ ప్రహేళిక గురించి—

ఎంత తికమకపెట్టేవిగా ఉంటే అంత గొప్ప అనుకోవడం పొరపాటు. ఒకప్పటి శ్రీశ్రీగారి ప్రహేళికలు ఎంత ఆహ్లాదకరంగా ఎంత ఎన్‌టర్‌టెయినింగ్‌గా ఉండేవో అంత చప్పగా ఉంటున్నాయిప్పుడు. అయితే వాటిని సాల్వ్


ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
అర్ధాంగి
NKR
నిర్మాత: ఎ.వి. సుబ్బారావు
దర్శకత్వం: ఎ. మోహన్‌గాంధి
సంగీతం: టి. చలపతిరావు
నవయుగ

చేయటం ఇప్పుడు కష్టంగానే కనిపిస్తున్నది. కానీ క్లూ వాక్యాలు ఏమాత్రం థ్రిల్లింగ్‌గా ఉండటం లేదిప్పుడు. పూర్వపు ప్రహేళికల్లో "శ్రీశ్రీనెస్" కనబడేది. ఇప్పుడట్లా కాదు. ఇట్లాంటి క్లూలతో ఇంతకంటే కష్టమైన ప్రహేళికలను శ్రీశ్రీయే కాకుండా ఇంకెవరైనా తయారుచేయగలరు. ప్రహేళికలు సులభంగా ఉండాలనటంలేదు నేను. కష్టతరంగా ఉండటం మాత్రమే ముఖ్యం గాదని నేను చెప్పదల్చుకున్నది. ఎన్‌టర్‌టెయినింగ్‌గాకూడా ఉండాలని నా ఉద్దేశం.

బహుమతిని పూర్తిగా రద్దుచేసి ప్రహేళికలను మునుపటిలానే మనోరంజకాలుగా ఉండనివ్వండి. ఎక్కువమంది సాల్వుచేయగలిగితే శ్రీశ్రీగారి గొప్పతనమేమీ తగ్గదు.

—నాగరాజు, హైదరాబాదు.

కొత్త రచయితలకు తగిన ప్రోత్సాహమివ్వటంలేదని కొందరు మీ దృష్టికి తేవటము, ప్రోత్సాహము ఇవ్వకుండా వుండటంలేదని మీరు సమర్థించుకోవటం జరుగుతూనే వుంది. ఈ విషయమై నేను కొన్ని సూచనలు మీ ముందుంచుతున్నాను. సహృదయతతో పరిశీలిస్తారని ఆశిస్తాను.

పాత కొత్త రచయితలని మనం వర్గీకరిస్తున్నప్పుడు పాత రచయితంటే పేరున్న, రచనా వ్యాసంగములో అనుభవమున్నవారినీ కొత్త రచయితంటే అప్పటివరకూ ప్రచురించబడిన వేవీ లేని-లేదా తానెంతవరకు కథా రచన చేయగలనని ప్రయోగాత్మకంగా ఓ కథ వ్రాసి కొత్తగా కథారచనను చేపట్టినవారని అనుకోవచ్చు. ఓ పత్రిక విలువ అందులో ప్రచురింపబడే కథల స్థాయిని బట్టి వుంటుంది. ఏ పత్రికా నిర్వాహకులు తమ పత్రిక స్థాయిని తగ్గించగల రచనల ప్రచురణకు పూనుకోరు. కాబట్టి అనుభజ్ఞులైన, ప్రజాదరణగల రచయిత రచనలు మాత్రమే ప్రచురణకు నోచుకుంటూ వుంటాయి. వారి రచనల్లో పర్‌ఫెక్షన్ వుంది కనుక. ఓ కొత్త రచయిత కలం నుండి వెలువడిన ఓ కథ ఎప్పుడైనా ప్రచురించబడిందనుకుందాం. అది ఆ రచయితకు అవకాశాన్నిచ్చిప్రోత్సహించాలనే ఉద్దేశంతో జరగటంలేదు. ఆ రచయిత పాఠక లోకానికి కొత్త అయినా ఆ కథకు ఆశించిన స్థాయి వుంది కాబట్టి ప్రచురింపబడుతూవుంది. కానీ అన్ని కొత్త కలాల నుండి అంత ప్రమాణాలను ఆశించటానికి వీల్లేదు. అభినందించదగ్గ కథలు కాకపోయినా, ఫర్వాలేదనిపించే వాటినైనా ప్రచురణకు స్వీకరించినప్పుడే కొత్తవారికి ప్రోత్సాహమిచ్చినట్లవుతుంది. కొత్తవారి నుండికూడ ఎక్కువ స్థాయిగల కథలనే ఆశించి, అలాంటివాటినే ప్రచురణకు స్వీకరించినపుడు ప్రత్యేకంగా వారికి చేస్తున్న ఫేవర్ ఏముంది?

—ఆర్. లక్ష్మీనారాయణ, గుంటూరు.

(మరోసారి మా విన్నపం: జ్యోతిలో ప్రసిద్ధులయిన వారి రచనలు మాత్రమే ప్రచురితంకావడంలేదు. ఎందరో కొత్త రచయితలు చోటు చేసుకొంటున్నారు. పిమ్మట ప్రసిద్ధ రచయితల జాబితాలోకి చేరుతూనూ వున్నారు. జ్యోతి రచయితలనుగాక, రచనలనే పరిశీలిస్తుంది. కొత్తవారి రచనలయినా పరిశీలనలో ప్రచురణార్హత ఉన్నదని జ్యోతి సంపాదకవర్గం భావించినప్పుడు రచయితలు కొత్తవారన్న కారణంగా ప్రచురణ జరపడంలో ఏ తేడాలు చూపబడవు. —ఎడిటర్.)

దీపావళి నవలల పోటీ ఫలితాలు

జ్యోతి నిర్వహించిన దీపావళి నవలల పోటీలో రచయితలు, రచయిత్రులూ అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాము.

దీపావళి నవలల పోటీలో బహుమతులు పొందిన నవలల వివరములు ఇవి.

ప్రథమ బహుమతి : రు. **2000/-**

ఉదయరాగమ్—రచన తల్లావఝ్ఝల సుందరం

ద్వితీయ బహుమతి: రు. **1000/-**

భాను—రచన శివల జగన్నాథరావు

తృతీయ బహుమతి : రు. **750/-**

ఒకటి ఒంటరి అంకె—రచన : మల్లాది వెంకటకృష్ణమూర్తి

ఈ మూడు నవలలతోపాటు పోటీకొచ్చిన నవలలో ఈ క్రింది నవలలు సాధారణ ప్రచురణకు స్వీకరించాము.

జీవితాని కో మలుపు—రచన కె ఎస్వీ

వచ్చీరాని వయసు —రచన ఇచ్ఛాపురపు రామచంద్రం

పూలూ-ముళ్ళూ —రచన ఐ. వి. యస్. అచ్యుతవల్లి

ఆకాశ దీపాలు — రచన యండమూరి వీరేంద్రనాథ్, కాటూరి రవీంద్ర త్రివిక్రమ్

ఇరుకు గదులు —రచన మధురాంతకం నరేంద్ర

వెలిగే దీపం —రచన హజరా


ధర్మధార —రచన చెల్లూరి సీతారాజేశ్వరరావు

ఎన్నికయిన నవలలలో బహుమతి పొందిన మూడు నవలలూ వరుసగా జ్యోతి నవలానుబంధంలో ప్రచురింపబడుతాయి. సాధారణ ప్రచురణకు స్వీకరించబడ్డ నవలలు ఆ పిమ్మట జ్యోతి నవలానుబంధంలో ప్రచురింపబడుతాయి

జ్యోతి దీపావళి నవలల పోటీకి సంబంధించిన విశేషాలు తొలిమాటలో ప్రసావించాము. గమనించగలరు.

ఎడిటర్


KayGeeLene
FABRICS
FOR
LIVE LONG
STYLES!
LOOK LONG
FASHIONS!!
BANKIMCHANDRA & CO.
BOMBAY-400 002.
Bachi..
SAMATA



మయసభ

మనిషి ఏదయినా ప్రశ్న వేస్తే దానికి కారణం 'జిజ్ఞాస' అంటారు.

ఇందిరాగాంధీ ఏదయినా ప్రశ్నవేస్తే దానికి కారణం ఆవిడ అంతరంగంలో ఒక నాటకానికి అవనిక జారడం అన్న మాట.

1969 ఆగస్టులో ఆవిడ "క్రమ శిక్షణ కోసం క్రమశిక్షణా? ఎందుకు? ధ్యేయం లేని క్రమశిక్షణ ఎందుకు?" అని ప్రశ్నించింది.

1977 అక్టోబర్‌లో "ఐకమత్యంకోసం ఐకమత్యం ఎందుకు? ధ్యేయంలేని ఐకమత్యం ఎందుకు?" అని ప్రశ్నించింది.

1969 లో ఆమె కాంగ్రెసును రెండు ముక్కలు చేసింది.

1977 అక్టోబర్‌లో మళ్ళీ అదేపని చేయబూనింది కాని వెనువెంటనే అది ఆశించిన ఫలితాల నివ్వకపోవడంతో చాల జాగ్రత్తగా, ఎవరికీ తెలియకుండా వెనకడుగు వేశాననుకుంటూ, వెనకడుగు వేసింది.

కొందరిని ఎల్లకాలమూ, ఎల్లరినీ కొంతకాలమూ మోసపుచ్చ వచ్చునుగాని, ఎల్లరినీ ఎల్లకాలమూ మోసపుచ్చలేము— అన్న ప్రాధమిక సత్యాన్నింకా గుర్తించినట్లు లేదు ఆమె.

పదేళ్ళపాటు మకుటంలేనిమహారాణీలా వెలిగిన వ్యక్తికి, ముఖ్యమంత్రులు సీనియర్ నాయకులు, ఐ.ఎ.ఎస్ అధికారులూ తొత్తుల్లా వుంటే వారిమీద దర్జాగా నడిచి వెళ్ళడానికి అలవాటుపడ్డ ప్రాణానికి—అధికారం ఒక వ్యసనంగా, 'తన' వారికి తోడ్పడడానికి సాధనంగా పరిణమించిన మనిషికి—ఆశ్రమాలూ రుద్రాక్షమాలలూ నప్పుతాయా చెప్పండి! కొంగ జపంచేసినట్లు, పిల్లి రుద్రాక్షమాల ధరించినట్లు— 77 మార్చి నెలలో తన "సామ్రాజ్యం" అంతా కుప్పకూలిపోగా, తాను "ఇండియా కాదుగదా కనీసం 'రేబరేలీ' నియోజకవర్గమయినా కాదన్న" కటిక సత్యం చెంప మీద ఛెళ్ళున కొట్టగా దిగ్భ్రమ చెంది నోరు మూసుకుంది. ఈ నెహ్రూ వంశాంబుధి చంద్రిక, బంగ్లాదేశ్‌కు యుద్ధకాలం నాటి చండిక నార్ ఆశ్రమానికి వెళ్ళి వినోబాభావే 'ఆశీస్సులు' పొందింది. ఏ జయప్రకాష్‌నయితే దేశద్రోహిగా వర్ణించి నిర్దాక్షిణ్యంగా జైల్లో కుక్కిపారేసి, ఆఖరికి మాట్లాడుకోవడానికి ఒక మనిషిని కూడా వుంచమంటే అంగీకరించలేదో— పట్నాలో ఆ జయప్రకాష్ దగ్గరకు

ఏ. రామసంజీవి

వెళ్ళి 'ఆశీస్సులు 'పొందింది. అక్కడనుండి పెద్ద పటాటోపంలో 'బెల్చి' గ్రామానికి ఏనుగుమీద వెళ్ళింది. తీరా చేసి ఆ గ్రామంలో గంటయినా వుండలేదు. వెంటనే 'హరిజనుల' గురించి మొసలి కన్నీరు కార్చింది. ఆ రాజకీయ రంగ పునఃప్రవేశ నాటకపు మొదటి అంకంలో కాషాయ వస్త్రాలు, రుద్రాక్షమాలలూ అవసరమయ్యాయి కనుక ఆవేషం దాల్చింది. రెండవ అంకం రాగానే వేషం మారింది. "వాడే వీడు-పాంచకడీ దేవు" డయింది.

ప్రజల సానుభూతి కావాలి గనుక పాత నాటకాలు మొదలుపెట్టింది. పాత కుయుక్తులమూట విప్పింది; తన చెప్పు చేతల్లో మెలగుతాడనుకున్న బ్రహ్మానందరెడ్డి మొండిఘటంగా తయారవడంతో— ఇక వూరుకుంటే రాజకీయ రంగస్థలంమీద తన పాత్రకు స్థానం వుండబోదని గ్రహించింది. అయితే ఇంట గెలిచిగదా రచ్చను గెలవాలి. ఆ కారణంచేత తన కింకరులను బ్రహ్మానంద రెడ్డిమీదకు వుసికొల్పింది. ఒక సభలో తన శిష్యుడొకడు కాంగ్రెసు అధ్యక్షుడిని వ్యక్తిగతంగా దూషిస్తుంటే అతడిని మందలించేంతటి మర్యాదయినా లేకపోయిన ఈవిడ దేశనాయకురాలవ తగునా? తన పద వీదాహపు చదరంగంలో ఎవరినయినా సరే పావులుగా వాడ దలచుకునే అవకాశవాదికి దేశం విషయం తర్వాత చూద్దాం, ఒక సంస్థనయినా అప్ప చెప్ప తగునా? మహామహులను తయారు చేసి, దేశమంతటికీ వెలుగునిచ్చిన కాంగ్రెసు సంస్థలో ప్రతిసభ్యుడూ తన్ను తాను వేసుకోవలసిన ప్రశ్న ఇది.

రాచకొండ విశ్వనాథశాస్త్రి అన్నట్లు " 'మంచి'కి హానీ, 'చెడ్డ'కు సాయవూ" చెయ్యకూడదు. ప్రతీ కాంగ్రెసు సభ్యుడూ మాతృసమానురాలయిన సంస్థకా, లేక పాలుతాగి రొమ్ము నెగదన్నే వ్యక్తికా- ఎవరికి తాను అంకితమవాలి అని ఖచ్చితంగా తేల్చుకోవలసిన సమయం ఇది. లేకపోతే "కాంగ్రెసుపార్టీ ఆఫ్ ఇండియా", కాగలదు "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా!"

ఆ విధంగా కాంగ్రెసు సంస్థ నాశనం అవడం మన ప్రజాస్వామ్యానికే హానికరం. తనతోబాటు అవతలివాడు కూడా క్రిందపడి వాడి కాలుకూడా తప్పక విరిగేటట్లయితే, తాము కూర్చున్న కొమ్మనే నరకడానికి సిద్ధం అయ్యేటువంటి నయవంచకులను పంచను చేర్చడం కాంగ్రెసు వారికి తగునా?

గాంధీ కాంగ్రెసును, నెహ్రూ కాంగ్రెసును, ఇందిరాగాంధీ నెహ్రూనుండి కాపాడండి—

—ఇంక దృష్టి అటు వైపు మరల్చుదాం.

ఒక చరిత్రాత్మకమైన యుగసంధి వేళ పుట్టింది జనతాపార్టీ.

దుష్టులు రాజులై, చీకటిరాజ్యం ఏలుతున్న కృష్ణపక్షంలో అలనాడు శ్రీకృష్ణుడిలా కారాగారంలో పుట్టింది జనతా పార్టీ.

మూడు దశాబ్దాల ఏకపక్ష "నియంతృత్వం" తర్వాత, ఈ దేశంలో అధికారంలోకి రాగల్గిన మరొక పార్టీ పుడుతుందా, లేక ఈ దేశంలో ప్రజాస్వామ్యం గొడ్రాలిగానే కన్ను మూస్తుందా అని

నిజమైన ప్రజాస్వామ్యవాదులు కన్నులు కాయలు గాచేలా కలలుగన్న తరుణంలో —ఆశాకిరణంలా అవతరించింది జనతా పార్టీ.

మన దేశంలోనేకాక యావత్ప్రపంచ మంతటినీ ఆశ్చర్యచకితం చేసిన మార్చి 77 ఎన్నికల ఫలితాలకు కారణమై, మన జాతి చరిత్రలో కొంగ్రొత్త అధ్యాయాన్ని సృష్టించింది, జనతాపార్టీ.

కాంగ్రెసు పార్టీ పేరు చెబితే చాలు ఈ దేశంలో పచ్చగడ్డి కూడా భగ్గుమని వెలిగేటి వేడిలో వుడికిపోతున్న తరుణాన చల్లగా కురిపింది జనతా విజయ పరంపర.

అయితే—

ఆ ఏప్రిల్ 77 నాటి మహోత్సాహం మందగించాక, "కాంగ్రెసువారికి తగినంత పరాభవం జరిగిందిలే" అని జనం వారివైపు ఒకింతుక జాలితో చూస్తున్న ఈ సమయంలో—జనతా ప్రభుత్వం చేసిం దేమిటి, అని అడగవలసివస్తున్నది. చేయవలసిందేమిటి అని చెప్పవలసి వస్తున్నది.

ఇందిరాగాంధీ చీకటి పాలనలో— 1969 తర్వాత కాలంలో—జాలి నర నరాల్లో పాతుకపోయిన భయం, బాని సత్వం ఎగిరిపోయాయి. కోర్టులు ఇప్పుడు నిజమైన న్యాయస్థానాలుగా వెలుగొందుతున్నాయి. పత్రికలలో అన్ని వార్తలూ వస్తున్నాయి. అప్పటిలా "దేవీజీ" పూజాదికాలు, అష్టోత్తరాలు కాకుండా ఇప్పుడు వషట్కారాలూ, వందిమాగధుల అసలు రూపాలూ బయట పెడుతున్నాయి పత్రికలూ, ఆకాశవాణీ! ఒకప్పుడు తాము తక్కువగా తలచి కాల రాచిన ఆ న్యాయస్థానాలే ఇప్పుడు ఇందిరకు, సంజయుడికీ, బన్సీకి, వి.శి. శుక్లాకీ రక్షణ ఇస్తున్నాయి!! పార్లమెంటులో, విభిన్నాభిప్రాయాలు సగౌరవంగా వినబడు తున్నాయి.

ఈ విధంగా జాతి స్వాతంత్ర్యానికి పట్టిన రాహుకేతువుల నెగరగొట్టిన ఘనత 'జనతా'దే....

అయితే "స్వాతంత్రంకన్న తిండి ముఖ్యం" "స్వేచ్ఛకన్న శాంతి ముఖ్యం" అని ఇందిరా కాంగ్రెసు అంటే-"తిండీ, స్వాతంత్ర్యమూ రెండు వుండాలి; ఉండడానికి వీలు కల్పిస్తాం" అన్న హామీ మీద అధికారంలోకి వచ్చింది జనతా పార్టీ.

అయ్యా! 'జనతా'వారూ! స్వాతంత్ర్య మిచ్చారు; ఈనాడు మీగురించి అయినా విమర్శాత్మకంగా మాట్లాడే హక్కు-రాసే హక్కు- ఇచ్చారు; అందుకు స్వేచ్ఛా పిపాసులందరి తరపునా కృతజ్ఞతలు.

కావి తిండి, బట్ట, ఇల్లు, ఉద్యోగం-వాటి విషయం త్వరగా త్వరగా తేల్చండి. అనవసరమయిన కబుర్లు చెప్పకండి. కల కాలం కాంగ్రెసునూ, ఇందిరనూ తిడుతూ వుంటే జనం మీతో వుంటారని భ్రమ పడకండి. ఎప్పుడేది అవసరమో అది చేయండి. అందరికీ ఉద్యోగాలు కల్పించండి. ఆ తర్వాత హిందీ విషయం చెప్పండి! అసమానత్వాలు, అక్రమాలూ తొలగించండి, అటుపిమ్మట మద్యపాన నిషేధంగురించి మాట్లాడండి. దేశ ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల బాగుకు ఏది అవసరమో అది తెలుసుకోండి; చేయ

దానికి సంసిద్ధులుకండి. అవసరమైతే మీ సిద్ధాంతాలను మార్చండి. బూటకపు ప్రతిష్ఠలకు పోకండి—అసంఖ్యాకులయిన దరిద్రనారాయణుల కన్నీటిని తుడవడమే కాదు. కన్నీరే లేకుండా చేయండి!

ఇందుకు మీకు అట్టే వ్యవధిలేదు. వాళ్ళకు ముప్పైఏళ్ళ వ్యవధినిచ్చిన ఈ జాతి మీకు ముప్పై నెలలు ఇవ్వడానికి కూడా సిద్ధంగాలేదు. కనుక కాలాన్ని వ్యర్థం చేయకండి.

చరిత్రలో అపూర్వంగా వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయండి; ఈ దేశ ప్రజలు త్యాగమూర్తులు; అమాయకులు: వాళ్ళు స్వతహాగా శాంతి కాముకులు; ప్రజాస్వామ్యం జయిస్తే ఆ నీడను నిలవాలని కాంక్షించే వాళ్ళు. కాని మీరు గనుక తాత్సారం చేస్తిరా, అంతటితో మీకేకాదు, ఈ దేశంలోనే ప్రజాస్వామ్యానికి అది చరమగీతం కాగలదు.

ఆకలికి అన్నంతిని, తలెత్తుకుని స్వేచ్ఛగా నిలబడిన నాడే మనిషి మనిషి అనిపించుకుంటాడు. లేకపోతే తిండి కోసం సంకెలలు. నోటికి తాళాలు భరించవలసి వచ్చిననాడు మనిషి వెనకడుగు వేసినట్లే లెక్క ...కనుక ఒకవిధంగా—చూస్తే,జనతాపార్టీ వారయిన మీ విజయం మీద ఈ దేశానిదేకాదు మానవ జాతి యొక్క భవిష్యత్తు ఆధారపడివుంది.

ఈ మహత్తర సత్యం గుర్తించి భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలబెడతారా?

లేక మీరూ ఈ మహదవకాశాన్ని హ్రస్వ దృష్టితో, స్వార్థంతో, తాత్కాలిక ప్రయోజనాలకు వినియోగించుకుని చరిత్ర హీనులవుతారా?

తేల్చుకోండి!

జ్యోతి నిర్వహించే
1978 ఉగాది
కథల పోటీ
వివరాలు
వచ్చే సంచికలో

కథా రచయితలకు రచయిత్రులకూ ఆకర్షణీయమైన ప్రత్యేక పథకం

జ్యోతిలో ప్రచురితమయిన 'కథ'లలో ప్రతినెలా రెండు ఉత్తమ కథల నెన్నికచేసి, జ్యోతి, మామూలుగా యిస్తున్న పారితోషికం కాక అదనంగా ఆ రెండు కథలకూ ఒక్కో కథకూ రు. 75/- చొప్పున ప్రత్యేక పారితోషికం అందిస్తోంది జ్యోతి.

అంతేకాదు—అలా ప్రత్యేక బహుమతి పొందిన కథలలో మూడింటికి—సంవత్సరాంతాన—జ్యోతి సంవత్సర బహుమతుల క్రింద (మొత్తం 12 నెలలలో ప్రత్యేక పారితోషికం పొందిన 24 కథలలో)

ఉత్తమ కథకు రూ. 500/-, ద్వితీయ ఉత్తమ కథకు రూ. 250/-, తృతీయ ఉత్తమ కథకు రూ. 116/- ప్రత్యేక బహుమతులు అందజేస్తుంది జ్యోతి.

నవంబరు '77 సంచికలో ప్రత్యేక పారితోషికం పొందిన కథలు

జరిగిందే కథ—రచన: భమిడిపాటి రామగోపాలం

మరణంలో జీవితం—రచన: ఆర్. ఇందిర



భూమి గుండ్రంగా వుంది

బీనాదేవి సీరియల్

జరిగిన కథ

జగన్నాధం జానకి ముచ్చటగా సంసారం చేసుకుంటున్న దంపతులు జగన్నాధం పిల్లల సంగతి పట్టించుకోనందుకు భార్య నొచ్చుకుంటే ఈయన నచ్చజెప్పే ముచ్చట్లే ఎక్కువ వారిమధ్య పొరుగింటి భ్రమరాంబ మాటల మధ్యలో జగన్నాధానికి ఊళ్ళో ఇల్లుందని చెప్పే సరికి జానక్కూ మరీ కోప మెచ్చింది. భర్తమీద ఊళ్ళో ఇంటి విషయం లాభసాటిగా పరిష్కరించేందుకు బలవంతానే అయినా భర్తను వప్పించి బయల్దేరతీసింది జానకి బయల్దేరి బస్సుప్రయాణపు 'సుఖా'న్ననుభవించి బ్రతికే వున్నామన్న నమ్మకంతోనే మొత్తానికి ఊరికి చేరుకొన్నారు దంపతులు అక్కడి మిత్రుడు డా॥ రాజేశ్వరరావు 'చిన్నప్పుడు స్కూలు దగ్గర బజ్జీ లమ్ముకొనే సుబ్బులు వెధవ పాకహోటల్ పెట్టేసి పక్కవీధి మిలియనీర్ ముండని పట్టేసి ఐ పి నుంచీ వి ఐ పి ఎలా అయ్యాడో వివరించాడు జగన్నాధం ఇంట్లోవుండి 'ఇల్లు, కాపాడుతున్న ప్రకాశరావు, జగన్నాధం రాకవిని మరో ఊరు చెక్కేశాడు 'అతనెళ్ళాక నాక్కబురు పెట్టమని పెళ్ళాంతో చెప్పి, 'అతను లేడుగా ఏం చేస్తాం అన్న జగన్నాధాన్ని కోప్పడి అతని ఇంటివైపు బయల్దేర తీశాడు రాజేశ్వరరావు

అప్పికొండ అప్పిగాడుగా ఉన్నరోజుల్నుంచీ రాజేశ్వర్రావింట్లో పనిచేస్తున్నాడు. అంచేత అతనికి జగన్నాధాన్ని బాగా తెలుసు

"రండి బాబూ ఎల్దాం. మళ్ళా పొద్దెక్కిపోతాది" అంటూ దారితీశేడు భుజం మీది తువ్వాలుతీసి తలకి చుట్టుకుంటూ.

పొద్దున్న ఎనిమిది గంటలే అయినా వేసవి ఎంతకి నెత్తి చుర్రుమంటోంది మండుతున్న మందార పువ్వులా ఉన్నాడు సూర్యుడు.

తెల్లారకుండా లేచి చద్దన్నం తిన్న పక్షులు చెట్లకొమ్మల్లో చల్లగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాయి.

యజమాన్లకి పాలిచ్చేసిన పశువులు మేతకి బైల్దేరేయి

వాటిని తోలుకునే కుర్రాళ్ళు తలో గేదెమీద కూర్చుని పరుగ్గడలు తింటూ, హెలికాప్టర్లో కూర్చున్నంత దర్జాగా ఫీలవుతున్నారు.

ముందు అప్పికొండ

వెనక జానకీ, జగన్నాథం

పది గజాలు నడిచేరు.

"ఇంత బేగి బైలెల్లినావేడకిరా అప్పిగా?" పరామర్శించిందో ముసలమ్మ.

ఆవిడ నెత్తిమీద గడ్డిమోపుంది.

చేతిలో దొరిగ ఉంది.

మొలకో మూరెడు గుడ్డ చుట్టుకుంది.

గుండెలమీదో చిరిగిన గావంచాలాంటిది వేసుకుంది.

"జగన్నాధం బాబొచ్చేడుకదా ఎంకమ్మత్తా. ఆ బాబుని ఆరింటికి తీసికెత్తన్నాను."

నెత్తిమీదున్న గడ్డిమోపు గభాల్న కిందపెట్టేసింది.

జగన్నాధానికి దగ్గరగా వచ్చింది.

"ఏటన్నావు? జగ్గుబాబా! నా బాబు నా బాబే. ముసలిముండన్నై పోనాసుగదా సూపు ఆనటం. జొన్నమొక్కలాగ ఎదిగిపోనావు. ఘామ్మీదపడ్డ కాడ్నుంచి నా పాలే కదా బాబు తాగింది. ఇన్నాల్లంత దూరాన్నుంచి సూసి మీదడిపోయేవోడు. సల్లగున్నావు. అంతే సాలుబాబు" అంటూ జగన్నాధం ఒళ్ళంతా తడివి మెటికలు విరిచింది. మళ్ళి ఏం జ్ఞాపకం వచ్చిందో "ఏటి బాబిలాసేపినావ్? ఈ అప్పిగాడి సేతైనా కబురెడితే. కాఫీకైనా కాసిని పాలంపకపోనానా?" అంది చంటి పిల్లడ్ని మందలించినట్లు

జగన్నాధాని కిదంతా ఏంవింటోగా ఉంది.

ఆ ముసలమ్మ అభిమానానికి సంతోషంగానూ వుంది. ఇదంతా నడిరోడ్డుమీద జరుగుతున్నందుకు ఆక్వర్డుగానూ ఉంది.

"అయితే ఎంకమ్మత్తా యీ బాబు పాలతల్లివి నువ్వేనేటి? ఎప్పుడూ సెప్పేవే కావు" అని తనకింతవరకు ఆ సంగతి చెప్పనందుకు నొచ్చుకొని "నానూ నీకాడే కదేటి పాలు తాగినాను" అని తను, జగన్నాధం ఒకే మనిషి పాలు తాగినందుకు పిసరంత గర్వపడ్డాడు అప్పికొండ

జగన్నాధం తను ఒకతల్లికి పుట్టకపోయినా ఒకతల్లిపాలే తాగేరు అంటే అన్నదమ్ములకిందే లెక్క మరి ఈ అభిప్రాయం రాగానే జగన్నాధాన్ని ఎండలో నిలబెట్టి మాట్లాడుతున్నందుకు ముసలమ్మమీద చికాకేసింది అతనికి

"అవునుగాని ఏటిలా ఎండలో మాడబెట్టిస్తన్నావు మాపిచేల డాట్టరు బోబింటికిరా ఒల్లమాలిన ఊసులాడుదువుగాని" అని 'పదండి బాబూ' అంటూ దారి తీశేడు

ఇదంతా చూసిన జానక్కి అత్తగారి మాటలు జ్ఞాపకం వచ్చేయి

"ఏంవిటో మాకాలంలో యిన్ని పాల డబ్బాలూలేవు, ఇన్నిరకాల మందులూలేవు తల్లిదగ్గర పాల్లేకపోతే పాలతల్లుల్ని పెట్టి పాలిప్పించే వాళ్ళం దాని చేత రోజూ స్నానం చేయించేదాన్ని దానిక్కడుపునిండా తిండిపెట్టి యింట్లోనే వుంచుకునేదాన్ని" అనేవారావిడ

'మరి దానిపిల్లకో?' అన్న జానకి ప్రశ్న కావిడ "ఏంవిటో సృష్టి గమ్మత్తు మన ఇళ్లల్లో పురిటాలుకోసం ప్రత్యేకం ఓ ఆవునో గేదెనో కొని తల్లికి పాలుంటా యని ఆ పాలన్నీ తాగించినా సరే గేదెలా బలిసి పోవడమేకాని పాల చుక్కకూడా ఊరదు వాళ్ళు తినేది బోడి అంబలి జొన్న సంగటి అయితేనేం వాళ్ళకి గుండె ల్నిండా పాలే ఇద్దరు పిల్లలకి సరిపోతాయి అయితే అక్కడక్కడా వాళ్ళ పిల్లలకి ఏ ఆవుపాలో పోసుకొని డబ్బుకోసం మన పిల్లలికి పాలిచ్చేవాళ్ళూ వున్నారు ఏంవిటో పాపం వాళ్ళ దరిద్రం అంతే' అనేవారు

ఆ ఊరొచ్చిన కొత్తలో యీ సంగతివిన్న జానక్కి ఆశ్చర్యంవేసేది గొడ్డు పాలమ్మినట్టు మనిషిపాలు అమ్మడమా?

వినడానికి భయంకరంగాలేదూ?

ఈ పాల తల్లులు సాధారణంగా ఇళ్ళలో పనిచేసే పనిమనుషులు పాలుపోసే వాళ్ళు అంటే కాపులు గొల్లలు వగైరా తక్కువ జాతివాళ్ళే

తమాషా ఏవింటంటే వాళ్ళెవరూ వంటింటిలోకిగాని భోజనాలగదీ దేవుడి గదిలోకిగాని అడుగెయ్యకూడదు వీధి వరండాలోనో పెరటి గుమ్మంలోనో కూర్చుని పాలిచ్చేసి పోవాలి

మడి మైల మనిషికేగాని పాలకిలేదేమో!

ఆ వూరి అదృష్టవేంవిటోగాని ఇళ్ళలోవున్న అన్ని నూతుల్లోనూ ఉప్పునీళ్ళే ఎంత ఉప్పునీళ్ళంటే అమెరికావాడ్ని తీసుకొచ్చి ఆర్నెల్లు ఆ నీళ్ళతో స్నానం

చేయిస్తే ఆఫ్రికా వాడై పోతాడు

మంచి ముత్యాన్ని వరసగా మూడ్రోజులు ఆ నీళ్ళతో కడిగితే మసిబొగ్గు అయిపోతుంది

అప్పట్లో ఆ ఊరికి కొళాయిలు రాలేదు

మంచినీళ్ళు కావాలంటే ఊరి చివర మధ్యనవున్న చెరువునుంచిగాని ఆ చెరువుగట్టునున్న నూతులనుంచిగాని తెచ్చుకోవల్సిందే

మిగతా కులాల మాటెలావున్నా బ్రాహ్మణ వైశ్యులకి మాత్రం యీ మంచి నీళ్ళు పాపం మహా బాధగా ఉండేవి

వాళ్ళకి శూద్రులచేతి నీళ్లు కాళ్ళు కడుక్కోవడానిక్కూడా పనికిరావాయె

(వాళ్ళ గుండెల్లో పాలు పనికొస్తాయి

వాళ్ళ ఒంటి ఒంపులు పనికొస్తాయి)

ముఖ్యంగా కాస్త కలవారింటి ఆడపడుచులు నెత్తిమీద బిందె పెట్టుకొని చెరువుకి వెళ్ళడవేఁ?

ఎంత పరువు తక్కువ!

ఎంత అప్రతిష్ఠ?!

మరైతే వాళ్ళందరూ మంచినీళ్ళులేక మాడిపోవాల్సిందేనా? ఎంతమాటెంత మాట!!

భగవత్సృష్టి బహు గొప్పది అతి విచిత్రమైనది కూడా ఆ సర్వాంతర్యామి ఎవరికోసం ఎవర్ని సృష్టించేడో తెలుసుకోవడం సామాన్య మానవుల వశమా!

పుట్టిన ప్రతి జీవికి ఒక పరమార్థం ఉంది

రాముడు రావణ సంహారానికే అవతరించేడు

అమెరికాని కనిపెట్టడానికే కొలంబస్ పుట్టేడు

పెద్దపులుల్ని పెంచడానికే మేకలు యింకా చిన్న చిన్న యితర జంతువులు పుట్టేయి

పాములు ఆకలితో చావకుండా ఉండడానికే ఎలకలు కప్పలు పుట్టేయి

తాతాలు బిర్లాలు ఇంకా యితర ఘనమైనవారు ఘనంగా ఉండడానికే, వాళ్ళు పేదవాళ్ళు కాకుండా కాపాడ్డానికి పేద వెధవలు పుట్టేరు

అలాగే ఆ కాలంలో

ఇప్పుడు ఇంటికి ఒకరో ఇద్దరో ప్రౌఢకన్యలు ముసలి యువతులు ఉన్నట్టు—అప్పుడు ఇంటికి ఇద్దరు లేక ముగ్గురు గీర్వాణం భాషలో యంగ్ అండ్ బ్యూటిఫుల్ విడోస్ ఉండేవారు

వీళ్ళు కలవారింట్లో పుడితే పప్పురుబ్బి ఓపూట మడికట్టుకొని వంటచేసీ, అప్పడాలు ఆవకాయలు వగైరాలు పెట్టి, ఆ ఇంటి ఇల్లాలు అలిసిపోకుండా



వెలను పరిశీలించండి
గుణమును పరీక్షించండి.
మీ అంతట
మీరే తెలుసుకోండి

పాయింట్
డిటర్జంట్ ఉతికే బిళ్ల

గవర్న్‌మెంట్ సోప్ ఫ్యాక్టరీ బెంగుళూరు వారి నాణ్యమైన ఉత్పాదన
మార్కెట్ చేయువారు మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు

PDC/52Tel

కాపాడేవారు

లేనియింట్లో పుట్టినవాళ్ళు ఆ కలవారింటి ఆడపడుచులు (విధవ, సధవ లిద్దరూ) అప్రతిష్ట పాలవకుండా వాళ్ళ ఇళ్ళకి సరిపోయే మంచినీళ్ళు సప్లై చేసేవారు వీళ్ళు తెల్లారకుండా లేచి మూడుమూరల మల్లుపంచె ఒంటికి చుట్టుకొని తడిబట్టతో మంచినీళ్ళు తెచ్చేవారు అందుకే ఆనాడు చాలామంది మగవాళ్ళు పళ్ళుతోముకోవ డానికీ, స్నానం చెయ్యడానికీ చెరువుకే పోయేవారు

కొత్తగా అత్తారింటికొచ్చిన జానక్కి యీ మనుషుల లాజిక్ బోధపడలేదు

ఔనూ శూద్రుల గుండెల్లో పాలకిలేనిమైల చేతినీళ్లకా? అయినా నిప్పు, నీరూ, గాలీ భూమీ వీటికి మడేవిఁటి? మైలేవిఁటి?

(చాలామంది మడిగా నీళ్ళు తెచ్చుకుంటున్నప్పుడు తోవంతా నీళ్ళు చల్లుకుంటూ వెళ్తారు అంతకుముందు అక్కడ శూద్రులు నడిచేరేమోనన్న భయంతో)

ఉండబట్టక ఓసారి అత్తగారితో అంది "మనం ఆ మంచినీళ్లావిడకోసం అలా పడిగాపులుపడి కూర్చోకపోతే హాయిగా పనిమనిషిచేతే తెప్పించుకోవచ్చు కదండీ ఆ డబ్బేదో దీనికే ఇవ్వొచ్చు" అని

జానకి అమాయకత్వానికి సుభద్రమ్మగారు నవ్వేరు పట్టణవాసంలో పెరిగిన పిల్లకమా బొత్తిగా ప్రపంచజ్ఞానంలేదు అనుకున్నారు

"ఈ ఊరుపద్ధతే ఇది మన అన్నం మనంతిని మన బట్ట మనం కట్టుకున్నా ప్రపంచానికి జడవాలి ఆ సుభద్రకేం పోయేకాలం శూద్ర నీళ్ళు తాగుతోందని కాకుల్లా పొడిచేస్తారు మనవాళ్ళు నలుగురితోపాటే మనవూఁను" అన్నారావిడ

ఈ ముసలమ్మని చూసిన జానక్కి అదంతా జ్ఞాపకంవచ్చి నవ్వుకుంది

'మరండీ అల్లదుగో అదేనండి శెట్టిగారి చినీమా అందులో రంగు బొమ్మలు కూడా ఆడతాయటండి శానా కూడ బెట్టినాడండి దగాకోరుగాడు" అంటున్న అప్పికొండ 'అచేడకండి మన యీది ఇదైతే" అన్నాడు తిన్నగా వెళ్తున్న జానకితో

ఇటు తిరిగింది జానకి ఆ వీధంతా పెంకుటిళ్ళు మేడలు, ఇదివరకు ఆ వీధిలో జగన్నాధంగారిదే ఒక పెంకుటిల్లు, పక్కనొక మేడాను మిగతావన్నీ పాకలే కంచర గాడిదలమధ్య పందెపు గుర్రంలా ఆ కమ్మలిళ్లమధ్య వాళ్ల ఇల్లు బహూ దర్జాగా ఉండేది

ఇదేఁవిఁటి? ఇది మా వీధేనా?

"నేను నమ్మను" అంది జానకి

"నేను నమ్ముతాను" అన్నాడు జగన్నాధం "ఈ వీధి చివర కుళ్ళు చెరువు యింకా అలాగే వుంది కాబట్టి" అని కారణం చెప్పేడు

ముగ్గురూ మలుపు తిరిగేరు ఓ ఇరవై గజాలు నడిచేక "అది బట్టల షావుకారు

జనప్రియ పుస్తకమాలలో...



సత్యం-శివం-సుందరం	[illegible]
విధ్యే	6 00
శిలలు - శిల్పాలు	9 00
పూజారిణి	10 00
సూర్యముఖి	7 50
కల్పవృక్షం	6 00
దిక్చక్రం	6 00
నందనవనం	11 00
బృందావనం	7 50
దివ్యదీపావళి	7 50
శాంతి నికేతన్	10 00
చక్రనేమి	10 00
శంఖుతీర్థం	10 00
అనిర్వచనీయం	6 00
[illegible]	7 50
[illegible]చక్రం	9 00
ప్రేమనగర్	6 00
ధర్మచక్రం	8 00
కళ్యాణమందిర్	6 00
బదనిక	6 00
చక్రభ్రమణం	6 00
సంసారచక్రం	6 00
కల్పన	6 00
సుప్రభాతం	6 00
శోభకృతు	6 00
పెళ్ళి ఎవరికి?	6 00
తీయని-శాపం	6 00

ఏలూరురోడ్డు · నవజ్యోతి పబ్లికేషన్సు · విజయవాడ-2

పిండిమిల్లు కదూ" అంది జానకి యిటు అటువున్న ఇళ్ళని చూస్తూ

"ఇప్పుడది పిట్టల మిల్లండి" సరిదిద్దేడు అప్పికొండ

"ఏ పిట్టలోయ్" జగన్నాధం సందేహం

"కోడి ట్టలు బాబూ ఆ సావుకోరండి ఉన్న అప్పులునేవని, లేని అప్పులు వున్నాయని సెప్పి దివాలా తీయిస్సినాడండి మిసన్లన్నీ అప్పులోళ్ళు అట్టుకుపోయినా రండి మరింక ఆ సెడ్డులో కోడిపిట్టల్ని ఎట్టేసినాడండి ఆ ఎనక జాగాకూడా కొనీసి నాడండి రేపోమాపో హోటేలెడతాట్ట " అలా మాట్లాడుతూనే ఓ ఇంటి ముందాగేడు

ఎద్దాగితే బండాగినట్టు అప్పికొండతోపాటు జానకీ జగన్నాధం కూడా ఆగేరు

"తవఁరుగోరు లోనకెల్లండి నానిక్కడ కూకుడుంటాను" అంటూ నెత్తి మీదున్న గుడ్డతీసి అరుగు దులుపుకొని కూర్చున్నాడు

అప్పుడు చూశారు వాళ్ళా ఇంటిని

ఇళ్ళకి పైన సాధారణంగా పెంకులో, రేకులో సిమెంటు స్లేబో, ఆఖరికి తాటాకులో, రెల్లుగడ్డో ఏదో ఒకటి వుంటుంది ఈ ఇంటికి పైన యిందులో ఏ ఒక్కటీలేదు కపివింద గాలివాన, జిల్లేడు వగైరా మొక్కలు మనిషెత్తున వుండి అదేదో బొటానికల్ రూఫ్‌గార్డెన్లా వుంది ఆ మొక్కలకి అడుగున ఏం వుందో తెలీదు

"ఇదా మనిల్లు?" విస్తుపోయింది జానకి

జగన్నాధం నిర్వికారుడు

"ఇంటినిండా ఆ మొక్కలేవిఁటండీ "

"దాన్ని రూఫ్‌గార్డెనంటారు ఇది అసలు జపానువాళ్ళ ఆర్టు పట్టణాల్లో అయితే పిట్టగోడమీద అక్కడో మొక్క ఇక్కడో గోలెం పెట్టి యిదే రూఫ్‌గార్డెనంటారు అసలూ "

"మీ లెక్చరు తరవాత వింటాను కాని ముందు లోపలికి పదండి "

"మొగాళ్లెవరైనా ఉన్నారోలేదో నువ్వు లోపలి కెళ్ళు నేనూ ఇక్కడే ఉంటాను" అంటూ సిగరెట్టుతీసి వెలిగించేడు పగన్నాధం స్తంభాన్నానుకుని

వాళ్ళు నిల్చున్నది వీధి వరండాలో ఆ వరండాలో సిమెంటు వున్న మేరకాక ఓ పది గోతులున్నాయి ఒక్కొక్క గొయ్యి రెండు బిందెల నీళ్ళు ఈజీగా పడుతుంది అయితే నీళ్ళు పొయ్యదల్చుకున్న వాళ్ళు మాత్రం ఏడింటి లోకే పొయ్యగలరు ఎంచేతంటే మిగతా మూడింట రెంటిలో వీధి కుక్కలు పడుకొన్నాయి అవి జానకిని ఒంటి కంటితో చూసి "ఇంటిగలావిడ కాబోలు" అనుకొని తలపంకించి మళ్ళీ కళ్ళు మూసుకొని పడుకున్నాయి మూడో గోతిలో మరో జంతువుంది జానక్కి దాని వీపే కనిపిస్తోంది దూరానికది మరుగుజ్జు ఏనుగు

పిల్లలా కనిపించి దాని దగ్గరకెళ్ళింది జానకి పక్కనున్న కుక్కల్లాంటిది కాదది దానికి మర్యాదలు తెలుసు అంచేత జానకి దగ్గరికి రాగానే అది లేచి నిల్చొని ఒంటిని వున్న బురద ఒక్కసారి దులిపింది!

అది ఒక మేలుజాతి పందిపిల్ల

జానకి తెల్లచీరమీద పడ్డ బురద చుక్కలు దూరానికి మోడరన్ డిజైన్లా కనిపించినా, దగ్గరకవి బురద చుక్కల్లాగే కంపుకొడుతున్నాయి జానక్కి ఎప్పుడూ బూతులు తిట్టాలని వుండదు అంచేత నాలుగు ఫర్లాంగుల నిట్టూర్పు విడిచింది ఆ నిట్టూర్పు జగన్నాధంలోంచి దూసుకుపోయి వీధికొట్లో సరసం చేసుకుంటున్న రెండు గాడిదలకి ఏ తగలకూడని చోట తగిలిందో కాని అవి రెండూ జట్‌స్పీడులో జగన్నాధాన్ని, జానకినీ గుద్దేసి అప్పికొండ నె త్తిమీంచి ఓ లాంగ్‌జంప్ చేసి రోడ్డు మీదకి పారిపోయేయి

భోరున ఏడవాలనిపించింది జానక్కి

లోపల ఏముందో తెలీని గుహలోకి వెళ్తున్న రాజకుమారుడిలా నెమ్మదిగా అడుగులేస్తూ వీధి వరండా దాటి లోపల నడవలోనికి వెళ్ళింది పక్కగదుల్లో మనుషులున్న అలికిడి వినిపిస్తోంది కాని నడవలో ఎవరూ లేరు నడవదాటి లోపల వరండాలో నిల్చుంది పెరటివేపు చూస్తూ నిజానికి ఈ పెంకుటిల్లు వెనక అవతలి వీధివరకూ లంకంత పెరడు వుండాలి ఆ పెరటి నిండా మామిడి చెట్లు, ఉసిరిచెట్లు, సపోటా చెట్లు ఉండాలి అందులో మామిడి మొక్కంటే జానక్కి చాలా ఇష్టం అసలవన్నీ ఏవీ? ఎదురుగా కాకులుదూరని కారడివి చీమలు దూరని చిట్టడవి

మామిడి మొక్కమాత్రం వుంది కాని అది పక్కింటి పెరట్లోవుంది

వెనక కొంచెం పక్కగా వంటకీ భోజనాలకీ వేరే చిన్న పెంకుటిల్లు కట్టించేరు సుభద్రమ్మగారు

ఆ ఇల్లైతే వుంది కాని దాని ద్వారాలేవీ? కిటికీలకి తలుపులేవీ?

"చెదలు తినేశాయి" అన్నాడు అప్పుడే అక్కడికి వచ్చిన ఓ చెదపెరుగులాంటి గుంటడు, బొంగరానికి తాడు చుడుతూ

"చూడు బాబూ, మీ అమ్మగారినోసారి పిలుస్తావా?" జానకి గొంతు జానక్కే వినిపించలేదు

"అమ్మోవ్! ఎవరో వచ్చేరే" అని ఓ గావుకేకపెట్టి తూరీగలా పారిపోయేడు ఆ గుంటడు

"ఎవర్రా? మడికట్టుకున్నాను కదా ఎవరో అడగలేవూ? మళ్ళీ నేను స్నానం చెయ్యాలి" అన్న మరో గావుకేక దాని వెనక ఓ నలభై ఏళ్ళ ఆవిడ వచ్చేరు

ఆవిడ ఒంటిమీద తడిచీర యింకా నీరు కారుతుంది జాకెట్టులేని జబ్బలు చేవసరుగుడు కొమ్మల్లావున్నాయి చీరలేని మేర కనిపిస్తున్న మోకాళ్ల కింది

కాళ్ళు ఇనుప స్తంభాల్లావున్నాయి

మొత్తానికావిడ మడికట్టుకున్న ఖడ్గమృగంలా వుంది

ప్రకాశరావు కుటుంబం జానక్కి తెలుసు ఈవిడ ఎవరో! ఒకవేళ వంట మనిషేమో!

"ఈ ఇంట్లో వున్నవాళ్ళనోసారి పిలుస్తారా?"

"నేనే" ఖంగుమంది ఖడ్గమృగం

"మరి ప్రకాశరావుగారు!"

'అదిగో అవతలి వాటాలో వుంటున్నారు" అంటూ మేడయిల్లు చూపించింది

పెంకుటిల్లు మేడ వీధిలోకి రెండిళ్ళుగా కనిపించినా లోపలంతా ఒకటే ఇల్లు

"మేము యీ వాటాలో వుంటున్నాం" అని ఓ నిమిషం ఆగి "మీరెవరూ?" అందావిడ

"ఈ ఇంటిగలవాళ్ళం" అంది జానకి ధైర్యంగా అంతవరకు యధాలావంగా మాట్లాడుతున్న ఆవిడ మొహం కొంచెం చిట్లించింది

"అలాగా' అంటూ లోపలికెళ్ళి ఓ కుర్చీ తెచ్చి "కూర్చోండి" అంది

బతుకు జీవుడా అనుకొని కూర్చుంది జానకి

"అవునుగాని మీ కెంతలక్ష్యం లేకపోయినా ఇల్లు ఇలాగేనా వుంచుతారు? మేముకాబట్టి యీ ఇంట్లో వుంటున్నాం కాని మరోడైతే పారిపోతాడు గోడలు చూడండి రోజుకి బుట్టెడు బుగ్గి రాల్తుంది వర్షం పడితే యింక ఇంట్లో పడవ లేసుకొని తిరగాల్సిందే మీరు బాగుచేయించరు పోనీ మేమైనా బాగుచేయిద్దామంటే ఎప్పటి అద్దె అప్పుడే పట్టుకుపోతారు మీరూ అద్దె ఇళ్ళలోనే వుంటున్నారు కదా యిలాంటి ఇంట్లోవుంటారా? ఎప్పుడో అప్పుడు నెత్తిమీద పడిపోతుంది అప్పుదు ఉంటూ పది నిమషాలు దులిపేసింది ఆవిడ

ఆవిడ చెప్పినదాంట్లో అబద్ధం ఏదీ లేనందువల్ల జానక్కి కోపం రాలేదు కాకపోతే ఈ స్థితికి వచ్చేవరకూ తెచ్చుకున్న జగన్నాధంమీద చికాకేసింది

"బాగుచేయిద్దామనే వచ్చేంలెండి" అంటూ లేచింది

వాకలంతా సిమెంటుతో కాకుండా నాచుతో చేసినట్టు ఆకుపచ్చగావుంది వాడుతున్న నీరంతా వాకట్లోనే వున్నట్టుంది ఇల్లుమాట దేవుడెరుగు కాలు జారితే నడ్డి విరిగిపోతుందన్న భయంతో జానకి అతిజాగ్రత్తగా అడుగులువేస్తూ వాకలి దాటి మేడయింటికి వెళ్ళింది జానకి

మెట్లమీద నిల్చున్న జానకిని "ఎప్పుడొచ్చారూ?" అంటూ పలకరించింది ప్రకాశరావు భార్య

"నిన్న" అన్న జానకి లోపలికి వెళ్ళాలో లేదో తెలీక అలా మెట్లమీదే నిల్చుంది




KESAVARDHINI
KESAVARDHINI PRODUCTS
MADRAS

ఆవిడ జానకిని రమ్మన్లేదు. కూర్చోమన్లేదు.

"ఓసారి ఇల్లు చూద్దాంవనీ "ఘోరాపరాధం చేస్తున్నదానిలా గొణిగింది జానకి. వరండాలోకొచ్చి

అవిడేం మాట్లాడలేదు.

"వంటెక్కడ చేసుకుంటున్నారు?"

అదిగో అక్కడ అన్నట్టు పక్కగది చూపించిందావిడ. అది జానకివాళ్ళ పడగ్గది లోపలకడుగు పెట్టిన జానక్కి తల గోడకేసి బాదుకోవాలనిపించింది కాని మసి అంటుకుంటుందని మానేసింది ఆ గదిగోడలు, తలుపులు, కిటికీలు ఆఖరికి గోడకున్న మేకులుకూడా మసిబారిపోయి రాక్షసిబొగ్గుతో చేసినట్టు నల్లగావున్నాయి. వాళ్ళు వాడుతున్నది గాస్‌స్టవ్ కాదు కిరసనాయిలు స్టవ్ అంతకంటె కాదు. కనీసం కుంపటి కూడా కాదు. స్వచ్ఛమైన సాంప్రదాయ సిద్ధమైన కర్రలపొయ్యి.

లాభం లేదు. వీళ్ళు తాజ్‌మహల్‌ని తారుడబ్బాలా చేసేస్తారు.

"వంటిల్లు వాడుకోవడం లేదా"

"ఎలకలు" అంది అక్కడేవున్న గజ్జెలగుర్రంలావున్న పన్నెండేళ్ళపిల్ల. ఆ పిల్లకి నోటినిండా పళ్లే. రెండు వరసలు ఉన్నాయి కాబోలు!

ఎలకలున్నాయని ఇంటిని పాడుపెట్టుకుంటారా ఎవరైనా. అవేం ఎలకలా? పెద్దపులులా?

ఏం ఇల్లాలివి నా తల్లే అనుకుంది జానకి.

ఇంకా ఏదో అడుగుదామనుకునేటంతలో "జానకీ" అన్న జగన్నాధం కేక వినిపించింది.

"వస్తానండీ రేపటినుండి ఇల్లు రిపేరు చేయిస్తాం. సామానదీ కొంచెం సర్ది పెట్టండి" అని వెనక్కి తిరిగి "ప్రకాశరావుగారు ఎప్పుడు వస్తారండీ" అని అడిగింది జానకి దానికావిడ "ఏమో! తెలీదు" అంది మూతి తిప్పుకుంటూ.

వాకిట్లో నిల్చొని పెరటిని పరీక్షగా చూస్తున్న జగన్నాధం దగ్గరికొచ్చింది జానకి.

9

జానకిని లోపలికి పంపిన జగన్నాధం సిగరెట్టు కాలుస్తూ వీధిని చూస్తూ నిల్చున్నాడు

ఎంత మారిపోయిందీ వీధి. తన చిన్నప్పుడు తన ఇల్లుతప్ప మిగిలినవన్నీ పాకలే . ప్రతివేసవి కాలంలోను అధమం ఆరడజనుసార్లన్నా అంటుకొనిపోయేవి. అప్పుడే ఫైరింజన్లూలేవు, ఈ వీధికొళాయిలూలేవు తన పెరట్లో నూతిలో నీళ్ళతోడి ఇళ్ళు ఆర్పేవారు. నాలుగు బిందెలు తోడేలోపల నాలుగిళ్ళు కాలిపోయేవి ఇళ్ళలో సామానంతా గబగబా తెచ్చి తన పెరట్లో పడేసేవారు. తనూ, రాజేశ్వర్రావు మరి

కొందరు కలిపి యింకా అంటుకోని ఇళ్ళని తడిపేశేవారు అవి అంటుకోకుండా "కావాలంటే నీళ్ళతోడు గాని ఇళ్ళెక్కకురా ప్రమాదాలు చెప్పిరావు" అని తల్లి తెగబతిమాలేది అయినా వినేవాడు కాదు

ఎవరో పిల్లలు లేనివాళ్ళు రోజుకిన్ని ఇళ్ళు తగలబెడితే పిల్లలు పుడతారని కావాలనే తగలబెడుతున్నారనీ—ఎవరో కుష్టువాడు రోజుకిన్ని అని తగలబెడితే నయమవుతుందని ఎవరో బైరాగి చెప్తే అంటిస్తున్నాడనీ ఒకటే:వింటి

ఎన్ని పుకార్లు! ఎంత సందడి!!

రోజూ రాత్రివంతుల ప్రకారం కాపలాలు

కాపలాలు తిరుగుతూనే వుండేవారు ఇల్లు తగలడుతూనే వుండేవి కాపలా వాళ్ళే అంటిస్తున్నారని మళ్ళీ పుకార్లు అదో జీవితం

ఇప్పుడు ఊర్లో పైరింజన్లున్నాయి వీధిల్లో కొళాయిలూ వున్నాయి కాని అంటుకోవటానికి పాకలేలేవు

వీధి గురించి బెంగపెట్టుకుంటున్న జగన్నాధం చేతికున్న వాచీ చూసి గతుక్కుమన్నాడు

మైగాడ్! అప్పుడే జానకి వెళ్ళి అరగంట దాటింది, ఇంకా రాదేం

కొంపతీసి వాళ్ళందరూ కలిపి తన్నలేదు కదా!

గబగబా లోపలికి వెళ్ళేడు ఎక్కడా జానకి జాడలేదు

"జానకీ" అంతగట్టిగా అతను కోపంలోకూడా పిల్చి ఎరగడు

ఆ కేకకే యిందాక ప్రకాశరావు భార్యతో మాట్లాడుతున్న జానకి బైటి కొచ్చింది

ఇద్దరూ వాకట్లో నిల్చుని పెరడు చూస్తున్నారు ఆ వీధిలో ఏ ఇంటికీ పెరట్లో హద్దుగోడలుండవు ఎక్కగా అన్ని పెరళ్లూ కలిసే వుంటాయి

"పక్కపెరట్లో నూతిదగ్గర కొంతమంది ఆడవాళ్ళు మగవాళ్ళు సరిగంగ స్నానాలు చేస్తున్నారు అందులో ఒకావిడ జగన్నాధం పక్కింటావిడ ఆవిడ చీర ఒంటిమీద గజం, నూతి గట్టుమీద అయిదుగజాలు వుంది జాకెట్టు వగైరాలు నూతి చప్టామీద వున్నాయి

ఆవిడ ఒంటిమీద తడిసిన చీర సిగ్గుతో ముడుచుకొనిపోయింది

వీపుమధ్య లోయలో నుంచి పడుతున్న నీరు బంగారు జలపాతంలావుంది

గుండెల మీద పడుతున్ననీరు రెండుకొండల మధ్య ప్రవహిస్తున్న వాగులా వుంది

ఆవిడ భుజాలమీద వేలాడుతున్న జుత్తులో అక్కడక్కడవున్న తెల్ల వెంట్రుకలు నల్లటిమబ్బులమధ్య వెండి మెరుపుల్లా మెరుస్తున్నాయి ఆ ఎండలో

ఆవిడ సబ్బువేసి తోముకుంటోంది

నూతిగట్టుకి అవతలివైపు ఉన్నతను ఏం కట్టుకున్నాడో తెలీదు కనిపించినంత మేర దారపోగుకూడా లేదు అతను బకెట్‌తో నీళ్ళు తోడుతూ పక్కనేవున్న పాతికేళ్ళ అమ్మాయిమీద పోస్తున్నాడు ఆ అమ్మాయి నవ్వుతూ తప్పించుకుంటూ, బిందెతో పొయ్యమంటోంది వాళ్ళిద్దరి జలక్రీడలకి మిగతావాళ్ళు నవ్వుతున్నారు

నూతి చప్టామీద క అరవైఏళ్ళ ముసలతను నేలని కాళ్ళు చాపుకొని కూర్చుని చీరపేనుతో ఒళ్ళు తోవ్వుకుంటున్నాడు అతను కట్టుకున్న అరగజం గావంచా కట్టుకోకపోయినా ఫరవాలేదు

వాళ్ళని అలా చూపిన జానక్కి—జగన్నాధం అటే చూస్తున్నాడు—బట్టలు విప్పుకొని బజార్లో నిలుచున్నట్టనిపించింది ఇక్కడినుండి ఎంత వేగంపోతే అంత మంచిది అనిపించింది

అంతలో సబ్బుతోవ్వుకుంటున్నావిడ జగన్నాధాన్ని పోల్చినట్టుంది

"అయ్యో! నా మతి మండిపోను సుభద్రమ్మగారి కొడుకువికదూ నువ్వు—సబ్బు కాళ్ళకి పట్టిస్తోంది—ఆ అమ్మాయి మీ ఆవిడా? ఎప్పుడో చూసేనుకదూ పోల్చలేదు పిల్లలెలావున్నారు?—సబ్బు చేతులకి పట్టిస్తోంది—అమ్మాయికి పెళ్ళి చేశేరా? చదువుతోందా? అదె మంచిదిలే—గుండెలు తోవ్వుకుంటోంది—ఏంవిటో మీ అమ్మ, నాన్న పోయేక యీ ఊరితో సంబంధం తెగిపోయింది మీకు ఈ ఇల్లుండ బట్టి ఇప్పుడైనా వచ్చేరు—నీళ్ళు పోసుకుంటూ సబ్బు కడుగుతోంది—లేకపోతే ఎందుకొస్తారు? ఇల్లు బాగుచేయిస్తావా? బావుంది నాయనా బావుంది ఎప్పటికైనా నీ ఇల్లేకదా ఇంటికీ ఒంటికీ చేసుకుంటేనే అందం" అంటూ ఇంకా తన ఒంటికి చేసుకోవడం చాలనుకుందేమో గభాల్న ఒంటిమీదున్న అ తడిచీర నేలనివదిలేసి నూతిగట్టుమీదున్న పొడిచీర నిదానంగా కట్టుకోవడం ప్రారంభించింది అలా వెయ్య డంలో పాపం ఆవిడకి మరో దురుద్దేశం ఏంలేదు అక్కడ జగన్నాధం కాకుండా మరో జగ్గారావో అప్పారావో ఎవరున్నా ఆవిడ కార్యక్రమం అలా సాగాల్సిందే

కుర్రాళ్ళు సినీమాల్లో ఎగబడే బేధింగ్ సీన్లు ఆ ఊళ్ళో నూతులదగ్గర, చెరువు దగ్గర (ఇప్పుడైతే కొళాయిల దగ్గరకూడా) ఎక్కడ కావాలనుకుంటే అక్కడ, ఏవేళప్పుడు కావాలనుకున్నా ఏవయసువాళ్ళు కావాలనుకున్నా దొరుకుతాయి

అది ఆ ఊరి ప్రత్యేక ఆకర్షణ

జానకి పెళ్ళైనతరవాత గృహప్రవేశానికి అత్తారింటి కొచ్చినప్పుడు "బాత్రూమ్ ఎక్కడుంది" అనడిగింది ఓ ఇల్లాలుని అప్పుడావిడ ఏదో వినకూడని మాట విన్నట్టు ముందు ఆశ్చర్యపోయింది ఆ తరవాత పది కప్పు లొక్కసారి పగిలినట్టు పకపక నవ్వింది ఆవిడెందు కలా నవ్వుతోందో అర్థంకాని జానకి బిక్క చచ్చిపోయింది, తనేమైనా పొరపాటుచేశేనా అని ఈలోగా ఆవిడ నవ్వు సగంలో ఆపి "కొత్త కోడలువి నీకు అడ్డేవిఁటి? ఎక్కడ కావాలనుకుంటే అక్కడే చెయ్యి" అని అంత

త్రితో ఊరుకోకుండా "ఒరే జగన్నా మీ ఆవిడ స్నానంచేస్తుందిట పాపం ఏం కావాలో చూడు' అని గట్టిగా అరిచి నవ్వు మళ్ళీ కంటిన్యూచేసింది అక్కడున్న ఆడ, మగ అందరూ ఆవిడ సరసానికి విరగబడి నవ్వేరు. ఇంత మంచి జోక్ యీ మధ్య ఎప్పుడూ విననట్టు

జగన్నాధానికి మొట్టమొదటిసారిగా తనవాళ్ళమీద కోపం మోటు హాస్యాల మీద అసహ్యం కలిగేయి

జానకి సిగ్గుతో చచ్చిపోయింది

అసలప్పుడే ఆ అమ్మాయికి "భగవాన్! యీ ఇంట్లో నేను జీవితాంతం కాపరం చెయ్యాలా" అని పట్టుకున్న భయం కాపరానికొచ్చేక మనోవ్యాధిగా మారి పోయింది తెల్లారిందంటే భయం స్నానం ఎలా చెయ్యాలా అని పుట్టినప్పటినుండి పట్నాల్లోనే వున్నందువల్ల బాత్రూమ్ అలవాటైపోయింది అసలు బాత్రూమ్ లేకుండా ఇల్లు వుంటుందన్న ఆలోచనే రాలేదు పైగా తలంటుకి కూడా తల్లిని లోపలికి రానివ్వనంత సిగ్గుతో పెరిగింది అంచేత ఎవరేమనుకున్నా సరేనని గదిలో తప్ప ఛస్తే స్నానం చెయ్యనని మొరాయించింది

"గదుల్లో స్నానాలేఁవిఁటీ? అసహ్యంగా" అని అత్తవారింట్లో అందరూ సణుక్కున్నా కొత్త కోడలుకదా అని కన్సెషన్ ఇచ్చేరు నెమ్మదిగా మార్చవచ్చులే అన్న ఆశతో కాని ఏ గదిలో చేయడం?


పడగ్గదిలో చేస్తే బావుండదు స్టోర్రూములో సామానంతా తడిసిపోతుంది మావఁగారి ఆఫీసుగది దేవుఁడిగది లాభంలేదు మరింక మిగిలింది వంటగదే

ఆ గది పొద్దున ఐదునుంచి మధ్యాన్నం పన్నెండువరకు అత్తగారి అధీనంలో వుంటుంది వంటంతా అయ్యేవరకు ఆగి పన్నెండు తరవాత స్నానంచేసింది కొన్నాళ్ళు అలాసాగినా బావుణ్ణు వంటిల్లంతా బురదైపోతోందని అత్తగారూ గోల తలుపేసు కున్న దగ్గర్నుంచి మంచినీళ్ళు కావాలనొకరూ, నీళ్ళబిందె కావాలని పనిమనిషీ తలుపు కొట్టడం—ఛీ ఛీ జానక్కి ప్రాణం విసిగిపోయింది

అంచేత ఓరోజు రాత్రి జగన్నాధం సుముఖంగా వున్నప్పుడు "మీరేవఁన్నా అనుకోండి కాని యీ ఊళ్ళో ఎవరికీ సిగ్గులేదు పదిమందిలోనూ ఆ స్నానాలేఁవిటీ? తడిబట్టలు ఒంటికి అతుక్కుపోయి ఛంగు ఛంగున గెంతుకుంటూ ఆ నీళ్ళ మోతలేఁ విఁటీ? మీరెంత డాక్టర్లైతే మాత్రం ఒళ్ళంతా కనిపించాలా? తల్లీ చెల్లీ అయితే మాత్రం మరుగు మంచి అక్కర్లేదా? నాకేవిఁటో మహా అసహ్యంగావుంది సుమండీ మీకైతే అలవాటైపోయింది గాని " అంటూ సన్నగా హితోపదేశం చేసింది

జగన్నాధం ముందు చిన్నబుచ్చుకున్నాడు. కొత్త పెళ్ళాంచేత చీవాట్లు తిన్నందుకు

ఆ తరవాత సిగ్గుపడ్డాడు. తనకిన్నాళ్ళు ఆవిషయం తట్టనందుకు



మర్నాడే బాత్రూమ్ కట్టించే ఏర్పాట్లు చేశేడు

అంత కోపంలోను అవన్నీ జ్ఞాపకంవచ్చి నవ్వుకుంది "పోదాం పదమని" కళ్ళతోనే చెప్పి, ఆ స్నానాలఘట్టందాటి ఇద్దరూ వీధరుగుమీదకొచ్చేరు ఎదురింటి వీధరుగుమీద కూర్చొన్న ఓ ఇరవై ఏళ్ళ అమ్మాయి "మీరేనా ఇంటివాళ్ళు ఇల్లు ఖాళీ చేయించడాని కొచ్చేర్టగా" అంది ప్రతి అక్షరం అరమైలు సాగదీస్తూ

ఆ అమ్మాయి కట్టుకున్న చీర మొన్నటిది

దువ్వుకున్న జుత్తుకూడా మొన్నటిదే

చేతిలో వారపత్రిక మాత్రం రెండువారాల క్రితంది

పక్కనే చాప, చెంబు, గ్లాసు ఉన్నాయి

సంగతి గ్రహించిన జానక్కి మళ్ళీ సిగ్గేసింది

ఎవరికీ తెలియకూడని, తెలియవలసిన అవసరంలేని విషయాన్ని వీళ్ళు ఇలా రోడ్డెక్కిస్తారు!?

అలా వీధిలో కూర్చోవడానికి సిగ్గెందుకు వుండదో?

జానకి కాపరానికొచ్చిన కొత్తలో ఇదికూడా ఒక ప్రోబ్లమ్ అయిపోయింది డాక్టర్ల ఇళ్ళలో ఇలాంటివి అంతగా పట్టించుకోరని అశపడింది

కాని జగన్నాధం బైటవాళ్ళకే డాక్టరు కాని ఇంట్లో అమ్మ కొడుకు పైగా అతను పుట్టినప్పటినుంచి అలా అలవాటవడంవల్ల అతనికేం ఎబ్బెట్టుగా తోచలేదు దానిగురించి అంతగా ఆలోచించలేదు కూడా

పెళ్ళైన కొత్తలో ఓ అర్ధరాత్రి జానకి అతన్ని నిద్రలేపేసింది లేపి "ఇప్పు డెలాగండీ?" అంది అతి దీనంగా ఆవిడకి—తనని అత్తగారు చాప, చెంబు ఇచ్చి

వరండాలో [illegible] త్తల్లో అన్న పెట్టడం వచ్చేపోయేవాళ్ళు "ఎప్పుడూ" అని, "స్నానం ఎప్పుడూ" అని అడగడం, (మొగాళ్ళు కూడా అడుగుతారు ఖర్మ), ఏనాడూ మంచం, పరుపులేని పడుకోలేని తను నేలని చాపమీద పడుకోవడం—వగైరా సీన్లు అరక్షణంలో అరవై సార్లు 70 m m లో కనిపించి గుండె బుల్‌డోజర్లా కొట్టుకోవడం ప్రారంభించింది.

కళ్ళలో నీరు తిరిగింది

సగం నిద్రలో హఠాత్తుగాలేచిన జగన్నాధానికి విషయం అర్థంకాలేదు అర్థం అయేక జానకినిచూపి జాలేసింది వెంటనే తల్లిని తల్చుకొని భయంవేసింది అయినా జానకిని యీ గండంనుంచి తప్పించడానికే నిశ్చయించుకున్నాడు కాని ఎలాగో తెలీలేదు తల్లికి తెలిస్తే ఒప్పుకోదు సరికదా నానా రభస అవుతుంది ఆవిడతో చెప్పి లాభంలేదు చెప్పకుండావుంటే అదీ అయిడియా

"ఎవరైనావింటే నవ్వుతారు యీమాత్రానికి కళ్ళనీళ్ళా? ఏదో ఆలోచిద్దాంలే నువ్వు చెప్పకపోతే ఎవరికీ తెలీదు యీసారికి ఎవరికీ తెలీకుండా మేనేజ్ చెయ్యి తరవాత ఆలోచిద్దాం పడుకో ఒంట్లో బాధగావుంటే రెండు టాబ్లెట్లు వేసుకో" అని బుజ్జగించి పడుకోపెట్టేశేడు అతను ప్రస్తుత ఉపాయవేఁ చెప్పేడు కాని శాశ్వత పరిష్కారం చెప్పలేకపోయేడు అలా రెండుసార్లు జరిగేసరికి అత్తగారికి అనుమానం వేసింది కోడలు వట్టి మనిషికాదేమోనని ఈ కాంప్లికేషన్ జానక్కి తట్టలేదు డాక్టరైన జగన్నాధానికి తట్టలేదు జానక్కి గుండెదడ పట్టుకుంది

ఈసారి జగన్నాధం "జానకీ పాపం మీ అమ్మని చూడాలనివుందన్నావు ఓసారి చూసిరా పంపేనుకదా అని పదిహేనురోజులు మరం వెయ్యకుండా నాలుగు రోజుల్లోవచ్చే కావాలంటే ఓనెలపోయేక మళ్ళీ వెళ్లచ్చు" అని పుట్టింటికి పంపేడు

అయితే నాలుగోనాడు కాకుండా ఆరోనాడు వచ్చింది తనకి ఇబ్బందివచ్చి ఆగిపోయేనని కాని ఎన్నాళ్ళు సాగుతుంది ఇలా? కాని కాగల కార్యం గంధర్వులే తీర్చేరని అలా మరొక్కసారి వెళ్లింది మరి వెళ్ళనవసరంలేదు పెద్దవాడు కడుపున పడబట్టి

ఇంకా ఈ ఊరు ఇలాగేవుంది ఊరు మారిందని విని మనుషులుకూడా మారకపోతారా అనుకుంది కాని మారలేదు ఇంక మారతారన్న ఆశకూడా లేదు

ఆ అమ్మాయి ప్రశ్నకి "ఔను" అని సమాధానంచెప్పి జగన్నాధానికి కళ్ళ తోనే ఒకబర లాక్కుపోయింది

ఇల్లుమాసిన జగన్నాధానికి ఒళ్ళు మండిపోతోంది ఈ పరిస్థితులు చూసి ఇల్లువద్దు వల్లకాడువద్దు పారిపోదాం అనిపించింది

నడవడానికి నీరసంవచ్చి అరఫర్లాంగు దూరానికి రూపాయిచ్చి రిక్షాలో ఇల్లు చేరుకున్నారు (సశేషం)

వస్త్రసన్యాసిని కథ

ఎవరికైనా దేనిమీదైనా తగుమోతాదులో మోజు ఉంటే సరదా అంటారు ఇంకొంచెం మోజు ఉంటే ఇష్టం అంటారు మరికాస్త మోజు ఉంటే చాలా ఇష్టం అంటారు బాగా ఎక్కువుంటే పిచ్చి అంటారు పిచ్చి అనగా చాలాచాలా ఇష్టమని అర్థమన్నమాట ఈ అర్థంతో ఉపయోగించబడే పిచ్చి అనే పదం — సినిమా విషయంలో రామానికి వర్తిస్తుదిం రామానికి సినిమాలంటే ఎంత పిచ్చి అంటే— చాలా మంది మిత్రులు అతన్ని సినిమా బుల్లోడు అని పిలుస్తూంటారు

రామం వచ్చిన ప్రతి సినిమా చూడడు కానీ వచ్చిన ప్రతి తెలుగు సినిమా చూస్తాడు అందుక్కారణం భాషాభిమానం మాత్రం కాదు సినిమాలో ప్రతి డైలాగూ సన్నివేశమూ క్షుణ్ణంగా ఫాలో అయితే తప్ప అతనికి సినిమా చూసినట్లుండదు అందువల్ల ఇతర భాషా చిత్రాలు ఎప్పుడో గానీ చూడడు కానీ తెలుగు సినిమా మాత్రం ఒక్కొక్కటి ఒకసారి కంటె మించి చూస్తాడు అందుక్కారణం కూడా పైన చెప్పినదే ఎంతవాడైనా ఒకే ఒక్కసారి చూసి తెలుగు సినిమా డైలాగులు అర్థం చేసుకోవడం కష్టం అందులోనూ కమేడియన్లవి ఎవరో వెనకాల తరుముకువస్తూన్నట్లు మాట్లాడే ఆ కమేడియన్లు నోరు విప్పగానే జనసందోహం ఆనందంతో చప్పట్లు కొట్టేస్తూంటారు చప్పట్లు లేనప్పుడే అర్థంకాని ఆ డైలాగులు—చప్పట్లుండగా అర్థమవుతాయా?

వచ్చిన ప్రతి సినిమానీ తొలిరోజునే చూసేస్తాడు రామం ఎందుకంటే ఈ రోజుల్లో సినిమా రెండోరోజు ఆడుతుందో లేదో చెప్పడం చాలా కష్టం వచ్చిన ఏ సినిమానైనా చూడడం పడక పోతే రామం బ్రతకలేడు బ్రతకడం కోసమే అతను సినిమా తొలిరోజునే చూసేస్తాడు తొలిరోజున ప్రేక్షకుల గొడవలో డైలాగులన్నీ అర్థం కావు కాబట్టి- రెండోసారి ఆ చిత్రాన్ని విధిగా చూస్తాడు ఆ తర్వాత అవసరాన్ని బట్టి మరికొన్ని సార్లు చూస్తూంటాడు

సినిమాలు మనలో జ్ఞానం పెంపొందించవు అనడానికి తార్కాణంగా-రామం అమాయకత్వం ఇన్ని సినిమాలు చూసేక కూడా తగ్గలేదు అందుకే అతనికి హరా

త్తుగా ఒకరోజు సినిమాలో దీపలక్ష్మి నృత్యం చూస్తూండగా చటుక్కున అనిపించింది "పాపం—సినిమాలో అందరు నటులూ ఒంటినిండా దుస్తులు ధరిస్తే ఈ అమ్మాయికి సరైన బట్టలు లేవేమిటి?" అని అనిపించడమే తడువుగా అతనికి అనేక చిత్రాలు—ఇదివరలో చూసినవి చాలా గుర్తుకొచ్చాయి. ఎందులోనూ దీపలక్ష్మి సరయిన బట్టలు కట్టుకున్నట్లు-గుర్తులేదు ఎప్పుడూ చాలీచాలని బట్టలే.


అతను తీవ్రంగా ఆలోచించ సాగాడు దీపలక్ష్మి ఇప్పటికి చాలా చిత్రాల్లో నటించింది డబ్బు చాలానే సంపాదించి ఉండాలి అటువంటప్పుడు ఒంటికి సరిపడే బట్టలు ఎందుకు కొనుక్కోలేక పోతోంది? అందులోనూ ఆమె కట్టుకునే ఆ చాలీచాలని బట్టలైనా మంచివి కాదు—చీలికలూ, పేలికలూనూ

దీపలక్ష్మి తనకు తానై అటువంటి బట్టలు కోరి ధరిస్తుందని అతను అనుకోలేక పోయాడు. అతని ఇంటికి అంతకు ముందురోజునే ఒక ముష్టిది వచ్చింది పాపం-దాని వంటమీద కూడా చాలీచాలని బట్టలు- అవీ చిరిగిపోయినవి తనకు చాలా జాలి కలిగింది తల్లి ఓ పనిపైసలివ్వబోతే వద్దని- "ఏదైనా పాతగుడ్డ ఉంటే ఇప్పించడమ్మగారూ- మీపేరు చెప్పి కట్టుకుంటాను-" అంది. అతని తల్లి ఓ చిరుగులచీర- ఇది కట్టుకున్న కంటే మంచిదే- దానికిచ్చేసరికి అది ఎంతో సంబరపడి పోయింది దీన్నిబట్టి ముష్టివాళ్ళుకూడా- తిండికంటే-బట్టకు ప్రాధాన్యత నిస్తున్నారన్నమాట. అటువంటప్పుడు దీపలక్ష్మి

ఆలోచనల్లోపడి సినిమా చూడ్డం మరచి పోతున్నానని రామం గుర్తించాడు అయితే అప్పటి కతనా సినిమా చూడ్డం మూడోసారి తనకు డైలాగు అర్థం కాన్ని సీను ఇంకా చాలా ముందుంది అంత వరకూ సినిమా శ్రద్ధగా చూడకపోయినా ఫరవాలేదు అందుచేత రామం మళ్ళీ దీపలక్ష్మిని గురించి ఆలోచించసాగాడు అప్పుడతనికి తన తల్లి గుర్తుకొచ్చింది

రామం తల్లి సుభద్రమ్మగారి కూడా చీరలు కొనుక్కోవడం విషయంలో చాలా అశ్రద్ధ ఎన్నోసార్లు భర్త బలవంత పెట్టినా - 'ఎందుకండీ ఇప్పుడు - పెట్టెనిండా చీరలున్నాయిగదా- అంటుంది వాటిల్లో చాలా వరకూ చిరిగిపోయినవే ఆవిడెప్పుడూ చిరుగుల చీరలే ఇంట్లో కడుతూంటుంది రామం ఆవిణ్ణి వేళాకోళం కూడా చేసేవాడు చిరిగిన చీరయితేగానీ అమ్మకు కట్టుకున్నట్లుండదని- ఆ వేళాకోళం చేయడానికి ఒక చిన్న కారణముంది

ఒకసారి రామం తండ్రి సుబ్బారావుగారు-పండగ బట్టలు కొనడానికి ఇంటిల్లపాదినీ బట్టల కొట్టుకు తీసుకెళ్ళారు అందరి సెలక్షన్సూ త్వరత్వరగా అయిపోయాయి కానీ సుభద్రమ్మగారి సెలక్షన్ ఓ పట్టాన అవ్వలేదు అతి కష్టంమీద ఆవిడకు నచ్చిన చీర దొరికింది ఇంటికి వచ్చి చూసుకుంటే పవిటంచు ప్రాంతంలో ఆ చీరకు చిన్న చిరుగుంది సుబ్బారావుగారు షాపువాడికి తిరిగిచ్చేద్దామన్నారు కానీ సుభద్రమ్మగారు ఒప్పుకో



లేదు" రెండుగంటలసేపు వెతగ్గా దొరికింది మళ్ళీ ఇంత మంచి చీర దొరుకుతుందేవిటీ? చీరన్నాక ఈవేళ కాకపోతే రేపైనా చిరగవలసిందే- ఉండనిద్దురూ-" అంది అసలు చిరుగుండడం వల్లనే ఆ చీర ఆవిడకు నచ్చిందని మిగతా అందరూ అనుకున్నారు

దీన్నిబట్టి అసలు ఆడవాళ్ళు చిరుగుల చీర కట్టడంలో ఒక ఆనందముందేమో నని రామం అనుకున్నాడు అయితే అది నిజంకాదు ఒతని అక్కలుగానీ చెల్లెలు గానీ బట్టకు చిన్న చిరుగుంటే దాన్ని ముట్టుకోరు దీన్ని బట్టి ఒకవేళ దీపలక్ష్మిదీ, అమ్మదీ ఒకరకం మనస్తత్వమూ అనుకుందామన్నా- కుదరలేదు ఎంత చిరుగుల చీర కట్టినా- చిరుగు కనపడనీయదు అమ్మ అంత నేర్పుగా కడుతుంది మరీ పెద్ద చిరుగుంటే కుడుతుంది దీపలక్ష్మి అటువంటి ప్రయత్నాలు చేసినట్లు కనబడదు బట్టలకు ఉన్న చిరుగులు కనబడడానికే బట్ట కుట్టినట్లు మసుల్తుంది ఆమె

అంతేకాదు- అమ్మలా ఆమె సిగ్గుపడదు వంటిమీద సరైన బట్టలేదే అన్న బాధలేకుండా- "మజా చేయవోయ్ రాజా!" అంటూ ఎగిరి గంతులువేసి పాట పాడుతుంది

అప్పుడే రామానికి ఓ అద్భుతమైన అయిడియా తట్టింది దీపలక్ష్మికి ప్రొడ్యూసర్లు అన్యాయం చేస్తున్నారని అతనికి గ్రహింపయింది సాధారణంగా దీపలక్ష్మి చిత్రంలో పదిపదిహేను నిముషాలకు మించి కనిపించదు అటువంటి అమ్మాయికి ప్రత్యేకంగా బట్టలు కుట్టించడానికి ఏ ప్రొడ్యూసర్ సిద్ధపడతాడు? అందుచేత హీరోయిన్లకీ, తదితర పాత్రధారులకీ వాడగా మిగిలిన గుడ్డ పేలికల్ని యధాతధంగా దీపలక్ష్మికి ఇస్తూండి వుండాలి ఇది నిజంగానే చాలాఅన్యాయం

రామానిక్కావాలసిన సీను వచ్చేయ

టంతో అతనింక దీపలక్ష్మిని గురించిన ఆలోచనలు మానుకుని శ్రద్ధగా సినిమా చూడసాగాడు ఆ తర్వాత అతను దీపలక్ష్మిని గురించి మరచిపోయాడు మర్నాడు తెల్లవారే వరకూ

మర్నాడు తెల్లవారగానే అతను ముఖం కడుక్కుని కాఫీతాగుతూ ఏదో సినిమాపత్రిక తిరగేస్తూండగా ఒకపేజిలో దీపలక్ష్మి త్రివర్ణ చిత్రం కనిపించింది అదే దీపలక్ష్మి చీలికపేలిక గుడ్డతో శరీరమంతా ఇంచుమించు కనబడేలా ఉన్న దీపలక్ష్మి। అతని కొక్కసారి రాత్రి తన కొచ్చిన ఆలోచనలన్నీ గుర్తుకొచ్చాయి ఒకసారి ఆ పత్రిక తిరిగేశాడు ఎక్కడేనా దీపలక్ష్మి గురించిన ప్రసక్తి వస్తుందేమోనని ప్రత్యేకించి ఆమె ప్రసక్తి ఏమీలేదు గానీ- సినిమాలలో అసభ్య వస్త్రధారణ గురించి ఒక పాఠకుడు పెద్ద ఉత్తరం రాశాడు ఆ ఉత్తరంలో దీపలక్ష్మితో సహా మరికొంత మంది తారల్ని అతను ఏకి పారేశాడు

ఆ ఉత్తరం రామానికి నచ్చలేదు। దీపలక్ష్మిది అసభ్య వస్త్రధారణ ఎలాగవుతుంది? అసభ్యంగా ఉన్నదేదీ సినిమాలో ఉంచకుండా సెన్సార్‌బోర్డు ఉంది ఆమె వస్త్రధారణను సెన్సార్‌బోర్డు ఆమోదించింది, అంటే అసభ్యం కాదన్నమాటే గదా। అదీకాక దీపలక్ష్మికి మంచి పేరు ఉంది ఆమె నృత్యం ఉన్న సినిమాలను ప్రజలు విరగబడి చూస్తారు ప్రత్యేకించి ఆమె నృత్యం గురించే సినిమాకు వెడుతుంటామని కొంతమంది మిత్రులు అతనితో అన్నారు కూడా ఆమె వస్త్రధారణ అసభ్యమైనదైతే—తన స్నేహితులంత బహిరంగంగా చెప్పగలిగి వుండేవారు కాదు అంతేకాదు- దీపలక్ష్మి బొమ్మలు చాలా వాల్‌పోస్టర్లమీద వుంటాయి చాలా పత్రికల్లో వుంటాయి దీపలక్ష్మి వున్న సినిమాలు కొన్ని తాము కుటుంబంతో సహా చూశారు వీటన్నిటినీబట్టి చూస్తే దీపలక్ష్మి వస్త్రధారణ అసభ్యంగా లేదని తెలిసిపోతుంది ఒకవేళ అది అసభ్యమైతే అది ఆమె తప్పుకాదు ఆమె దర్శక నిర్మాతలు చెప్పినట్లు చేస్తోంది వాళ్ళు ఒద్దు మొర్రో అంటే కాదని ఆమె బట్టలు చింపుకోవడంలేదు వాళ్ళే ఆమెకు చీలిక పేలిక బట్టలిస్తున్నారు

రామానికి తన తాతగారి దగ్గర చనువెక్కువ ఎటువంటి సందేహమైనా ఆయన్నగడాని కతను సందేహించడు ఆయన మంచి చమత్కారి రామం సందేహం విని ఆయన నవ్వి—"గొప్ప సందేహం కలిగిందిరా దీనికి నీకు కారణం ఈ జన్మలోదికాదు క్రితం జన్మలో దీపలక్ష్మి మహా పతివ్రత భర్తకు తప్ప తన శరీరం ఎవరికీ కనబడకుండా వుండడానికి ఆమె శరీరమంతా బట్టలు కప్పుకునేది ముఖంమీద కూడ మేలి ముసుగు వేసుకునేది ఇలా ఎంతో జాగ్రత్తగావుండే ఆమె ఇంటికో దూర్వాసుడి వంటి ముని అతిథ్యానికొచ్చాడు—వంటచేయడానికి మడిబట్టలు కట్టుకోబోయిన ఆమె తన పొరబాటును గ్రహించింది అన్నిబట్టలూ మడికి ఆరవేసుకుంది గానీ—మేలి ముసుగు మాత్రం మరచి

పోయింది శరీరం ఏమాత్రమూ పర పురుషుడికి కనిపించకూడదని ఆమె నియమం కాబట్టి మేలి ముసుగు కూడా ఆరవేసుకుని తయారయ్యేసరికి కొంచెం ఆలశ్యమైంది ఆలశ్యానికి మునికి చాలా ఆగ్రహం వచ్చింది ఆయన దివ్యదృష్టితో జరిగినది గ్రహించి—"దేవతా సమానుడనైన నన్ను పరపురుషుడిగా భావించి అవమానించేవు ఏశరీరాన్నైతే నీవు పరపురుష దుర్నిరీక్ష్యంగా ఉంచాలనుకున్నావో—ఆ శరీరమే ప్రతి పురుషుడి కంటికీ నీ తర్వాతి జన్మలో విందుచేయుగాక—" అని శపించి వెళ్ళిపోయాడు ఆ శాప ఫలితంగానే దీపలక్ష్మి ఇప్పుడిలా సినిమా నృత్యాలు చేస్తోంది!" అన్నాడు

రామం కథ విన్నాడు కానీ నమ్మలేదు అతనికి పూర్వజన్మలమీదా, ఋషులమీదా శాపాలమీదా అంత నమ్మకంలేదు ఆ సాయంత్రమే అతను తన స్నేహితుడితో ఆరోజే రిలీజయిన ఓ తెలుగు సినిమాకి వెళ్ళాడు సినిమా ప్రారంభమైన అర గంటకు—మొట్టమొదటసారిగా రామానికి కనులవిందుచేస్తూ నిండైన దుస్తుల్లో దీపలక్ష్మి కనిపించింది అతను చాలా సంబరపడ్డాడు ఇన్నాళ్ళకు దీపలక్ష్మికి సినిమారంగంలో సరైన గుర్తింపు లభించింది అనుకున్నాడతను సన్నని మేలి ముసుగు వెనుక మెరిసిపోతున్న ఆమె ముఖంవంక ఆనందంగా చూశాడతను

దీపలక్ష్మి వయ్యారంగా నడుచుకుంటూ




వచ్చింది అది ఒక హోటల్—వేదిక దానిమీద ఆమె నిలబడివుంది అంతా నిశ్శబ్దం నెమ్మదిగా దీపలక్ష్మి తన మేలి ముసుగు తొలగించి —"నాపేరు రంగేళీ రాణి" అంది సన్నటి కంఠంతో ఆయాస పడుతున్నట్లు ఒక్కసారిగా సంగీతం పెద్ద ధ్వనిచేసింది ప్రేక్షకుల్లో ముందు బెంచీనుంచి ఎవరో ఈలకొట్టేరు

అంతవరకూ నెమ్మదిగా వున్న దీప లక్ష్మి నృత్యం ప్రారంభించింది అద్భు తంగా శరీరాన్ని కదిలిస్తూ—శరీరంమీంచి ఒక్కొక్క వస్త్రాన్నే తీపి పారేయడం మొదలు పెట్టింది పక్కనున్న స్నేహి తుడు రామం చేయిగట్టిగా పట్టుకొన్నాడు ఆ చేయి వేడిగావుంది పాట, నృత్యం పూర్తయ్యేసరికి దీపలక్ష్మి -చిన్నడ్రాయర్ బ్రాలతో మిగిలింది ఆ దృశ్యం అక్క డితో ఆగిపోయింది రామం మనస్సు పాడయింది

దీపలక్ష్మి ఎందుకిలా చేసింది? ఇంత మంది మగవాళ్ళముందు ఆమె అలా బట్టలు విప్పడానికి కించపడలేదేం? రెండేరెండు సమాధానాలు వెంటనే లభించాయతనికి మొదటిది దీపలక్ష్మికి ఒంటినిండా బట్ట లుంచుకునే అలవాటుపోయింది అలవాటు లేనిపని ఎవరికయినా చిరాగ్గానే వుంటుంది గుమ్మందాటితే చొక్కాలేకుండా కదలని తనకు—ఇంట్లో వుండగా చొక్క వేసు కోవడం తగని చిరాకు ఇంట్లో వుండగా ఎవరయినా స్నేహితులు వస్తే—చొక్కా వేసుకుని వెళ్ళి కబుర్లుచెప్పి — స్నేహి తుడు వెళ్ళిపోయిన వెంటనే చొక్కావిప్పి పారేస్తాడు తను దీపలక్ష్మికూడా అంతే అయివుంటుంది కాకపోతే ఆమె అలా ప్రవర్తించడం చాలామందికి యిష్టం అయివుండడం రెండవకారణం కావచ్చును ఇదికూడా చాలా సబబైన కారణం అని పించిందతనికి

రామం మరీ అంత పసిబాలుడు - — దీపలక్ష్మి నృత్యాలు ప్రేక్షకులని బాగా రంజింప చేయడానికి కారణం—ఆమె బట్టలు తక్కువగా ధరించడమేనన్న విషయం అతనికి తెలియకపోలేదు శరీ రాలు వేడెక్కించుకోవడం కోసమే జనం ఆమె నృత్యాలు చూస్తున్నారనీ తెలుసు అయితే సినిమా నటీమణులందరూ అటు వంటి నృత్యాలు చేయడంలేదు దీపలక్ష్మి దీపకుమారి దీపశ్రీ దీపలతవంటి కొంత మంది మాత్రమే సిగ్గువిడిచేశారు ఈ నలుగురిలోనూ దీపలక్ష్మికి మాత్రమే శిల్పంలాంటి అంగసౌష్టవం చక్కగా నృత్యాలు చేయగల నేర్పు ఉన్నాయి మిగతావాళ్ళు కేవలం గంతులు వేస్తారు

ప్రేక్షకులిటువంటి నృత్యాలు కావాలని ప్రత్యేకంగా కోరలేదు వాళ్ళు కోరినది కనులకింపైన చిత్రం విసుగు కలిగిం చని చక్కని చిత్రాలను సాధారణంగా వాళ్ళాదరిస్తారు అయితే అటువంటి చిత్రాలని తీయడానికి నిర్మాతలకూ, దర్శ కులకూ శక్తి సామర్థ్యాలుండాలి ఆ సామర్థ్యం లోపించినవాళ్ళు సినిమాల్లో చౌకబారు శృంగారాన్ని ప్రవేశపెడతారు చూడ్డానికి ప్రేక్షకులకి అభ్యంతరంలేదు. అసహ్యించుకున్నా, తిట్టినా చౌకబారు శృంగారం మానసికాహ్లాదాన్ని కలిగిస్తుం దనడంలో సందేహంలేదు అందుచేత



ప్రేక్షకులు చూస్తారు దాన్నే ప్రేక్షకుల అభిరుచిగా భావించి నిర్మాతలు తమ తదుపరి చిత్రాల్లో మరింత శృంగారం యిరికిస్తారు కానీ అదివారి చేతకానితనం అనడంలో సందేహంలేదు

అదిసరే—నిర్మాతలు చూపించదల్చుకున్న శృంగారాన్ని అమల్లో పెట్టడానికి అందుకంగీకరించే ఆడపిల్లలు కావాలి డబ్బు ప్రధానం అనుకునేవాళ్ళూ, పేరు ప్రధానం అనుకునేవాళ్ళూ నటన, నాట్యంలో ఏమీ ప్రవేశం లేనివాళ్ళూ—మాత్రమే ఇటువంటి దానికి ఒప్పుకుంటారు అందమైన శరీరాన్ని ఎరగా చూపించి డబ్బు చేసుకోవడం నటనకాదు—వ్యభిచారమవుతుంది

దీపలక్ష్మి నృత్యంలో నేర్పరి అభినయంలో ఫరవాలేదు చక్కని భరతనాట్యాలు చేస్తే ఓహో అనిపించుకోగలదు కానీ మామయ్యా అంటూ కాలెగరేసి నలుగురిలోనూ చవకయిపోతుంది

బాగా ఆలోచించి రామం దీపలక్ష్మికొక ఉత్తరం రాశాడు "నేను మీ అభిమానిని మీరు అసభ్య నృత్యాలుచేసి నాకు చాలా బాధకలిగిస్తున్నారు-మానేయకూడదా—" అని దానికి జవాబు వచ్చింది "ఐదేళ్ళక్రితం దీపసుందరి తనింక అసభ్య నృత్యాలు చేయననీ, హీరోయిన్ వేషాలే వేస్తాననీ ప్రకటించింది ఫలితం ఏమిటి—మావంటి కొత్తవాళ్ళకు అవకాశం లభించింది జనం మాకు బాగా అలవాటు పడ్డారు నాలుగైదు సినిమాల్లో హీరోయిన్ వేశాక దీపసుందరికి మళ్ళీ అవకాశం రాలేదు నృత్యాలు చేస్తానంటున్నా ఆమెకు అవకాశం దొరకడంలేదు ప్రేక్షకులామెను మరచిపోయారు నిర్మాతలు మరచిపోతున్నారు ఆ గతి నేను పట్టించుకోదల్చుకోలేదు మీ అభిమానానికి నా కృతజ్ఞతలు నేను నాకు నచ్చే నృత్యాలు మాత్రమే చేస్తున్నాను

ఆ జవాబు రామానికి ఆశ్చర్యం కలి

గించింది. అందులోని విషయానికికాదు. ఆశ్చర్యం కలుగుట—అమె తీరుబడి చేసుకొని తనకంత వివరంగా ఉత్తరం రాసినందుకు

రామం సినిమాలూ, వాటిలో దీపలక్ష్మి నృత్యాలు చూస్తూనేవున్నాడు. కలవర పడుతూనే వున్నాడు ఏమైనా దీపలక్ష్మిని మార్చాలని అతని సంకల్పం. అటువంటి సందర్భంలో ఒక రోజున ఏదో పురాణపుస్తకం తిరగేస్తుండగా—"కలియుగంలో నిశ్చలమనస్కుడై మూడుసార్లు రామజపం చేస్తే దేముడు ప్రత్యక్షమౌతాడు—" అని కనిపించింది ఆరోజు రాత్రి అంతా పడుకొన్నాక దేవుడి గది లోకివెళ్ళి రామం నిశ్చల మనస్సుకోసం అరగంట తంటాలుపడి చివరికి ఎలాగైతే నేమి దైవ సాక్షాత్కారాన్ని పొందాడు. అచ్చు ఎన్టీ రామారావులావున్న విష్ణుమూర్తికి రామం నమస్కారంచేసి దీపలక్ష్మి గురించి చెప్పాడు. భగవంతుడు మదహాసంచేసి—"నాయనా! దీపలక్ష్మి ప్రగతికి గుర్తు భారతనారి తరతరాలుగా పురుషుడికి బానిసగా వుంటూ వచ్చింది. ఆమె సౌందర్యాన్ని చాలాకాలం బట్టల్లో దాచేసాడు ఎక్కువబట్ట ధరించడందాస్యానికి నిదర్శనం తక్కువబట్ట ధరించడం స్వాతంత్ర్యానికి చిహ్నం. ఈ స్వాతంత్రాన్ని మరింత బాహాటంగా ప్రదర్శించడం కోసం—దీపలక్ష్మి వస్త్రసన్యాసం చేసింది ఇప్పుడు పురుషులామెకుదాస్యం చేస్తున్నారు. పురుషులను దాసులుగా చేసుకోడానికి వస్త్ర సన్యాసమనే అద్భుతమైన ప్రక్రియను కనిపెట్టిన ఆమెను నేనుకూడ అభినందించకుండా ఉండలేను. ఆమె సినిమాలు నేనుకూడా చూశాను. నేనూ ఆమెకు దాసుణ్నే — అయితే ఆమెను మార్చాలని నీకుంటే ఒక్క ఉపాయము ఉంది సోదర భావంతో ఆమెకు రెండు నిండైన చీరలు కొని ఇయ్యిచాలు ఆపైన నీ అదృష్టం!"

రామం భక్తి పారవశ్యంతో కళ్ళు మూసి తెరిచేసరికి - ఎన్.టి. రామారావు మాయమైపోయాడు. ఇది కలా, నిజమా అని ఒక్కక్షణం తటపటాయించాడు రామం. కానీ దేవుడి కంఠం అతని చెవులో ఇంకా మారుమ్రోగుతూనేవుంది. ఆలోచిస్తూనే అక్కణ్ణించి వెళ్ళి పడుకున్నాడు రామం.

ఆ తర్వాత వారం రోజులాగి-కొత్తా కొట్లో రెండు మంచి చీరలు కొనుక్కుని-తల్లి దగ్గర బెలిపించి డబ్బులాగి-మద్రాసు ప్రయాణం కట్టాడు రామం. మద్రాసులో దిగగానే ఆ నగర సౌందర్యం చూసి పరవశించలేదతను. అక్కడి వింతలు చూడాలనికూడా అనుకోలేదు దీపలక్ష్మి ఇల్లెక్కడో వాకబుచేశాడు. తిన్నగా అక్కడికే వెళ్ళాడు అతని అదృష్ట వశాత్తూ-దీపలక్ష్మి ఆరోజు ఇంట్లోనే వుంది అతనికి ఆమె దర్శన భాగ్యం సులువుగానే లభించింది

"ఎవరు మీరు?" దీపలక్ష్మి ప్రశ్నించింది.

"మీ అభిమానిని. ఇదివరలో ఒక ఉత్తరం కూడా రాశాను దానికి మీరు జవాబు కూడా ఇచ్చారు. నాపేరు రామం" అన్నాడు రామం.

"మద్రాసు దేనికి వచ్చారు సినిమాలో ఛాన్సుకోసమా?"

"కాదండీ — కానేకాదు కేవలం మిమ్మల్ని చూడాలని వచ్చాను—"

"చాలా థాంక్స్-మరి చూశారుగా-"

"అవునండీ చూశాను నాకు చాలా సంతోషమైంది మీరు కూడా చీరలు కడతారనీ, కట్టి శరీరంమీద చాలాసేపు ఉంచుకుంటారనీ తెలుసుకున్నాను సినిమా దీపలక్ష్మికి మీకూ చాలా తేడావుంది ఆ తేడా ఇకముందు వుండకూడదని మీకోసం ఈ బహూవతి తీసుకొచ్చాను నన్ను మీ సోదరుడిగా భావించండి—" రామం పాకెట్‌ను అందించాడు

అతని మాటలకు దీపలక్ష్మి ముఖం కోపంగా అయిపోయింది ఆ కోపాన్ని ఆ పాకెట్ అందుకునే విసురులో చూపించింది అంత విసురులోనూ పాకెట్ విప్పింది అందులో రెండు చీరలు అందమైనవి వున్నాయి అంత కోపంలోనూ ఆమె ఆడమనసు ఆనందించకుండా ఉండలేకపోయింది "ఎందుకివి?" అంది అదో రకంగా అతనివంక చూసి

"కొంత కాలంపాటు మీరు సినిమాల్లో ఇలాంటి చీరలు కట్టుకోండి నలుగురిలోనూ బట్టలు విప్పకండి చిరుగుల బట్టలు కట్టుకుని గెంతకండి-ఇదీ ఈ సోదరుడి కోరికలు " రామం ఇంకా

ఏదో అనబోతూండగా — "యూఫూల్ గెటౌట్?" అంది దీపలక్ష్మి రామం కేవలం తన్నవమానించడానికే వచ్చినట్లు భావించిందామె ఏమనాలో తెలియక రామం తిరుగు ప్రయాణం పట్టాడు అతనికి మనస్సులో అసంతృప్తిగావుంది

ఇంటికి వెళ్ళేసరికి కొంచెం హడా వుడిగా వుంది వ్యవహారం రామంగురించి ఇంట్లో తలోవిధంగా అనుకుంటున్నారు అతను షాపులో కాతాలో రెండు చీరలు తీసుకున్నట్లు తెలిసేక రామం ఏదో కాని పనిచేసి వుంటాడని ఇంట్లో అంతా భావిం చారు వాళ్ళందరికీ సమాధాన మిచ్చుకునే సరికి అతనికి తాతలు దిగివచ్చారు తండ్రి చేత బాగా చివాట్లుకూడా తిన్నాడు రామం

ఇంట్లో చీవాట్లు సంగతి అటుంచి— స్నేహితుల్లో కూడా అపహాస్యపాలు అయ్యేడు రామం మద్రాసువెళ్ళి ఏమీ చూడకుండా రావడం, దీపలక్ష్మిని కేవలం చూపి వచ్చేయడం-అతనుచేసిన క్షమింప రాని మహాపరాధాలు


వీటన్నింటినీ రామం ధైర్యంగా సహించాడు కానీ అతను సహించలేని విషయం ఆ తర్వాత ఆర్నెల్లకు జరిగింది

అప్పుడే రిలీజైన ఓ కొత్త చిత్రంలో దీపలక్ష్మి నృత్యం రంగుల్లో చిత్రీకరిం చారు చిన్న బాడీ డ్రాయరూ తప్ప ఆమె శరీరంమీద ఏవిధమైన ఆచ్ఛాదనా లేదు గాలికి ఎగిరే రెండు పేలికలు మాత్రం ఆమె కాళ్ళను అప్పుడప్పుడు కప్పుతున్నాయి ఆ రెండు పేలికలూ— తను ఇచ్చిన చీర్లలో ముక్కల్లా కనిపిం చాయి రామానికి □

చిన్నసీరియల్

చెట్టూ-ఛాయా

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి



(గత సంచిక తరువాయి)

అతడి కనులలో రెండు అశ్రుబిందువులు నిలచి మెల్లిగా జారిపోయాయి

అప్పుడే స్టాఫ్ రూంలోనికి వస్తూన్న ప్రభాకరం వేగంగా వెళ్ళిపోతూన్న ఛాయను చూచాడు ఇటు తిరిగి రమణ స్థితిని గమనించాడు

జరిగినదేమిటో చూచాయగా గ్రహించ గలిగాడు ప్రభాకరం కారణం—ఛాయా రమణల స్నేహం కళాశాల స్టాఫ్ అందరికీ తెలిసినదే

"రమణా" సాదరంగా పలుకరిస్తూ అతడి భుజంపై చెయ్యివేశాడు

రమణ చటుక్కున కనులు తుడుచుకుని మామూలు మనిషి అయిపోయాడు

"ఛాయ ఏమిటో అదోలా వుందివాళ. నువ్వేమైనా నొప్పించావా?"

"నాకు తెలియదు" ముక్తసరిగా అన్నాడు రమణ

పరీక్షగా చూచాడు ప్రభాకరం

"భాయీ!" సస్నేహంగా భుజం తడుతూ అన్నాడు "లవ్ ఈజ్ లైఫ్. జీవితమే ప్రేమ. ప్రేమే జీవితం అది అందరికీ లభించే వరంకాదు అదృష్టవంతులకు మాత్రమే ఛాయవంటి వివేకినీ విద్యావతీ లభిస్తుంది అవకాశం అనేది జీవితంలో ఒకేసారి వస్తుంది అంచేత తెలివిగా ప్రవర్తించు జారవిడచుకో వద్దని శ్రేయోభిలాషిగా నా సలహా?"

విసుగ్గా చూచాడు రమణ "నీ సల

హాకు థాంక్స్ మిస్టర్ ప్రభాకరం. కానీ నన్ను ప్రలోభాలకు లోను చేయవద్దని ప్రార్థన నా జీవితంగురించిన నిర్ణయం జరిగిపోయింది. నాకు వివాహం అనేది ఈ జన్మ కికలేదు "

"భీష్మ ప్రతిజ్ఞ!"

"అలాగే అనుకో భీష్ముడు సవతి తల్లికోసం ప్రతిజ్ఞచేశాడు నేను స్వంత తల్లికోసం శపథం చేశాను! పరిస్థితిని అర్థం చేసుకొమ్మనీ, నాకొఱకు తన జీవితాన్ని వ్యర్థం చేసుకోవద్దనీ నీవు ఛాయకు అర్థమయేట్లు చెప్పగలిగితే చెప్ప మని నా ప్రార్థన "

"అన్నయ్యా నన్ను ఎమ్మెస్సీ చదవమంటావా?" రాజు ప్రశ్నవిని తలెత్తి చూచాడు వ్రాసుకుంటున్న రమణ

రాజు తన మాటను రెట్టించాడు

అది అర్థింపులాగాలేదు. స్వరం అధి కారంగా పలుకుతోంది

"మన ఆర్థికస్థోమతు నీకు తెలుసు చిన్నవాడవుకాదు ఆలోచించుకో నువ్వే "

రాజు గిరుక్కున తిరిగి వెళ్ళిపోయాడు కోపంతో

అంతలో రంయ్యిన వచ్చింది తల్లి చేతులు బారజాపుతూ

5

"అన్నయ్యా చదువుకోనా?" అని తమ్ముడు ముద్దుగా అడిగితే ఇదేనా నువ్విచ్చే పెడసరపు జవాబు? ఏం-నిన్ను మేం చదివించలేదూ ఎమ్మెస్సీ వఱకు!"

"అమ్మా! నన్ను ఒక్కడిని మీరు చదివించారు? అందుకని ఈ యింట మిగిలిన అయిదుగురి బాధ్యత లూ నావేనా? 'కన్నవాళ్ళు మీరెందుకు చది వించలేరు వాడి'నని నేనడిగితే నువ్వేం సమాధానం చెప్తావ్?"

"అనండిరా అనండి పిల్లలు కన్న వాళ్ళనే వెక్కిరించే రోజులివి "

"అమ్మా!" అసహనంగా అరిచాడు రమణ

"పిల్లలు కన్నవాళ్ళని వెక్కిరించే రోజు లౌనో కాదో తెలియదుకానీ. పిల్లల్ని వెట్టిచాకిరీ చేయించే కుటుంబం యిది-ముఖ్యంగా పెద్దకొడుకు చేత "

"ఎంతమాటన్నావ్?"

"కాక ఏమిటి? నువ్వేం జమీం దారిణివా. ఆస్తిపరురాలవా ఒక్కో కూతురికి నలభై వేలు ఖర్చుపెట్టి పెళ్ళిళ్ల చేయటానికి? అయినా తల ఒగ్గాను. నా పెళ్ళి మానుకుని నా జీవితం త్యాగం చేసి ఇంకా నిష్ఠురమైతే నేనేం చేయను? రాజుకూడ ఉద్యోగంచేస్తే కుటుంబానికి సాయంకాదూ?"

"మాటి మాటికీ నీ పెళ్ళి త్యాగం చేశానని అనకు లక్షణమైన పిల్లలు నలభై వేల కట్నంతో వస్తే కాదని కాల దన్నావే. ఆ ఛాయ మినహా మరెవరూ లేనట్లుగా "

"చాల్లే. నువ్వు అల్లుళ్ళను కొనుక్కో. ఎవళ్ళో కొడుకులను అమ్ముకుంటున్నారని నీ కొడుకునుకూడా అమ్మకం పెట్టకు. అది ఈ జన్మలో జరగని పని "

"నీ జీవితం-నీ యిష్టం నాయనా మరి రాజుకుకూడా సంబంధం వచ్చింది. వాళ్ళే ఎమ్మెస్సీ చెప్పించుకుని, పాతిక వేలు



కట్నం యిస్తారట లేదా మనమే పై చదువులు చదివించుకునేట్లైతే ముప్పై వేలిస్తారట మరి పెద్దవాడివి నీకు కాకుండా "

"ఫర్వాలేదు ఈ రోజుల్లో అలా చాలా జరుగుతున్నాయి, కానివ్వండి వాడి కిష్టమైతే "

6

"మీ తమ్ముడి పెళ్ళికూడా అయిపోయింది, నువ్వు అలాగే వున్నావ్!"

మూడు నెలల అనంతరం ప్రప్రథమంగా తనంతట తాను మాట్లాడింది ఛాయ

నవ్వుతూ మాటమార్చాడు రమణ "నామీద కోపం పోయిందా, ఇన్నాళ్ళ తర్వాత మాట్లాడుతున్నావే?"

ఇన్నాళ్ళకైనా లోకం పోకడ అర్థం చేసుకుని మారావేమోనని చూస్తున్నాను "

" "

"మీ తమ్ముడు ముప్పై వేలు "

"ఆఁ అమ్ముడైపోయాడు, ముప్పై వేలకు!"

"ఆ డబ్బుతో మీ చెల్లి పెళ్ళి చేస్తారా?"

"తెలియదు "

"రమణా! మరోసారి చెప్తున్నాను బాధ్యతలు మోయటమే కాని నాకు నీ గురించిన చింతగానీ, నీపై అనవసరంగా అధికారం చెలాయించే వాళ్ళను ఆదిలించటం గానీ రాదు "

" "

"మరోసారి చెప్తున్నాను ఇప్పటికీ నేను నీకోసమే ఎదురుచూస్తున్నాను నాకూ యింట్లో అమ్మా నాన్నల ఒత్తిడి వుంది ఒక్కగానొక్క కూతుర్ని వాళ్ళ ముద్దు ముచ్చటలు తీర్చాల్సిన బాధ్యత నా కున్నది వస్తాను మరి "

చీకాకుపడ్డ మనసుతో ఇల్లుజేరిన రమణ యింట ఏవో వాగ్వాదాలూ ఘర్షణా జరుగుతూండటం గమనించాడు

"నువ్వేమంటావన్నయ్యా?" రమణను చూస్తూనే రాజు అసహనంగా అడిగాడు. "నువ్వూ వాళ్ళన్నట్టే అంటావా?"

"నే నిప్పుడే వస్తున్నానుకదా? అసలు సంగతేమిటో నాకు తెలియదు"

"నా కట్నం సొమ్ము రాధకిచ్చి పెళ్ళి చేస్తారట అదెలా వీలౌతుంది?"

రమణ మాట్లాడే లోపునే రంయ్యిన వచ్చింది రాజు భార్య సుధ

"వీల్లేదు ఆ డబ్బు నాది నా కోసం యిచ్చారు కానీ, మీ అవసరాలకోసంకాదు ఒక్క పైసా ఎవ్వరికీ దక్కదు అందులో"

"పెళ్ళై ఇరవై రోజులు కూడా కాకుండానే ఇలా ప్రవర్తించే క్రొత్త పెళ్ళి కూతుళ్ళుంటారన్న మాట!"

ఆమె ఎదుట మాట్లాడటానికి తానే సిగ్గుపడ్డ రమణ మౌనంగా గదిలోకి వెళ్ళిపోయాడు

రాజు అతడిని వెన్నంటి వెళ్ళాడు

"రాజూ!" రమణ అలసిపోయినట్లుగా మంచంపై కూలబడుతూ సంబోధించాడు "రాజూ, ధనం ఎవరిదో వారి యిష్ట ప్రకారమే జరుగుతుంది పెళ్ళయ్యాక జంట హాయిగా వుండాలి మీ మధ్య మనస్పర్థలు నాకు యిష్టం లేదు"

"థాంక్స్, నువ్వుకూడా అమ్మానాన్నగార్లలా మాట్లాడతావేమో ననుకున్నాను"

"లేదు రాజూ" లేచి ఆప్యాయంగా అతడి భుజం తట్టుతూ అన్నాడు "నిన్ను కని పెంచాం, నీ చదువుకు యింత ఖర్చు పెట్టాం అనేవి అర్థంలేని మాటలు. కన్న మమకారంతో పెంచుతారు తలిదండ్రులే చదివించగలిగితే ఈ ప్రపంచంలో చాల మంది విద్యావంతు లయ్యుండేవారు రాత్రింబవళ్ళు మెదడును శ్రమపెట్టి, మాష్టర్ల దెబ్బలు తింటూ కష్టపడి నేర్చుకునేది విద్య చదువుకున్న వాడిని నాకు తెలుసు—అది సరే పోనీయ్ నీవు నిశ్చింతగా వుండు సుగుణకు చేసినట్లే రాధకూ ఏదో తాపత్రియ పడ్డాను నేను బ్రతికున్నంతకాలం మీ రెవ్వరూ బాధపడవద్దు"

"థాంక్స్" తేలికగా అనేశాడు రాజు

"ఇది నీకేమైనా బాగుందట్రా రమణా గడ్డిపెట్టక ఎదురు వాడినే సమర్థిస్తున్నావ్!" గావు కేకలు పెడుతూ వచ్చింది తల్లి

రమణ మౌనంగా వుండిపోయాడు. తాను కలుగజేసుకోరాదన్నట్టు

"లోకంలో ఎందరు అలా చేసుకోవడం లేదు? ఈవాళ క్రొత్తగా వీడికే వచ్చిందా కట్నం సొమ్ము?" అంతకంతకు రెచ్చిపోతోంది తల్లి

రమణ రాయిలా కూర్చున్నాడు

"ఛీఛీ" రాజు కోపంగా చీదరించుకున్నాడు "నేనసలు ఈ కొంపంలోనే వుండను హాయిగా మా మామగారు నాకు అక్కడే ఉద్యోగ మిప్పించుతానంటున్నారు సుధా, సర్దేయి మన సామాను!"

మహాలక్ష్మి శోకాలూ, రాగాలూ ఏమీ పని చేయలేదు

మర్నాడు తెల్లవారుఝామునే రాజు సుధతో సహా-తన సొమ్ములూ సామాన్లతో సహా ఆ యింటినీ యింటి బాధ్య

తననూ వదిలిపెట్టాడు

"ఏమాట కామాటే చెప్పుకోవాలి పెద్దవాడు రత్నంకాదూ?" మహాలక్ష్మి ముక్కు చీదింది

"వెధవ వెధవన్నర వెధవ ఆడది అత్తారింటికి పోయినట్లు వీడే అత్తింటికి పోయాడు పోనీయ్ నాకు ఇద్దరే కొడుకులనుకుంటాను" దేవయ్య నిష్ఫలంగా ఇల్లంతా దద్దరిల్లేట్టు అరవసాగాడు

తనలో తాను నిర్వేదంగా నవ్వుకున్నాడు రమణ. మనస్సు బాగుండనప్పుడు ఏదైనా సమస్యలు తలెత్తినప్పుడు-ఛాయతో మాట్లాడాలన్పిస్తుంది ఇంతకాలం అలగే జరిగింది కానీ ఈ మధ్య ఆ చనువును పోగొట్టుకున్నట్లు అన్పిస్తోంది ఛాయ ఎదురుపడి కూడా, ముఖం త్రిప్పుకు వెళ్ళిపోతోంటే గుండెను పిండే బాధ కల్గుతోంది

ఎందుకు?

ఏమిటీ బాధకు అర్థం?

ఛాయతో అనుబంధం మనసున తెగదా?

ప్రేమ అంటే అర్థం యిదే ఈనాడు తెలిసింది మనసు బాధపడ్డవేళ, ఆశ నీరసించిన వేళ ఎవరిదో తోడు-ఎదో చల్లని స్పర్శ వచ్చి ఆదుకొని సేద తీర్చాలని కోరుకుంటుంది మనసు

అందుకే వివాహం అవసరమా?

'ఛ ఏమిటీరోజు ఇలా ఆలోచిస్తున్నాను ఒక నియమం చేసుకున్నప్పుడు, ఒకరికి మాట యిచ్చినప్పుడు— అందుకు కట్టుబడి వుండాలి నీరసపు ఆలోచనలు తగవు '



మనసును అదుపులో పెడుతూ, మరోసారి స్థిర నిశ్చయం చేసుకున్నాడు

7

స్టాఫ్‌రూంలో ఉదాసీనంగా కూర్చుని వున్న రమణ ఛాయ ప్రవేశంతో తలెత్తి

చూచాడు

"నీతో కొంచెం మాట్లాడాలి రమణా" అన్నది తగ్గు స్వరాన. ఇంకా ఇద్దరు ముగ్గురు సాటి ఉపాధ్యాయులుండటంవల్ల

"పద. నేనే అసలు మీ యింటికి వద్దామనుకుంటున్నాను." నిర్లిప్తంగా అన్నాడు రమణ

ఇద్దరూ పార్కులో చాలాసేపు మౌనంగా కూర్చున్నాక. ముందు తానే మాట్లాడాడు రమణ

"రాజు ఇల్లరికం వెళ్ళిపోయాడు ఛాయా "

"ఆ!" ఆశ్చర్యంతో అంతకంటె మాట్లాడలేక పోయింది

"ఔను ఇక కుటుంబం బాధ్యత అంతా నాదే "

అధాటుగా తలెత్తి చూచింది ఛాయ

ఆ కనులలో తీరని బాధ. ఆరని వేదన

"ఇక నువ్వు నా కోసం నిరీక్షించ వద్దు నీకు తగ్గవారిని ఎన్నుకో "

"రమణా!!"

"ఔను రాజు అందివస్తే. మన ఆశలు తీరగలవనే చిన్న ఆశ ఏదో మిణుకు మిణుకుమనేది లోగడ ఇప్పుడు అంతా తేలిపోయింది. ఇక ఆశ అనవసరం "

" " తల వాల్చుకు వింటూన్నా ఛాయ ముఖం అతడికి కన్పించలేదు

ఆమె రోదించుతూన్నదో? లేక కోపంగా వున్నదో?

"నీవు ఏ విధమైన కోపానికిగానీ. మనఃక్లేశానికిగానీ లోనుగావద్దు ఛాయా. నీ తోడి మధుర స్నేహం ఎల్లప్పుడూ నా గుండెలలో గుప్తంగా వుంటుంది అదే చాలు ఈ జన్మకు తలిదండ్రుల సంతాన బాధ్యతను తలకెత్తుకున్న నేను స్వీయ సంసార సముద్రాన్ని ఈదలేను కొందరూ పసివాళ్ళను ఈ ప్రపంచంలోకి తెచ్చి. వాళ్ళని చాలీచాలని బ్రతుకులు బ్రతకమని సిగ్గువిడచి చెప్పలేను. అంతటి పాపాన్ని తెలిసి తెలిసీ చేయలేను "

చాలసేపు మౌనమే రాజ్యమేలింది

మెల్లిగా తలెత్తిన ఛాయ ముఖం. తుఫాను భీభత్సపు అనంతరపు గంభీర వాతావరణంలా నిశ్చలంగా వున్నది

"ఇందుకే కాబోలు రమణా—'మేరేజెస్ ఆర్ మేడిన్ హెవెన్' అన్నారు!"

అతి శాంతంగా వున్నది ఆ స్వరం

కాని ఆ మాటలలో ఆమె నిశ్చయమేమిటో తెలియలేదు

అతడు అడగలేదు

"వస్తాను మరి రేపు రాధకు పెళ్ళివారు వస్తున్నారు అవసరమైన వస్తువులన్నీ తీసుకురావాలి నేను సెలవ్ "

ఆ ఆఖరి శబ్దం పలికిన తీరు—శాశ్వతంగా తన జీవితంనుండి సెలవు తీసుకుంటున్నట్లే విన్పించింది ఛాయకు

సాగిపోతూన్న అతడిని చూస్తూ. ఆమె కనులు నిశ్శబ్దంగా రెండు కన్నీటి చుక్కలు రాల్చాయి

ఆ స్థితిలో అచేతనంగా ఎంతసేపున్నదో ఆమెకే తెలియదు ఎవరో "హల్లో!" అని సంబోధించేవరకు

"ఏమిటి. ఒక్కరూ కూర్చుని

వున్నారు?" అంటూ ప్రభాకరం వచ్చి కూర్చున్నాడు సమీపంలో.

"ఏంలేదు ఏం తోచక "

ఆమె ఏమీ మాట్లాడలేకపోతోంది. మనసంతా భారంగా ఉన్నందున

"ఛాయా!" ఆర్తిగా సంబోధించాడు ప్రభాకరం

"ఏమిటి?"

"ఈమధ్య ఎప్పుడూ చాలా గంభీరంగా విచారంగా వుంటున్నారు ఎందుకు రమణ కారణంగానేనా?"

సమాధానం చెప్పకుండా ఛాయ క్రింది గడ్డిని త్రుంపుతూ కూర్చున్నది

"సారీ!" క్షమాపణా పూర్వకంగా అన్నాడు ప్రభాకరం "మీకు నేను రమణ వంటి ఆత్మీయమైన స్నేహితుడిని కాకపోవచ్చు కానీ ఏడాదిగా కలసి పని చేస్తున్నాం ఒకచోట కొంత మైత్రి అంటూ వున్నది ఆ మాత్రం చనవుగా అడగవచ్చనుకున్నాను "

"నోనో. అదేంలేదు ఫర్వాలేదు "

"నాకూ రమణనూ. అతడి జీవితాన్నీ చూస్తే బాధగానే వుంటుంది మరీ అధ్వాన్నంగా వున్నది అతడి ధోరణి మీరేమీ నచ్చజెప్పలేదా!"

విరక్తిగా నవ్వింది ఛాయ "నచ్చజెప్పటానికి నేనెవర్ని? ఇంతవరకూ నేనూ ఒక స్నేహితురాల్ని మాత్రమే స్నేహంగా సలహా యివ్వగలంగానీ హద్దులు దాటి అధికారాలు చేయలేముగదా?"

"నిజమే నేను రెండుమూడుసార్లు చెప్పి చూచాను వినలేదు అయినా నాకు మాత్రం అంతగా ఈ తనకుమాలిన ధర్మం నచ్చలేదు "

"నిజమే. కుటుంబానికి కొంత సాయంచేయడం ఎటూ తప్పదు కానీ మరీ తల్లితండ్రీ లేరన్నట్లుగా. దక్షత అంతా తనదేనన్నట్లుగా ప్రవర్తిస్తున్నాడు "

"ఆ తల్లికూడా చాలా మూర్ఖురాలు అనుకుంటాను లేకుంటే ఇప్పటికైనా తన—కూతుళ్ళ అత్యాశలు వదలి అతడిని ఒక యింటివాడిని చేసివుండేది!"

" "

"కనీసం మీరూ తన కుమార్తెల లాగానే ఏవో ఆశలు పెంచుకుంటారనే గ్రహింపైనా లేదా ఆమెకు సాటి ఆడదానిగా?"

"ప్రభాకరంగారూ?" కఠినంగా అన్నది ఛాయ "అటువంటి స్త్రీనుండి జాలిగానీ. మరెవరి సానుభూతిగానీ ఈ ఛాయకు అవసరంలేదు ఏదో అనుకున్నాం అనుకున్నవన్నీ జరగవుగా?"

"సారీ!"

అంతలోనే లేని నవ్వును తెచ్చిపెట్టుకుంటూ తానే అన్నది ఛాయ. "మారిపోయిన ఆధునికస్త్రీ ఈ సమాజం మారలేదని గుర్తించక, తన బాధ్యతలు తానే నెత్తికెత్తుకొని లేనిపోని చింతలు కొని తెచ్చుకుంటోంది అంతే "

"నిజమే కానీ మీరు ఏమీ అనుకోనంటే హితైషిగా ఒక్కమాట "

"చెప్పండి "

"అనుకున్నది కాకపోతే బాధే అనుకోండి కానీ. మీరు మరీ చింతతో. మీ జీవితం మోడువారనీయకపోవటం

పశుపోషణ రంగంలో మన కృషి

ప్రముఖ వ్యావసాయిక రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో పశు సంవర్ధక పథకాల ప్రాధాన్యతను వేరే నొక్కి చెప్పవలసిన అవసరం లేదు ఇందుకు కృషి చేస్తున్న మహత్తర పథకం తీవ్రతర పశు అభివృద్ధి ప్రాజెక్టు నాల్గవ ప్రణాళిక అంతానికి యిట్టి ప్రాజెక్టులు మూడే ఉండేవి నేడు వీటి సంఖ్య పదికి పెరిగింది 8 44 లక్షల అవులు, గేదెలు యీ ప్రాజెక్టుల పరిధిలోకి వచ్చాయి

రాష్ట్రంలో ప్రస్తుతం 3 46 లక్షల అవులు, గేదెల అభివృద్ధికి కృషి చేస్తున్న 34 కీఒక గ్రామ కేంద్రాలు పనిచేస్తున్నాయి వీటికి తోడు వివిద జాతులకు చెందిన ఆబోతులను వుత్పత్తి చేసి గ్రామీణులకు సరఫరా చేసేందుకు పది పశువుల అబివృద్ధి క్షేత్రాలు వున్నాయి

1977-78 సంవత్సరంలో పాడిపశువుల అభివృద్ధికి వుద్దేశించిన 19 పథకాలు రు 200 లక్షల పెట్టుబడితో రాష్ట్రంలో పని చేస్తూ వున్నాయి వీటివల్ల 55,750 మంది పాడిపరిశ్రమలోని వ్యక్తులకు లాభం కలుగుతుంది

పశు సంవర్ధక పథకాలవల్ల మన గ్రామీణ అర్థిక వ్యవస్థపై మంచి ప్రభావం కలిగి గ్రామీణుల జీవన పరిస్థితులు మెరుగయ్యే అవకాశముంది

— o —

డైరెక్టరు,

సమాచార పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హైదరాబాదు.

17/77-78



ఎలా పూరించాలో తెలియక అర్ధోక్తిలో ఆపివేశాడు

రకీమని జవాబిచ్చింది ఛాయ

"అంత తెలివి తక్కువ దాననుకాను. అతడి తలిదండ్రులకోసం అతడు వివాహం మానుకున్నాడు. అలాగే నా తలిదండ్రులకోసం నేను చేసుకోవాలి"

"గుడ్ అలా స్పోర్టివ్‌గా వుండాలి"

8

ఛాయా ప్రభాకరంల వివాహం.

వధూవరు లిద్దరూ స్వయంగా వచ్చారు ఆహ్వానించటానికి

ఆహ్వాన పత్రిక చూస్తున్నట్లుగా తల వాల్చి తన ముఖభావాలను కప్పిపుచ్చి విశ్వప్రయత్నంతో తన మనసును సంభాళించుకున్నాడు రమణ

"కంగ్రాచ్యులేషన్స్."

అభినందనలు మనఃపూర్వకంగానే తెలిపినా ఆ మనసులో ఎన్ని తుఫానులు వున్నాయో ఆ జంటకు తెలుసు

"తప్పక రావాలి రమణా." అధోవదనయై, మందస్వరాన చెప్పి, మెల్ల మెల్లగా కదలిపోయింది ఛాయ

"ఔను ఆమె అంతకంటె మాట్లాడదు—మాట్లాడకూడదు ఇక ఆమెకు తాను పరాయివాడు."

రమణ హృదయం బాధగా మూలిగింది వెనుక మిగిలిపోయిన ప్రభాకరం

క్షీరసాగరం అల్లదిగో...

ఆంధ్రప్రదేశ్‌లో పాడిపరిశ్రమ పరవళ్ళు తొక్కుతూ ముందుకు సాగుతున్నది ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ 1974 లో ఏర్పాటు కావడంతో యీ రంగంలో నవశకోదయ మయింది 1976-77 సంవత్సరంలో యీ సంస్థ 889 లక్షల లీటర్ల పాలు సేకరించింది దానికి తోడు 425 టన్నుల వెన్న, 2218 టన్నుల నెయ్యి, 1167 టన్నుల పాలపాడి ఉత్పత్తి చేసింది ఈ విధంగా ఈ సంస్థ పాడిపరిశ్రమలో సత్ఫలితాలు సాధించింది.

మన రాష్ట్రంలో ఈ సంస్థ అధ్వర్యాన ప్రస్తుతం నాలుగు పశుగ్రాసం తయారీ కర్మాగారాలు పనిచేస్తున్నాయి వీటిద్వారా పాడిపశువుల పెంపకందార్లకు సరితూగే పశుగ్రాసం అందజేయ గలుగుతున్నారు ప్రతిరోజు 85 టన్నుల పశుగ్రాసం సరఫరా అవుతున్నది త్వరలో పశుగ్రాసం తయారుచేసే మరో రెండు కర్మాగార్గాలు నెలకొల్పుతారు భవిష్యత్తులో కూడా పాడిపరిశ్రమ కీలకపాత్ర వహిస్తుందనడంలో సందేహం లేదు


— o —

డైరెక్టరు,

సమాచార పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

హైదరాబాదు.

15/77-78



రమణ చేతిని తన చేతిలోనికి తీసుకుంటూ, అపరాధలా అన్నాడు "నన్ను క్షమించు రమణా!"

అంతకంటె మాట్లాడలేకపోయాడు

"అటువంటి మాటలువద్దు ప్రభాకరం" ప్రభాకర్ చేతిని మృదువుగా నొక్కుతూ ఆప్యాయంగా అన్నాడు "ఈ రోజుతో నాకు ఛాయను గురించిన చింత వదిలిపోయింది మా స్నేహం తెలిసివున్నవారు, ఏమి అపనిందలు లేవదీస్తారో ఆమె భవిష్యత్తేమిటోనని కుమిలిపోయాను ఇన్నాళ్ళుగా నీకు ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియటం లేదు థాంక్స్ ప్రభాకరం, మీ ఇద్దరి జీవితం హాయిగా చల్లగా వర్ధిల్లాలని నిత్యం ప్రార్థిస్తాను"

"థాంక్స్"

"ఒక్క రిక్వెస్ట్ ప్రభాకరం"

"చెప్పు రమణా"

"ఛాయా నేనూ రెండు సంవత్సరాలుగా స్నేహితులమే అయినా, కేవలం స్నేహితులమే ఎన్నడూ నీ మనసున ఎటువంటి దురభిప్రాయానికీ తావీయవద్దు"

"ఛ నేనంత సంకుచితుడిని కాను రమణ పెళ్ళికి మాత్రం తప్పక రావాలి లేకుంటే ఛాయ దుఃఖపడ్తుంది"

"తప్పక వస్తాను"

ఒంటరిగా మిగిలిన రమణ హృదయశోకం సప్తసముద్రాలను అధిగమించింది

"ప్రభాకరం నువ్వు అదృష్టవంతుడవు" అని గొణుక్కున్నాడు, వేగంగా కొట్టుకుంటూన్న గుండెను ఒక చేతితో గట్టిగా అదిమిపెడుతూ

9

"రమణా! ఆనాడు పెళ్ళికి రావడమే మఱలా రాలేదు, ఎందుకని?"

ఆశ్చర్యంగా చూడటమే సమాధానమైంది రమణ నుండి

ప్రభాకరం వదలలేదు

"ఈరోజు సాయంత్రం తప్పక రావాలి"

మూడు పువ్వులారు కాయలు

సమసమాజ లక్ష్యసిద్ధికి చేపట్టిన
చేపట్టనున్న అభివృద్ధి కార్యకలాపాలు శరవేగంతో
సాగుతున్నాయి
కోడి గొంతుల్లో కొత్త పల్లవి మ్రోగింది
ప్రగతి గీతికి ప్రజల అనుపల్లవి సాగింది
బలహీన వర్గాల బతుకు పొలాలు పండడానికి
బడ్జెట్ పద్దు పెంచారు
యీ యేటి ప్రణాళిక పెట్టుబడి రూ 380 38 కోట్లు
ఇందునా నాగేటి రైతుకే పెద్ద పీట
ఎక్కువ దిగుబడి వంగడాలు ప్రాకాయి ప్రతిచోట
ఎలుకల నిర్మూలన, ఎరువుల వాడకం, తెగుళ్ళ మాపకం
—ఇదంతా ప్రకృతిమీద అంతులేని పోరాటం
మరో 55,270 హెక్టార్ల భూమి నీటిసాగు చెరుగవుతుంది
సేద్యపు నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఎన్నో పథకాలు
చేపడుతోంది
యీ యేటి పరిశ్రమల రంగంలో రూ 8 03 కోట్లు
వెచ్చిస్తారు
గత యేటికన్నా యిది 50 లక్షలు మిన్న
ప్రగతి చక్ర పరిభ్రమణం తెనుగునాట కొత్త వేగం
పుంజుకుంటుంది

— ० —

డైరెక్టరు,
సమాచార పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాదు.

14/77-78

"ఎందుకూ?" మొగమాటంగా, తనకే వినిపించనంత తగ్గు స్వరంతో గొణిగాడు

"చూడు రమణా," ప్రభాకర్ సీరియస్‌గా అన్నాడు

"ఒక్క విషయం మాత్రం మరచిపోగలిగితే-మనం ముగ్గురం స్నేహితులం ఇది మాత్రం మరువరాని విషయం మా క్రొత్తఇల్లు చూద్దువుగాని, రా "

"క్రొత్త యిల్లా?"

"ఔను నీకు తెలుసుగా, నాకు తండ్రి లేరు ఇంతకాలం అన్నా వదినల దగ్గరున్నాను ఒంటరిగాడిని కనుక ఇప్పుడు వేరే యిల్లు తీసుకున్నాను అమ్మ కొన్నాళ్ళు మా దగ్గర వుంటుంది. కొన్నాళ్ళు అన్నయ్య దగ్గరుంటుంది "

"ఓహో! ఇల్లెక్కడ?"

"ఎక్కడేమిటి? నిన్ను నాతోనే తీసుకుపోయి చూపుతాను కదా?"

"థాంక్స్, అలాగే వస్తాలే "

వారి కోసమే ఎదురుచూస్తూన్నట్లుగా వీధి గుమ్మంలోనే నిలబడి వున్నది ఛాయ

ఆప్యాయంగా ఆహ్వానించింది

కుటుంబ మందరి కుశల ప్రశ్నలు వేసింది

ఆదరంగా కాఫీ ఫలహారాలు యిచ్చింది

ఛాయ ఎంతఅతిసహజంగాప్రవర్తించు తోందో రమణ అంతగా ముకుళించుకు పోతున్నాడు

'ఆడవాళ్ళు అన్నీ త్వరగా మరచిపోగలరు' అనుకున్నాడు

'ఆడవాళ్ళు ఏమీ ఎరగనట్లు నటించగలరు' అనికూడా అనుకున్నాడు

"అదేమిటి రమణా, అలా క్రొత్తవాడిలా ఫీలౌతున్నావ్?" ప్రభాకరం నవ్వేస్తూ అతడి భుజం చరిచాడు

"కూర్చో కాస్త కాళ్ళూ చేతులూ కడుక్కు వస్తాను" అని లోపలికి వెళ్ళిపోయాడు

రమణకు చాలా యిబ్బందిగా వుంది.

"ఇల్లెలా వుంది?" అతడికెదురుగా కూర్చుంటూ తానే మాటలలోనికి దింపింది ఛాయ

"బాగానే వుంది "

"ఆఁ చిన్నదే అయినా బాగానే వున్నదనే తీసుకున్నాం అమ్మా నాన్నగారూ అక్కడే వుండమన్నారు కానీ నాకే యిష్టంలేకపోయింది "

"నిజమేలే ఇదే బాగుంటుంది " ఏదో ఒకటి మాట్లాడక తప్పదుకనుక మాట్లాడ్తున్నాడు రమణ

ఒకనాడు స్నేహితురాలిగా చూచాడు. ఆనాడు పెండ్లికుమార్తెయై మెరసిపోతూందగా కళ్యాణ మంటపంలో చూచాడు

ఈనాడు ఒక చక్కటి గృహిణిగా చూస్తున్నాడు!

'ఎన్ని పరిణామాలు ఆడవాళ్ళలో?' ఆశ్చర్యంగా తలపోశాడు

కొన్నిక్షణాలు మౌనంగా నడిచాయి.

"రమణా!"

"ఆఁ "

"అలా చిక్కిపోయావేమిటి?"

"నేనా? లేదే!" తడబడ్డాడు

"పైకి కన్పించేదాన్ని కాదంటావేమిటి? అదంతా బెంగేనా?"

"బాగుంది నాకేం? ప్రభాకరం వింటే బాగుండదు ఆపుజెయ్యి" ఖంగారుగా చూచాడు (సశేషం)

వారికి దారి చూపుదాం

మనదేశం కొండల్లో, కోనల్లో, వృక్షాల నీడల్లో నివశించే మన గిరిజనులు ప్రకృతిమాత ముద్దుబిడ్డలు మన స్వాతంత్ర్య జ్ఞానోదయంతోపాటు గిరిజనుల జీవితాల్లో అంధకారం అంతం చేయడానికి, వారి మనుగడలో కొత్త కాంతులను వెదజల్లడానికి అంకురార్పణ జరిగింది

అజ్ఞానానికి మూలమైన నిరక్షరాస్యతను తొలగించి, గిరిజనులను విద్యావంతులను చేసే వుద్దేశ్యంతో ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పారు నేడు గిరిజన ప్రాంతాలలో యిటువంటి పాఠశాలలు **375** పనిచేస్తూ **22 120** మంది విద్యార్థులకు విద్యతోబాటు వసతిని కూడా కల్పిస్తున్నాయి గిరిజన విద్యార్థుల హాస్టళ్ళ సంఖ్య **1974-75** లో వున్న **299** నుండి **1976-77** తో **323** కు పెరిగాయి

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో పరిశ్రమల సర్వతోముఖాభివృద్ధికి అనుగుణంగా అమ్మకం పన్ను, స్టాంపు డ్యూటీ, నీటి తీరువా, వ్యవసాయేతర మదింపు మొదలైనవాటినుండి మినహాయింపులు కలుగజేస్తూ అనేక ప్రోత్సాహక చర్యలు అమలు చేశారు

గిరిజనుల ఆర్థిక అభ్యున్నతికోసం నిరంతరం కృషి చేస్తూ వున్న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక కార్పొరేషన్ **1977** మే మాసాంతం వరకు రు **56-77** లక్షల పెట్టుబడితో **3560** మంది గిరిజనులకు లాభం చేకూర్చే పథకాలను జారీ చేసింది

నేడు గిరిజనులు ఉన్నత లక్ష్యాలవైపు పయనిస్తున్నారు మనం వారికి దారి చూపిద్దాం

డైరెక్టరు,
సమాచార పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాదు.

16/77-78

పక్షులు



మంచు పొగలను, చీకటి తెరలను ఛిన్నా భిన్నం చేస్తూ ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి భోగి మంటలు ఆ మంటలను చూస్తున్నకొద్దీ రాంబాబు హృదయం ఆనందంతో పొంగిపోతోంది

మంట చుట్టూరా కూర్చుని చలి కాచుకుంటున్న ముసలయ్యలూ, ముతకయ్యలతోపాటు రాంబాబు తోటి పిల్లలు కూడా వున్నారు రాంబాబు వాళ్ళందరికీ దూరంగా కూర్చున్నాడు।

పామర్తి రాజేంద్రప్రసాద్

అతనికీ వాళ్ళందరితోపాటు కలిసి, వాళ్ళ సంతోషంలో భాగం పంచుకోవా లనే వుంది—కానీ ఆ పిల్లలు రాంబాబుని తమ జట్టులో కలుపుకోరు। వాళ్ళకీ రాంబాబును తమలో కలుపుకోవాలనే వుంది—కానీ వాళ్ళ పెద్దవాళ్ళు చూడటం జరిగితే వూరుకోరు।

వీపులు పచ్చడి చేస్తారు।

కారణం ఏమిటో ఆ పిల్లలకు కానీ, రాంబాబుకి కానీ తెలీదు

రాంబాబు తెలుసుకుందామని ఇంట్లో వాళ్ళను అడిగితే ఎవరూ నోరు మెదప లేదు ఇంకా అతనిలో కుతూహలం ఎక్కువై—తనతో చనువుగా వుంటూ, తనకన్నా వయసులో పెద్దవాడయిన స్నేహితుడు గోపీని అడిగితే-'త్వరలోనే దానికి సమాధానం చెబుతా'నన్నాడు సందర్భం వచ్చేవరకూ ఆగమన్నాడు

ఆ సందర్భంకోసం రాంబాబు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్నాడు

—ఆ పిల్లల పక్కన వెళ్ళి కూర్చో వాలన్న కోరికను అతికష్టంగా అపు కుంటూ ఆ మంటలలోకే తదేకంగా చూస్తున్నాడు రాంబాబు।

'మళ్ళీ సంవత్సరం వరకూ ఇంతటి మంటలను చూడలే'నవే ఒక రకమయిన దిగులుతో-ఆత్రంగా చూస్తున్నాడు ఆ ఆత్రుతలో కలిగే ఆనందాన్ని అనుభ విస్తున్నాడు।

గణ గణా మండే మంటలను చూడటం రాంబాబుకి ఎంతో యిష్టం।

అగ్గిపుల్లగీస్తే వచ్చేమంటా కాగి తాన్ని కాల్చితే వచ్చేమంటా—రాంబాబు కంటికి ఆనవు।

ఇళ్ళు తగలబడుతున్నపుడు రేగే పెద్ద పెద్ద మంటలను చూడటం రాంబాబుకి ఇష్టం।

పొలాలలో గడ్డి వాములు తగలబడు తుంటే వచ్చే ఎర్రని జ్వాలలను చూడటం రాంబాబుకి మరీ యిష్టం।

—అయా సమయాలలో ఆకాశంలో చుట్టుకునే నల్లని దట్టమయిన పొగలను చూడటం రాంబాబుకి మరీ మరీ యిష్టం।

అందుకే రాంబాబుకి ఎండాకాలం అంటే ఎంతో ప్రీతి ఆ మూడు నెల ల్లోనూ అతని కళ్ళకు కావలసినంత విందు।

ఎక్కడ యిళ్ళు తగలబడుతున్నా— రాంబాబు వెళతాడు చూడటానికి।

ఎక్కడో వూరిబయట గడ్డివాములు భస్మమవుతున్నా—అంతదూరమూ వుత్సా హంగా నడిచి—చూసి వస్తాడు

మామూలుగా యిట్లాంటి దృశ్యాలను పిల్లలకు చూపించకుండా జాగ్రత్త పడు తుంటారు పెద్దవాళ్ళు ఆ సమయంలో వాళ్ళను బయటకు వెళ్ళనివ్వకుండా కట్టు దిట్టం చేస్తూంటారు—కానీ రాంబాబుకి ఆ యిబ్బందిలేదు ఇంట్లో అతనికి సంపూర్ణ స్వాతంత్ర్యం వుంది అతను ఏంచేసినా 'అదే'మని ఎవరూ అడగరు।


"బాబూ"

వెనక్కు తిరిగిచూశాడు రాంబాబు

శివాలయం దగ్గర నిలబడివుంది వాళ్ళ అమ్మ, వంటినిండా ముసుగు కప్పుకొని

లేచాడు రాంబాబు ఆ మంటలను వదలి వెళ్ళటానికి మనసు ఒప్పలేదు





అయినా వాళ్ళ అమ్మ పిలుపును పెడచెవిన పెట్టటం అతనికి యిష్టం వుండదు అందుకే యాంత్రికంగా లేచి నడిచాడు

రాంబాబు తలమీద చేయివేసి, నిమిరి, ఇంటివైపు తిరిగింది అతని తల్లి ఆమె చేయి పట్టుకొని యిబ్బందిగా అనుసరించాడు రాంబాబు

సామాన్యంగా యింటిలో వుండటం అతనికి నచ్చదు అక్కడ మనుషులు వుంటున్నా కానీ ఎప్పుడూ స్మశాన నిశ్శబ్దం రాజ్యం చేస్తూంటుంది। నోరు విప్పి ఎవరూ ఆప్యాయంగా మాట్లాడుకోరు యాంత్రికంగా ఎవరిపనులు వాళ్ల చేసుకుపోతూంటారు రోజు మొత్తంమీద నాలుగయిదు పర్యాయాలకు మించి నోరు మెదపరు అదీ ఎంతో అవసరమయితేనే।

బడిలో కేరింతలు కొడుతూ మాట్లాడే పిల్లలమధ్య మసలటం నేర్చుకున్న రాంబాబుకి-ఇంటి వాతావరణం సరిపడకపోవటానికి కారణం అదే।

ఇంట్లోకి అడుగెట్టాడు రాంబాబు

హాలు గదిలో వేలాడుతున్న బొమ్మలను చూడగానే గుర్తుకువచ్చింది ఆరోజు తన కార్యక్రమం ఏమిటో

ఆ విషయం తలుచుకోగానే అతని శరీరం సంతోషంతో జలదరించింది 'కొత్త అనుభూతిని చవిచూడబోతున్నా' నన్న ఆనందం వుక్కిరి బిక్కిరి చేసింది

గబ గబా పెరట్లోకి వెళ్ళి మొహం కడిగాడు

వాళ్ళమ్మా అక్కయ్యా కలిపి సీకాయ పొడితో తలంటి, వేడినీళ్లు పోస్తూంటే భోగిమంటల ముందు కూర్చున్న అనుభూతి కలిగింది అతనికి।

తలంటు స్నానం పూర్తయేసరికి తెల్లవారిపోయింది

* * *

గోడ గడియారం ఏడు గంటలు కొట్టింది

మధ్య గదిలో కూర్చొని కాఫీ తాగుతున్నాడు రాంబాబు అప్రయత్నంగా అతని కళ్ళు ఎదురుగా గోడకు అమర్చబడిన నిలువెత్తు ఫోటో మీదకు మళ్లాయి

ఆ ఫోటోలో వున్న వ్యక్తి తనకు తండ్రి అని రాంబాబుకి తెలుసు ఆయన చనిపోయాడని కూడా తెలుసు కానీ ఎందుకు? ఎప్పుడు? ఎక్కడ? అనే విషయాలు తెలీవు తెలుసుకోవాలనే ఆరాటం అతనికిలేదు అసలు-ఆయన వుండటం వల్ల లాభం ఏమిటో లేకపోవటంవల్ల నష్టం ఏమిటో కూడా తెలీదు

"ఆయన బ్రతికున్న రోజుల్లో ఎంత గొప్పగా, గౌరవంగా బ్రతికాము" అని వాళ్ళమ్మ అప్పుడప్పుడూ తనలో తాను అనుకోవటంలో అంతరార్థం ఏమిటో రాంబాబుకి అంతుబట్టదు

ఎంతో హుందాగా, గంభీరంగా కనిపించే ఆయన ఆకారాన్ని చూడటం రాంబాబుకి భయం!

అందుకే అక్కడనుంచి కదిలి వాళ్ళ అన్నయ్య గదిలోకి వెళ్ళాడు

తీరికగా బల్లముందు కుర్చీ వేసుకు కూర్చొని తాగుతూ కనిపించాడు ఆయన తాగుతున్నది కాఫీ కాదు—ఆ విషయం మాత్రం తెలుసు రాంబాబుకి! అది తాగుతున్నపుడు అతని ప్రవర్తన ఎట్లా వుంటుందో తెలుసు "హుం ఈవాళ ప్రొద్దునే మొదలెట్టాడు" అనుకుంటూ ఆ గదిలోనుంచి బయటికి వచ్చాడు

వాళ్ళ అక్కయ్య గది ముందుకు వెళ్ళి తలుపు నెట్టాడు లోపలికి వెళ్ళబోతూ ఆగాడు

నిలువెత్తు అద్దంలో నగ్నంగా తన అందాన్ని చూసుకుంటూ-కొత్త చీర కట్టుకుంటోంది, వాళ్ళ అక్కయ్య!

చటుక్కున బయటికి వచ్చాడు ఛళ్ళున తలుపుమూసి వంట గదిలోకి వెళ్ళాడు వాళ్ళమ్మ పక్కన కూర్చొని కాఫీ తాగటం పూర్తిచేశాడు

మరికొద్ది సేపట్లో హాలు గదిలో పుస్తకాలు ముందర వేసుకుని కూర్చున్నాడు చదవటానికి కాదు చదువుతున్నట్లు నటించటానికి! నటిస్తూ-చుట్టూరా గోడలకు వ్రేలాడుతున్న అందమయిన స్త్రీల అర్ధనగ్న చిత్రాలను చూడటానికి!- రాంబాబుకి ఆ చిత్రాలను చూడటమంటే కూడా ఎంతో యిష్టం!

అతని స్నేహితుడు గోపీ యిచ్చే సెక్స్ పుస్తకాలు హాల్లో కూర్చొని చదువుతూ-ఒక్కో రోజు ఒక్కో బొమ్మలో వున్న స్త్రీని తన పక్కన భావించుకోవటం రాంబాబు దినచర్యలో ముఖ్యమయినది!

ఆ బొమ్మల మధ్యన విసిరివేయబడినట్లుండే మరో చిత్రం వుంది దాన్ని చూడటం రాంబాబుకి యిష్టం వుండదు మిగతా వాటితో సంబంధం లేకుండా వుంచే ఆ బొమ్మమీద రాంబాబుకి చెడ్డ

కోపం! దాన్ని కసితీరా చింపి, నిప్పంటించి-ఆ మంటలను చూపి ఆనందించాలని అతను ప్రతిరోజూ అనుకుంటూ వుంటాడు

ఎంతో అందమయిన ఆ బొమ్మల మధ్య ఆ చిత్రం వుండవలసింది కాదని అతని అభిప్రాయం

అందులో—

నీతి నియమాలతో, సంఘంతో, కట్టుబాట్లతో పనిలేని పక్షులు స్వేచ్ఛగా తలా ఒక దిక్కుకు ఎగిరిపోతూంటాయి!

గడియారంలో టైం చూశాడు రాంబాబు

ఎనిమిది గంటలు

ఇంకా పన్నెండు గంటలకు రమ్మని చెప్పాడు గోపీ

ఎప్పుడు రాత్రి అవుతుందా అని కాచుకు కూర్చున్నాడు రాంబాబు

* * *

రాత్రి ఏడు గంటలు

ఇంట్లో రాంబాబు వాళ్ళమ్మ ఒక్కర్తే వుంది

వాళ్ళక్కయ్య సాయంత్రం అయిదింటికే మామూలుగా ముస్తాబై వెళ్ళిపోయింది

ఎక్కడికో అన్నయ్య ఎప్పుడో మధ్యాన్నమే వెళ్ళిపోయాడు

మెల్లగా బయటపడదామా అనిపించింది రాంబాబుకి ఇంకా గంటసేపు ఆగలేక పోయాడు చొక్కా లాగూ వేసుకొని నీటుగా ముస్తాబై సైన్సు పుస్తకంలో దాచుకున్న డబ్బులు తీసి జేబులో పెట్టుకున్నాడు

వాళ్ళమ్మ ఏమీ అనేది కాకపోయినా ఆమె ఎక్కడ చూస్తుందోననే భయంతో పిల్లిలా—తలుపు తీసి బయటకు జారుకున్నాడు

గోపీ వాళ్ళింటికి చేరుకున్నాడు కాసేపటిలో

అతను తయారై రెడీగా వున్నాడు రాంబాబుని చూడగానే బయటకు వచ్చాడు

"డబ్బులు తెచ్చావా?"—అడిగాడు

తల వూపాడు రాంబాబు "తెచ్చాను" అని నోరు విప్పి చెప్పలేక పోయాడు।

ఇద్దరూ నడక ప్రారంభించారు

రాంబాబు కుతూహలపు కోరిక గంతు లేస్తోంది సెక్స్ పుస్తకాలు చదువుతుంటే కలిగే అనుభూతిని మించిన హాయి తను కాసేపటిలో పొందబోతున్నాడని ఆనందిస్తున్నాడు కానీ—చుట్టు ప్రక్కన ఇళ్ళల్లో వాళ్ళు తమను చిన్నచూపు చూడటానికి కారణం ఏమిటని ఎప్పుడో తను అడిగిన సందేహానికి గోపీ ఇప్పుడు సందర్భసహితంగా సమాధానం చెప్పబోతున్నాడని రాంబాబుకి తెలీదు గోపీ చెప్పలేదు ముందుగా చెప్పదలుచుకోలేదు

రాంబాబుకన్నా గోపీ పెద్దవాడు అతనికి పదిహేను సంవత్సరాలు దాటాయి అయినా ఇంకా ఆరవ తరగతిలోనే వున్నాడు రాంబాబు దృష్టిలో అతను తనకు 'గురువు।'

రాంబాబుకి తెలీని ఎన్నో విషయాలు చెబుతూంటాడు గోపీ పన్నెండేళ్ళ వయసులో వున్న రాంబాబులో రేగే సందేహాలను గోపీ తీర్చుతూంటాడు

మిగతా వాళ్ళలా కాకుండా గోపీ రాంబాబుతో కలిసి చనువుగా వుంటాడు అందుకే కొన్ని సందర్భాలలో గోపీ ప్రవర్తన రాంబాబుకి నచ్చకపోయినా తనకున్న ఒక్క మిత్రుడినీ వదలుకోవటం ఇష్టంలేక అతనితో కలిసిపోతూంటాడు।

పెద్దపెద్ద రోడ్లు దాటి వూరి చివరలో వున్న ఒక 'పేట' లోకి వచ్చారు. స్నేహితులిద్దరూ

నాలుగయిదు మలుపులు తిరిగి ఓ వీధిలోకి చేరుకున్నారు

"అదిగో ఆ ఇల్లే వెళ్ళు లోనికి " ఓ ఇంటిని చూపిస్తూ రాంబాబుతో చెప్పాడు గోపీ

రాంబాబుకి ధైర్యం చాలలేదు "నువ్వు కూడా రా" అన్నాడు


"తరువాత వస్తాను ముందు నువ్వు వెళ్ళు ఇద్దరు వుంటారు అక్కడ వాళ్ళలో ఎవరు కావాలో నీ ఇష్టం।"

రాంబాబు రెండడుగులు ముందుకు వేశాడు, వెళదామని

మళ్ళీ నాలుగడుగులు వెనక్కు వేశాడు భయంతో

"ఫరవాలేదు వెళ్ళు" ధైర్యంచెప్పాడు గోపీ

పరుగులాంటి నడక నడిచాడు



రాంబాబు

ఆ ఇంటిముందు ఆగాడు గోపీవైపు చూశాడు ఏం చేయాలో తోచక

తలుపు తట్టమన్నట్లు సైగ చేశాడు గోపి

చెప్పినట్లు చేశాడు రాంబాబు

తలుపులు తెరుచుకున్నాయి

కొద్దిగా తటపటాయించాడు రాంబాబు

"వెనక్కు తిరిగొస్తాడేమో ఖర్మ!" అనుకున్నాడు గోపి కానీ అతననుకున్నట్లు జరగనందుకు సంతోషించాడు

రాంబాబు లోపలకు వెళ్ళగానే తలుపులు మూసుకున్నాయి

గోపీ చిన్నగా నవ్వుకున్నాడు

* * *

విసురుగా బయటికివచ్చాడు రాంబాబు. అతని ముఖం నిండా నీటి బిందువులు నిలిచివున్నాయి

చుట్టూ చూశాడు

ఎక్కడా కనిపించలేదు గోపి.

కోపంతో కంపించిపోయాడు రాంబాబు అతనికి తెలీకుండానే పళ్ళు పటపట లాడాయి ఆ సమయంలో గోపీ అక్కడే వున్నట్లయితే అతన్ని ఏం చేసేవాడో?

పక్కనే వున్న బండరాయిని కాలితో కసిగా తన్నాడు అంతకు మించి ఇంకేమీ చేయలేక అదివెళ్ళి కాలువలో ప్రవాహానికి అడ్డుగా పడ్డది అయినా రాంబాబులో

కోపం తగ్గలేదు

వేగంగా నడక ప్రారంభించాడు

రకరకాల ఆలోచనలతో సతమత మవుతూ నడుస్తున్నాడు వయసుకు మించిన ఆలోచనలు అతని మెదడులో ప్రవేశించాయి ఆ సమయంలో అతని లేత మొహం అమాయకంగా లేదు జీవితాన్ని అంతా కాచి వడబోసి అనుభవ సారాన్ని జీర్ణించుకున్న వేదాంతి గంభీర వదనంలా వుంది

ఇంటికి చేరాడు రాంబాబు

వెళ్ళటంతోనే వాళ్ళ అక్కయ్య గది వైపు చూశాడు వికారంగా చూశాడు

రోజూ అతనికి వాళ్ళ అక్కయ్య దగ్గర పడుకోవటం అలవాటు ప్రతిరాత్రీ ఆమె ఆలస్యంగా ఇంటికి వస్తుందని అతనికి తెలుసు అందుకే తనకు నిద్రరాగానే వెళ్ళి ఆమె గదిలో పడుకుంటాడు అర్థ రాత్రి మెలకువ వచ్చినపుడు చూస్తే తనను చుట్టుకొని నిద్రపోతూ వుంటుంది అక్కయ్య

తమ్ముడిమీద ఆమెకు అంత అభిమానం

కానీ ఇప్పుడు రాంబాబుకి ఆ గదిలో పడుకోవాలంటే అసహ్యం వేసింది

హాల్లో పక్క వేసుకున్నాడు

భోజనంచేయకుండా, బట్టలు మార్చుకోకుండా పక్కమీద వాలిపోయాడు

రాంబాబు రావటం వాళ్ళమ్మ గమనించలేదు గమనించిన తరువాత భోజనానికి లేపితే రాంబాబు పలకలేదు నిద్రపోయాడేమో అనుకుంది

అంతులేని ఆలోచనలతో వేడెక్కిన రాంబాబు మెదడు ఎప్పటికో నిద్రలోకి జారుకుంది!

* * *

నిద్రలో ఏవేవో కలలు

అర్థం పర్థం లేని దృశ్యాలు

ఏవో అరుపులు——

సముద్రాల హోరు ——

పెనుగాలుల బీభత్సం

మంటలు, పొగలు, వాగులు, వరదలు.

ఆ మంటలలో రాంబాబు దూకాడు మాడిపోయాడు వుడికిపోయాడు అయినా ప్రాణం పోలేదట!

వాగులో దూకి కొట్టుకుపోయాడు. ప్రవాహం వుక్కిరి బిక్కిరి చేస్తోంది

వూపిరి ఆడటం లేదు ప్రాణం పోతోంది ప్రాణంపోతోంది ప్రాణం పోతోంది

కెవ్వున అరిచాడు రాంబాబు

కళ్ళు తెరిచి చూశాడు

అతని అరుపుకు ఎవరూ నిద్రలేపలేదు

అందరూ గాఢ నిద్రలో వున్నారు

జరిగినదంతా కల అనుకొని మళ్ళీ పడుకోబోయాడు భయాన్ని ఒక పక్కకు నెట్టి

కానీ ఇంటినిండా పొగలు చుట్టుకోవటం అతని కళ్ళ బడింది పక్కమీదనుంచి లేచి నిలుచున్నాడు కళ్ళు నలుపుకొని చూశాడు త్రుళ్ళిపడ్డాడు

గోడలమీద బొమ్మలు లేవు ఒక్కటి తప్ప

అన్నిటినీ క్రింద కుప్పగా పోసి కాల్చారు ఎవరో నల్లటి మసి రేకులు పోగులుగా పడి వున్నాయి, మధ్య మధ్యన నిప్పురవ్వలతో

పక్కనే కొన్ని పుస్తకాలు—అవీ తగలబడే వున్నాయి కానీ నలిగి పోకుండా వున్నాయి పుస్తకాల్లానే పట్టు కుంటే చితికిపోతాయి వాటిమీద ఏవో బొమ్మలు అస్పష్టంగా కనిపిస్తున్నాయి నాలుగడుగులు ముందుకు వేశాడు రాంబాబు మోకాళ్ళను నేలమీద ఆన్చి. ఆ పోగు ముందు కూర్చొని పరీక్షగా చూశాడు

అవి—గోపీ తనకిచ్చిన పుస్తకాలు!

అతనికేమీ అర్థంకాలేదు ఏం జరిగిందో వూహించలేకపోయాడు తల పైకెత్తి మిగిలిపోయిన ఒక్క బొమ్మనూ చూశాడు

అందులో

నీతి నియమాలతో, సంఘంతో, కట్టు బాట్లతో పనిలేని పక్షులు స్వేచ్ఛగా తలా ఓ దిక్కుకు ఎగిరిపోతున్నాయి!

"రంగ్" మన్న మ్రోత మోగ డంతో వులికి పడ్డాడు రాంబాబు

గోడగడియారం పన్నెండు గంటలు కొడుతోంది

దీర్ఘంగా నిట్టూర్చాడు

ఇంకా ఇంటిని దట్టమయిన పొగలు ఆవరిస్తున్నాయి రాంబాబు కళ్ళల్లోకి ప్రవే శించి మంటలు పెడుతున్నాయి అయో మయంగా వుంది అతనికి, పొగలు ఎక్క ణ్ణుంచి వస్తున్నాయోనని!

అక్కణ్ణుంచి లేచి మధ్య గదిలోకి వెళ్ళాడు వెళ్ళగానే అతనికి తల తిరిగి నంత పని అయింది వాళ్ళ అక్కయ్య గది తలుపు సందులలోనుంచి, తెరిచివున్న కిటికీలో నుంచి పొగలు బయటికి చిమ్ము తున్నాయి

రాంబాబు వళ్ళు జలదరించింది

తలుపుల దగ్గరికి వెళ్ళి 'దబదబా' బాదాడు

తెరుచుకోలేదు

అరిచాడు పెద్దగా

"అక్కా అక్కా " అంటూ

ఆ అరుపుకు వంట గదిలో నిద్ర పోతున్న వాళ్ళమ్మకు మెలకువ వచ్చింది


మత్తులో మునిగివున్న వాళ్ళ అన్న య్యకు ఆ పిలుపు అందలేదు వాళ్ళ క్కయ్య గదితలుపులు తెరుచుకోలేదు

కిటికీ దగ్గరికి వెళ్ళి లోపలకు చూశాడు రాంబాబు

అతని వళ్ళు చల్లబడిపోయింది!

వాళ్ళ అక్కయ్య పరుపు తగలబడి పోతోంది పెద్ద పెద్ద మంటలతో! ఆ మంటలలో నుంచి కొద్ది క్షణాలక్రితమే నల్లగా మాడిపోయి వికృతరూపం దాల్చిన వాళ్ళ అక్కయ్య శరీరం రాంబాబుకి కన్పించలేదు అయినా అతని వూహా పథంలో ఆ రూపం మెదిలింది! అంతే "అక్కా " అంటూ అతను అరిచిన అరుపుకు వాళ్ళ అన్నయ్యకూడా మత్తు వదిలింది!

గది నంతటినీ ఆవరించిన మహా గంభీరమైన ఆ ఎర్రని జ్వాలలు రాంబాబుకి సంతోషాన్ని కలిగించలేదు హద్దూ, అదుపూ లేకుండా పెరిగిన అతని మనసును వశం తప్పించాయి!



అతిథి



ముప్పిడి ప్రభాకరరావు

అందమైన సాయంత్రంవేళ కమ్యూనిటీ హాల్‌మీది రంగురంగుల ఫ్లూట్ బల్బులు నక్షత్రాలను దిగుదుడిపేసేలా మిలమిల్లాడుతున్నాయి నగరంమీద చిక్కబడుతున్న చీకటిని ఎలెక్ట్రిక్ కాంతి చుట్టుపక్కల సందుల్లోకి తరిమేస్తోంది బజారు సందడిలోంచి, వీస్తున్న గాల్లోంచి కమ్యూనిటీ హాల్లోని సన్నాయి పాట ఉండి ఉండి వినిపిస్తోంది

శీనుకు సన్నాయి వినడం చాలా యిష్టం అలా విన్నప్పుడు అతని ప్రాణం లేచొస్తుంది అందుకే అతను గదికి పరుగెత్తి ముఖం, కాళ్ళు వగైరా కడుక్కుని, అందంగా జుట్టు దువ్వుకుని నీటుగా బట్టలు వేసుకుని అరగంటైనా తిరగకముందే కమ్యూనిటీ హాల్‌కి

వచ్చేశాడు

శీను తను వేసుకున్న చొక్కాను మరోసారి పై నుండి కిందవరకు చేత్తో రాసుకున్నాడు అందమైన రంగురంగుల చారల సిల్కు చొక్కా అంది ఆ చొక్కా సోముకంటే అతనికే అందంగా వుంటుం దని తృప్తిగా అనుకున్నాడు సోము కది వాళ్ళనాన్న కుట్టించాడట ఆపై శీను చొక్కా గురించిగాని, నాన్న గురించిగాని అధికంగా ఆలోచించగూడదని మాని వేశాడు

కమ్యూనిటీ హాల్లో డోలూ సన్నాయి తారాస్థాయిలో వినిపిస్తున్నాయి పెళ్ళి వారు పెళ్ళితతంగం పెద్దఎత్తునే చేసారు ఓ 'అబ్బాయి' ఇద్దరు అమ్మాయిలూ కింద నిలబడి వచ్చిన అతిధుల్ని మేడ మీది హాల్లోకి పంపుతున్నారు ఆ యిద్ద రమ్మాయిలూ నవనవలాడుతూ గులాబీల్లా కోమలంగా వున్నారు బెల్‌బాటమ్ మీద షైట్‌షర్టు వేసుకుని దాగున్న ఆరోగ్యం కనిపించేలా అతి మాడరన్‌గా వున్నారు వాళ్ళని ఎవరన్నా అమాంతం ఎత్తుకు పోతే ఆ నేరం అబ్బాయిలది అనడంకన్న అమ్మాయిలది అనడమే సబబు

శీను గేటులో అడుగు పెట్టాడు తెల్లనికాంతి ఆ పరిసరాల్లో పట్టపగలును మరిపింపజేస్తోంది అతను పైకి వెళ్ళ డానికి మెట్లెక్కాడు మెట్లపొడవునా రెండేసి ట్యూబు లైట్లతో గజానికి ఓ ఆర్చి చొప్పున పై వరకు వున్నాయి

శీను మేడమీదికి వచ్చాక, అతనిని లోనికి రమ్మని, వెనుక కుర్చీలు ఖాళీగా వున్నాయనీ పెళ్ళివారి పెద్దల్లుడు చూపిం చాడు

శీను తన చొక్కాని మరోసారి చేత్తో పై నుండి కిందికి రాసుకొన్నాడు అది మృదువుగా చల్లగా తగిలింది చొక్కా అందంగా వుందన్న తృప్తి అతనికి కొండంత బలాన్నిచ్చింది

ఫస్టు ఫ్లోర్ లోని ఆ పెద్ద హాల్లో మెర్క్యూరీ లైట్లు దేదీప్యమానంగా వెల్గు తున్నాయి హాల్లోమధ్య కళ్యాణమండపం ఎత్తుగా రత్నకిరీటంలా ఠీవిగా వుంది దానిమీద వధూవరులు ఎదురెదురుగా కూచున్నారు వాళ్ళిద్దరి మధ్య యింకా తెల్లనితెర అడ్డంవుంది హాల్లో డోలూ సన్నాయి చెవులను గింగిర్లెత్తిస్తున్నాయి అతని గుండెల మీద డోలు పగుల్తున్నట్టు ఓ క్షణం ఊపిరి బిగబట్టి శ్వాస వదిలాడు ఆ తర్వాత నిదానంగా హాల్లోకి నడిచాడు.

శీను ఖాళీవున్న ఓ కుర్చీలో కూచుని పెళ్ళితతంగాలు సావకాశంగా చూస్తు న్నాడు సోము సమయానికి లేకుండా పోయినందుకు వాడిమీద చాలా కోపం వచ్చింది తను వేసుకున్న చొక్కా మరో సారి చూసుకున్నాడు సోమువుంటే ఆ చొక్కా తనని వేసుకోనిచ్చేవాడా అన్న ఆలోచన వచ్చింది వాడు లేకపోయినా వాడి పెట్టి వెతికేసి అడక్కుండానే వాడి చొక్కా యిలా వేసుకోవడం ఏదో దొంగ తనం చేసినంత సిగ్గేసింది కాని అవసరం. పెళ్ళికి వెళ్ళాలి కనుక తప్పింది కాదు.

పెళ్ళిని చూస్తుంటే అతనికి మనసు పరిపరి విధాలపోయింది రెండేళ్ళ క్రితం వరకు శీనుకు పెళ్ళంటే ఏమిటో సరిగా తెలీదు మరీ చిన్నప్పుడనుకుంటాను,

ఓసారి వాళ్ళ మేనత్త మా అమ్మాయిని చేసుకుంటావురా అని వేళాకోళంగా అంటే చేసుకోను—సీతక్కను చేసుకుంటాను అన్నాడు అందుకు వాళ్ళ మేనత్త ఛీ! తప్పురా—అక్కను చేసుకుంటాను అనకూడదని చిన్నగా గసురుకుంది అందుకు ఏడుపొచ్చినంత పనై సీతక్కంటే నాకెంతో యిష్టం మంచిది తెల్లగా అందంగా వుంటుంది—అనుకున్నాడు కానీ అవన్నీ యిప్పుడు గుర్తొస్తేమాత్రం తను సగం బిక్కచచ్చిపోతున్నాడు

శీను మునుపటిలా యిప్పుడు అమాయకుడేమీ కాదు సోమువల్లా, వాడిచ్చిన సెక్సుపత్రికలవల్లా జీవితం ఏమిటో కొంత వరకు తెలిసింది ఇప్పుడు ఆడపిల్లల్తో మాటాడ్డం చెడ్డసిగ్గుగా వుంటోంది అతనిలో మొగ్గలా దాగున్న యవ్వనం ప్రతి అమ్మాయి చూపుకీ పులకించి రేకులు విప్పారుతోంది ప్రస్తుతం శీను చూపులు అందమైన అమ్మాయిలను వెతుకుతున్నాయి

పురోహితుడొచ్చి మంగళసూత్రంతో పాటు గుప్పిట్లో బిగించిన అక్షింతలు తలా కాసిన్ని యిచ్చాడు అవెక్కడ తన కివ్వకుండా వెళ్ళిపోతాడోనని శీను ముందే చెయ్యిచాచి వాటిని అందుకున్నాడు

ముహూర్తం వేళకి బాజాలు మోగాయి. ఆ హాల్లో రీసౌండుకు ఆ బాజాలు ఉరుములు ఉరిమినట్టూ, పిడుగులు పడ్డట్టూ హోరెత్తాయి అందరితోపాటు శీనుకూడ వధూవరుల మీదికి అక్షింతలు విసిరాడు.

బాజాలు ఆగాయి పిడుగుల వర్షం అనంతరం నెలకొన్న ప్రశాంతతలా హాల్లో వాతావరణం విశ్శబ్దమయింది ఎవరన్నా తుమ్మితే అశుభమని, అలాంటివి వినిపించకుండా ఆ హోరులో కలిసిపోవడానికే బాజాలిలా వాయిస్తారని తన్నెప్పుడో విన్న సంగతి గుర్తొచ్చింది

శీను హాలంతా పరికించి చూసాడు సుమారురెండువందలమందిలో తానొకడు పెళ్ళిమండపం మీద మంత్రోచ్ఛారణతో పాటు కావలసిన తతంగాలన్నీ జరుగుతున్నాయి

సూత్రధారణ జరిగింది

అమ్మాయి తండ్రి హడావుడిగా వున్నాడు ఓ పక్కనుండి పెళ్ళికొడుకు తరపున, మరోపక్కనుండి పెళ్ళికూతురు తరపునా మిఠాయి పొట్లాలు అందుతున్నాయి


శీను రెంటినీ అందుకున్నాడు

మైక్‌లోంచి వెస్టర్న్ మ్యూజిక్ ఉల్లాసంగా వినిపిస్తోంది

పెళ్ళికూతురు తండ్రి ముందుకు వచ్చి పక్కహాల్లో డిన్నర్ ఏర్పాట్లు జరిగాయనీ, వచ్చిన వారు భోజనానికి వెంటనే లేవవలసిందనీ కోరాడు

శీను లేచి సోము వచ్చేదేమోనని హాలంతా కలయచూసాడు సోము వచ్చిన జాడలేదు పక్కనేవున్న పెళ్ళివారి విడిదికేసి వెళ్ళి కాసేపు ఆ గదుల్లోని జనాన్ని చూసాడు ఆ తర్వాత ఆలస్యమౌతుందని డిన్నర్‌కోసం పక్కహాలుకు తిరిగి వచ్చాడు

హాల్లో డిన్నర్ ఏర్పాట్లన్నీ పెద్ద



ఎత్తున జరిగాయి తెల్లని టేబుల్‌క్లాత్‌లు పరిచిన బల్లలు బారులు తీర్చివున్నాయి వాటిమీద నిగనిగలాడే గాజు సామగ్రి అందంగా అమర్చివుంది వాటి పక్కనే కంచాల్లో స్పూనులున్నాయి తెల్లని యూనిఫారమ్ మీద ఎర్రని బార్డరున్న డ్రస్సుల్లో గజానికొక్క సర్వరున్నాడు వాళ్ళంతా వడ్డన చేయడానికి రెడీగా ఆర్డరు కోసం చూస్తున్నారు

అవతలి పెళ్ళివారు బొంబాయి నగరానికి చెందినవారట వెస్టర్న్ కల్చర్‌కి అలవాటు పడ్డవారని ఎరిగిన మీదట డబ్బు ఖర్చయినా మాట మాత్రం రాకూడదని డిన్నర్ ఏర్పాట్లన్నీ ఓ పెద్ద హోటల్‌కి కంట్రాక్టు యిచ్చేశారు వాళ్ళు యిచ్చిన ఐటెమ్స్ ప్రకారం ఒక్కొక్క భోజనానికి పన్నెండు రూపాయలు ఎస్టిమేట్ అయ్యింది అలా రెండువందల మందికి డిన్నర్ యేర్పాటు చేశారు ఇక పెళ్ళి జరిపించడానికి, అనంతరం భోజన ఏర్పాట్లకీ కమ్యూనిటీ హాలొకటి బుక్ చేసారు కమ్యూనిటీ హాల్ మెయిన్ బజారుకు మరీ దగ్గర కావడంచేత బయటి వాళ్లు తిండికోసం లోనికి వచ్చే ప్రమాదం వుందని, అలా రాకుండా చూడ్డానికి గుమ్మంవద్ద మరో యిద్దర్ని వుంచారు

హాల్లోని డిన్నర్ ఏర్పాట్లను చూసాక శీను ప్రాణం లేచొచ్చింది పెళ్ళిభోజనం తినాలనే ఆత్రుత మరీ ఎక్కువయింది. ఇంతకుముందు కంటే ఆకలి మరీ ఎక్కువయినట్టు అనిపించింది అందుకని గుమ్మంవద్ద నిలుచుని లోనికి వెళ్తున్న నలుగురిలో ఒకడిగా తనూకలిపిపోయాడు

శీను లోనికి వెళ్ళేముందు గుండె కాస్త దడదడలాడింది అతను భయపడుతున్నట్టే అతనిని గుమ్మంవద్ద ఆపేశారు ఆపేసి ఎవరి తాలూకు? ఎవరు పిలిస్తే వచ్చావని అడిగారు

శీను ఏదో సమాధానం చెప్పడానికే ప్రయత్నించాడు గాని నోరు పెగల్లేదు

అతను తిండికోసమే వచ్చాడన్నది నిర్ధారణయ్యింది ఇంతకు ముందు కూడ యిలానే ఇద్దరు ముగ్గురు దొంగతనంగా రావడం జరిగింది వాళ్ళని బెదిరించి పంపించి వేశారు ఈసారి శీను రావడంతో, పదేపదే యిలాంటి వాళ్ళు రావడం చిరాకనిపించి గట్టిగా బుద్ధి చెప్పాలని అక్కడే నిలబెట్టేశారు పెళ్ళివారి పెద్దబ్బాయి కూడ అదే సమయానికి అక్కడికి రావడం జరిగింది అతను రావడంతోనే వీణ్ణి మొదట్నించీ కనిపెడుతున్నాను అన్నాడు విడిది గదులకేసి వెళ్ళి పొంచి పొంచి చూస్తున్నాడు—వీడు అక్కడికి వెళ్ళవలసిన అవసరమేముంది అన్నాడు ఆ తర్వాత శీనుని అటు వెళ్ళవలసిన అవసరం ఏమిటని రొక్కించి అడిగాడు

శీనుకు నోరు పెగల్లేదు

అతను మరల మరల అదే ప్రశ్న వేశాడు ఆ తర్వాత వీడు దొంగ-ఏదైన దొరికితే పట్టుకు పోదానికే యిటువచ్చాడు, వీణ్ణి అంత తేలిగ్గా వదలకూడదు అంటూ అతను పారిపోకుండా అతని చొక్కా కాలరును వదేసి పట్టుకున్నాడు చొక్కా పట్టును విడిపించుకోడానికి శీను ప్రయత్నించాడు గాని అది మరీ బలంగా వుండడం చేత లాభం లేకపోయింది

శీను విదిలించుకోవడంతో అతను ఛెళ్ళున రెండు చెంపదెబ్బలు వేసి పక్కనే వున్న గదిలోకి లాక్కుపోయాడు అతని వెనకాతలే మరో యిద్దరు లోనికి వెళ్ళి తలుపు గడియ వేసేశారు

శీనుని గదిలోకి లాక్కుపోయేముందు, గుమ్మంవద్ద చాలా పెనుగులాడేడు గాని అదంతా వృధా ప్రయాసే అయ్యింది అతన్ని లోనికి తీసుకు వెళ్ళిన తర్వాత రివాజుగా అందరూ కలిపి తన్నవలసిన నాల్గూ తన్నేసి ఆ తర్వాత ఎందుకు వచ్చావో నిజం చెప్పు అని అడిగారు

శీను అవమానంచేత బాధచేత అలాగె గొంతులో అడ్డంపడ్డ ఉండను మింగలేక అచేతనంగా నిలుచుండిపోయాడు అలా నిలుచుండిపోయిన శీనును గోడకేసి అదిమి పట్టి దొంగతనానికి వచ్చింది నీవు ఒక్కడివేనా? లేక బేచ్చీ వుందా అని అడిగారు ఆ తర్వాత మీ బేచ్చీ వాళ్ళంతా కిందగేటు వద్దుండి నిన్ను పంపించారు కదా అని అడిగారు

శీనుకు గొంతులో బాధ మింగడక ఎక్కిళ్ళు తప్ప మాటలు రాలేదు

నిజం చెప్పకపోతే పోలీసు రిపోర్టిస్తామన్నారు

శీనుకు భయం వేసింది

అతను నిజం చెప్పడంలేదని, వాళ్ళ బేచ్చీవాళ్ళు ఎక్కడుందీ చెప్పడంలేదనీ మరల కొట్టారు

శీను, తను దొంగను కాననీ, భోజనం కోసం వచ్చాననీ వస్తున్న ఎక్కిళ్ళ మధ్య కాసేపటికి అన్నాడు

దొంగ అవునో కాదో పోలీసువాళ్ళే తెలుసుకుంటారు—మీ యిల్లెక్కడో ఎవరబ్బాయివో నీ అడ్రస్ ఏమిటో చెప్పమన్నారు

శీను సమాధానం చెప్పలేదు

సమాధానం చెప్పనందుకు కొట్టారు

శీను మొండికేశాడు అతను చచ్చినా

సమాధానం చెప్పకూడ దనుకున్నాడు చెప్పలేదు ఒకవేళ సమాధానమే చెప్ప వలసి వస్తే తానొక ఆర్ఫన్ కుర్రాణ్ణనీ, దగ్గర్లోనే వున్న ఆర్ఫనేజ్‌లో వుంటున్నా నని చెప్పాలి

శీనులో అనేకమైన ఆందోళనలు చెల రేగాయి అతనేగాని తన అడ్రస్ తప్పని సరిగా యివ్వవలసివస్తే, ఆ అడ్రస్ ప్రకారం వాళ్ళు హాస్టల్‌కు రిపోర్టు యిస్తే, తను చేసిన పొరబాటుకు వాళ్ళు ఆర్ఫనేజ్ నుండి డిస్మిస్ చేసి బయటకు పంపించి వేస్తే నిరాధారమైన తన జీవితానికి ఏమిటి గత్యంతరం అనుకున్నాడు అతను ముందు ముందు ఏమి జరగబోతుందో ఆలోచించలేక పూర్తిగా భయపడి పోయాడు అందుకే మౌనంగా అన్నీ భరించాడు దెబ్బల్నీ—అవమానాన్నీ

అక్కడ జరుగుతున్న విషయమేమిటో తెలియక బయటనుండి పెళ్ళికూతురు తండ్రి హడావుడిగా పరుగెత్తుకొచ్చి తలుపు తెరిపించాడు అతను పెద్దల్లుడు చెప్పింది విని పోనీలే వెధవని వొదిలెయ్యండి అనేసి తిరిగి బయటకు వచ్చేశాడు గది బయట వింతగా చూస్తున్నవారితో లోపల పెద్ద విశేషమేమీ లేదనీ, ఎవరో రికామీ కుర్రాడు భోజనానికని దొంగతనంగా వస్తే బెదిరిస్తున్నారనీ, అలా బెదిరించకపోతే యీ నడి బజార్లో యిలాంటివాళ్ళని ఆపడం



కష్టమనీ చెప్పి వాళ్ళందరినీ భోజనాలకి వెళ్ళవలసిందిగా మరొకసారి మర్యాదగా కోరాడు ఆ తర్వాత పెద్దల్లుణ్ణి బయటకు పిలిచి అతిథులకు ఏదైన లోటు వస్తుం దేమో అలాంటిది రాకుండా భోజనాల వద్దుండి అన్నీ చూసుకోమని హెచ్చరించి వియ్యాల వారి విడిదికేసి నడిచాడు

శీను గదిలోంచి బయటకు వచ్చేశాడు బయట హాల్లో పట్టపగల్లా మెర్క్యురీ లైట్లు వెల్గుతున్నాయి ఒకళ్ళిద్దరు తప్పించి హాల్లో యింకెవ్వరూ లేరు అందులో అతిథులకోసం వేసిన కుర్చీలు శోభనం రాత్రి రాలిన పూరేకుల్లా హాలంతా చెల్లా చెదురుగా వున్నాయి

శీను ఎలాగో వాటిని తప్పించుకుంటూ నడిచాడు మెట్లదగ్గరికి వచ్చాడు ఆర్చిలా పై నుండి కింది వరకు వెలుగుతున్న ట్యూబులైట్ల కిందినించి ఒక్కొక్క మెట్టే కిందికి దిగాడు కిందికి దిగాక కాంపౌండు గేటువరకూ నడిచాడు

శీను గేటు దాటేముందు చొక్కానొక సారి చేత్తో పై నుండి కిందివరకు తడుము కున్నాడు అది సోము చొక్కా అతన్ని అడగకుండా వేసుకున్న చొక్కా అది ప్పుడు చేతికి మృదువుగాను చల్లగాను తగల్లేదు మధ్యలో ఎక్కడో దారపుపోగు అడ్డొచ్చి అతని చేతి వేలు చొక్కాలో ఇరుక్కుపోయింది

శీను చొక్కాను చూసుకున్నాడు. చినిగిపోయింది బొత్తాలు తెగి వూడి పోయాయి ఎటునుంచో వీచిన చెదురు గాలికి చొక్కా ఎగిరి ఆ చినుగులోంచి బొడ్డు చుట్టూ సోతుకు పోయిన అతని పొట్ట బయటకు కనిపిస్తోంది


గొప్ప సొసైటీవాళ్ళ ఆడంబరానికీ, అంతస్తుకీ ప్రతినిధి అయిన ఆ రంగు రంగుల చొక్కా చినిగి పేగు ప్రేవులను చూపిస్తోంది

శీను అటుకేసి చూడకూడదు అను కుంటూనే వెనక్కి తిరిగాడు అతని కళ్ళల్లో పంప సీటిపోటకి రంగురంగుల బల్బుల కాంతీ ట్యూబులైట్ల కాంతీ నెమ్మది నెమ్మదిగా ఒలుక్కుపోయింది ఆ తర్వాత ఆ వెలుతురు అతని కళ్ళల్లో చక్రాల్లా తిరిగి అందులోంచి సూదుల్లా కిరణాలులేచి పొడవై, చిన్నవై, చక్రాలు చక్రాల్లా గిరగిరా తిరిగి ఒక్కసారి ఆగి కమ్యూనిటీ హాలంతా షేక్ అయినట్టయ్యి తలక్రిందులై మీదకి లేచి చీకటై-చివరకు రెండు నీటి బిందువులు కిందికి రాలి కమ్యూనిటీ హాలు యథావిధిగా కనిపిం చింది

గేటు దాటిన శీనుకు ఎటు వెళ్లాలన్నది కొంతసేపటివరకు తెలీలేదు □□

నా మాటే నెగ్గింది

స్వామి చిత్రానంద



"లక్ష్మీ! లక్ష్మీ!" తలుపు తట్టాను

జవాబులేదు మళ్ళీ పిలిచాను అసలు చలనమేలేదు నిద్రపోతోందనుకుంటాను నిద్రపోకేంజేస్తుంది? ఎంతసేపని మేలుకొంటుంది? అడ్డగాడిదలాగా వూరంతాతిరిగి అర్ధరాత్రివేళ యింటికొచ్చే మొగుడికి అది గనక తలుపుతీస్తోంది మరో ఆడదయితే అరుగే శరణ్యం తిరిగి మరింత గట్టిగా పెలుస్తూ, గొళ్ళెంకూడా చప్పుడు చేశాను ఈసారి "ఊఁ" అని మాత్రం అంది అంతే—నెమ్మదిగా శుషుప్తావస్థ నుండి, జాగ్రదవస్థకు వచ్చేస్తుంది కదా అని మళ్ళీ ఏం గొడవ చెయ్యలేదు

మరి కాసేపటికి తలుపుతీసి, తిరిగివెళ్ళి తన పక్కమీద పడుకుంది రోజులాగే నేనుమాత్రం నెమ్మదిగా బట్టలుమార్చుకుని బాత్ రూంలోకి వెళ్ళి, స్నానంచేసి వచ్చి, తల దువ్వుకుంటూ అన్నం పెట్టమన్నాను

"కూర, నెయ్యి, చారు, మజ్జిగ, అన్నం అన్నీ కంచం దగ్గరే మూతపెట్టా జాగర్తగా మూత తీసుకుని, తినేసి రండి" అంది


"కాదు, నువ్వే పెట్టాలి—భోజ్యేషు మాతా!" అన్నారు

"శయనేషురంభా" అనికూడా అన్నారు

"చప్పున తినిరండి"

"సరే" అని సనుక్కుంటూ వంటింట్లోకి వెళ్ళాను అన్నం తింటుంటేనే, మొదలెట్టింది కాళ్ళు నెప్పులంటూ, పీక్కుతినేస్తున్నాయంటూ వెంటనే రమ్మని హుకుం జారీచేసింది కూడా గబగబా నాలుగు మెతుకులు నాలిక్కి రాసుకుని హాజరయ్యాను

జ్యోతి కథకార్టూన్ నామాటే నెగ్గింది



"ఏవిటి లక్ష్మి! ఏవిటసలు సంగతి?"

"సంగతేవిటి! నా మొహం—కాళ్ళు ౦క్కుతినేస్తుంటే—"

"సాయంత్రం అలా ఎక్కడేనా తిరి ౌొచ్చావా?"

"అబ్బే! అలా కూరలకోసం వెళ్ళా ౦ంతే ఏమిటో ఇవాళ విపరీతంగా పీకే స్తున్నాయండి"

"ఆ మనకేదో రోగం రోజూ రాత్రికి ావాలిగా-రివాజు ప్రకారం ఈవేళ త్రిప్పు ౦హుశా ఈ నెప్పులకి వచ్చివుంటుంది"

"పోదురూ-మీ వేళాకోళం మీరూను వేళాపాళాలేదు"

"నిన్న తలనొప్పి వచ్చిందా? మొన్న కళ్ళుతిరిగాయా? అటుమొన్న కడుపులో పోటా?"

"భస్తుంటే సంధ్యమంత్రమట! మీరెళ్లి పడుకోండి నన్ను చంపక!"

"నే మాట్లాడక పడుకుంటే, నిన్ను చూసే దిక్కు?"

"ఇప్పుడు మహా చూసేస్తున్నట్టు?"

"అదేంమాట? ఏం కావాలో చెప్పు—రెక్కలు కట్టుకు, అమాంతం చేసేస్తానో లేదో!"


"అయితే అవతలవాటా వాళ్ళింటికెళ్ళి కాస్త పంచదార అడిగితెండి, పానకం చేసుకుని తాగితే, వేడినయితే తగ్గుతుంది"

"వాళ్ళంతా నిద్రపోతూంటే, యిప్పు డేవిటి? రేపు చూద్దాం—"

"రేపుకూడా రావాలనా మీ కోరిక? వెళ్ళితెద్దురూ? చంపక, ప్రతీదానికియింతే కాదనకుండా చెయ్యరు కదమ్మ యెదీను? బ్రాహ్మడూ పెళ్ళాం సామెత"

"జందెం అంటే తీసేశాంగాని—అసలు మనం బ్రాహ్మలమేగా?"

"ఏవిటమ్మా-లక్ష్మి?" అంది పక్క



వాటాలో ఆవిడ.

"ఏం లేదండి. కాళ్ళు పీక్కుపోతున్నాయి వేడిచేసి. మిమ్మల్ని కాస్త పంచదార అడిగి తెమ్మంటే. రేపు అడుగుతానంటున్నారు."

"దీనికేం భాగ్యం అమ్మా? ఇంద తీపికెళ్ళండి" అని ఇచ్చింది.

"నీళ్ళ గ్లాసునిండా పోశారు సుమండీ సగానికి చాలు" అని డైరెక్షన్.

పానకం చేసి యిచ్చాను. తాగింది. కాని, ఏం తగ్గలేదు. బాధ మాత్రం బాధ లాగే వుంది. బాధ పైకి వినబడుతోంది కూడా.

"ఇది వేడివల్ల కానేకాదండి." అని మా ఆవిడ తీర్మానం చేసేసింది.

"మరి, జబ్బువల్లా? ఆవకాయ అన్నం తింటే—?"

"నజ్జూలేదు-గిజ్జూలేదు.ఇది...ఇది..."

"ఇది?"

కాస్సేపు ఆలోచించింది.

"ఇది దిష్టిదోషమేనండి. సాయంత్రం దాసీదానితో వెళ్తుంటే. వాళ్ళ సుందరమ్మగారు చూసి—

"ఎక్కడికమ్మ నడిచివెళ్తున్నావు? ఆయనలేరూ-కూడా దాసీదాన్ని తీసుకు వెళ్తున్నారు?" అంది ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఆవిడదృష్టి కాళ్ళమీదే పడింది. అందుకే కాళ్లు యింతగా పీకేస్తున్నాయి. కాస్తంత ఆ నారింజ చెట్టు దగ్గిరకెళ్ళి మూడు రాళ్ళుతెచ్చి. దిష్టితీసి. నీళ్ళ బకెట్‌లో వెయ్యండి. అవి కరిగేసరికి. తగ్గిపోతుంది ఊ-వెళ్ళండి."

"దిష్టీలేదు-గిష్టీలేదు. నన్ను రోజుకి తొంభై మంది చూస్తారు. తొమ్మిది వందల

ప్రశ్నలు వేస్తారు. నాకు తగద్దేం దిష్టి?"

"ఇది నా ఖర్మ సరా! వెళ్ళండి. నా మాట నమ్మండి. దిష్టితీస్తే, చేత్తో తీసినట్టు తగ్గిపోతుంది. వెళ్ళండి."

"మంత్రాలకు చింతకాయలు రాల్తాయా?"

"రాల్తాయి-వెళ్ళరూ—"

ఇహ తప్పదురా అని మూడు బెడ్డలు తెచ్చాను.

"మరి, నాకు దిష్టిమంత్రం రాదే?"

"మరేం ఫర్వాలేదు. మీకు పరిషం పట్టడమే రాదాయె-యిదెలా వస్తుంది? మూడుసార్లు మోకాళ్ళ దగ్గర్నించి, పాదాలదాకా తిప్పి, నాలుగోసారి తల నుంచి, పాదాలదాకా తిప్పి, బకెట్‌లో వెయ్యండి-అదే తగ్గిపోతుంది."

"సరే" అని అలా నాలుగుసార్లు తిప్పి, బెడ్డలు తీసుకెళ్ళి, లోపలపడేసి, వచ్చి గడియారంకేసి చూస్తున్నా-ఎంతసేపటికి తగ్గుతుందా అని-ఎంతసేపయినా బాధ మాత్రం తగ్గలేదు.

"ఎలావుంది?" అని అడిగాను.

"అప్పుడేనా? కాస్సేపు ఆగండి, అదే తగ్గుతుంది."

కాస్సేపు అయింతర్వాత కూడా అలాగేవుంది.

"కాస్త కాళ్ళుపట్టండి—చప్పున తగ్గిపోతుంది" అని కోరింది.

మూడోవాళ్ళు ఎవరూ చూడ్డంలేదనీ, రాత్రికదా అనీ, అందులోనూ మన సొంత పెళ్ళాంకదా అనీ కాళ్ళు పట్టాను పదినిమిషాలు.

"ఎలావుంది ఇప్పుడు?" అని అడిగాను.

"మరి కాస్సేపుపట్టండి-తగ్గిపోతుంది."

మరి కాస్సేపయిన తర్వాత—

"చాల్లెండి-పడుకోండి. అదే తగ్గిపోతుంది."

"అదేంమాట? నీకు పూర్తిగా తగ్గేదాకా, మనకి నిద్రపట్టదు" అని ఇంకా పట్టుతూనేవున్నా.

"తగ్గిందిలెండి. పోయి పడుకోండి" అని లోపలకు వెళ్ళింది.

"చూశారా! నే చెప్పలేదూ? రాళ్ళన్నీ కరిగిపోయాయి. నెప్పి కూడా తగ్గిపోయింది."


"ఆ ...మంత్రాలకు చింతకాయలు రాలేయా?" అని నేను లోపల దాచిన మూడు మట్టి బెడ్డలు తీసి చూపించాను.

శ్రీమతి నిర్ఘాంతపోయింది. తల వంచుకుంది సిగ్గుతో.

"ఛీ! మీరెప్పుడూ ఇంతే" అంటూ తనేదో అపజయం పొందినట్టు భారంతో వెళ్ళి, మంచంమీద పడుకుంది.

నేను మాత్రం విజయం సాధించిన వీరుడిలా—

"నామాటే నెగ్గింది" అంటూ శ్రీమతి దగ్గరకు వెళ్ళాను. □□





నల్లకళ్ళజోడు

ఈవూరి రోడ్లమీద—మీరు గమనించారో లేదో—చంటి, నేనూ బుజం బుజం రాసుకు తిరుగుతూంటాం. ఎక్కడ చూసినా జంటగా కనబడతాం. సాధారణంగా వాడెప్పుడూ నా కౌగిట్లోనే వుంటాడు. అంటే—వాణ్ని పక్కనించి కౌగలించుకున్నట్టు చుట్టూ చెయివేసి—వాడి కుడిబుజం మీద నా చూపుడువేలు రెడీగా వుంచి నడుస్తాను.

ఆ చూపుడువేలు....చంటికోసం! అది కంట్రోలింగ్ నాబ్‌లా పనిచేస్తుంది.

ఎందుకంటే చంటికో అనారోగ్యకరమైన అలవాటుంది. ఆడపిల్లల్ని చూడగానే తెగినచోట రక్తంలా చివ్వుమంటాడు. ఒప్పుకుంటా! చెడులక్షణం అది. ఈ బలహీనత తప్పిస్తే వాడిలో కొన్ని సుగుణాలుండబట్టే వాణ్ని వదల్లేకపోతున్నాను.

అందమక్కర్లేదు, ఆడపిల్ల కనిపించిందీ అంటే వాడి ఒడ్డూపొడుగుల్లో హఠాత్పరిణామం కనిపిస్తుంది. ఎలా చూస్తాడో చేస్తాడో వూహించలేం.

గుత్తుల భాస్కరరావు

అందుకే అంకుశంలాంటి నా చూపుడు వేలు బలంగా బుజాన్ని పొడిచి వాస్తవం. ఒళ్ళు గుర్తుచేస్తుంటాను పెరుగుతున్న బుడగలో గాలితీసేసి రప్పున పేలకుండా జాగ్రత్త పడుతుంటాను

లేకపోతే చంటి చర్మం, వాడి సావాసదోషానికి నా చర్మం — ఊళ్ళో వాళ్ళ పాటికి ఒలిపించి కిర్రుచెప్పులు కుట్టించుకొనేవాళ్ళు

చంటికి ఈ వూళ్ళో ఏ వీధిలో, ఏ డోర్‌నంబర్లో ఏ ఆడపిల్ల వుందీ, ఎప్పుడు పుట్టిందీ, ఎలా పెరిగిందీ, ఏం చదువుకుందీ, హృదయం ఖాళీగా వుందీ, లేందీ, ఆమెమీద ఎవరెవరు ఆశలు పెట్టుకుందీ అంతా కరతలామలకం వెనకనించీ కూడా చెప్పగలిగే ఎక్కాల్లా సులభంగా చెప్పగలడు—నిద్రలోనైనా

వాడు ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఈవూరి గరల్స్, వాడి హృదయం పర్వతమంత తేనెతుట్ట దాన్లో మల్టీమిలియన్ అరలున్నాయి ఒకో అరకి ఒకరు చొప్పున ఎందరో అమ్మాయిలు ఎందరున్నా నిత్యం మరొకరికి చోటు పుష్పక విమానంలా

అమ్మాయి వోణీ కట్టింది లగాయతు పరిశోధన ప్రారంభించి పరిశీలించి వెంటాడి వేధించి విసిగిపోయి ఆ పిల్ల పెళ్ళితో వాడి అన్వేషణ పూర్తవుతుంది పెళ్ళి అయిన తక్షణం — ఒక్క క్షణం మాత్రం మౌనం పాటించి వెంటనే కోలుకుని ఆ పిల్లని తన మనో వీధిలోంచి బరబర ఈడ్చి నెట్టేస్తాడు పరిశీలకులు 'అదో మంచి లక్షణం సుమా' అని వ్యాఖ్యానిస్తారు

చంటికి తెగని క్రాస్వర్డ్ పజిల్లా ఒక కొత్త యువతి తగిలింది ఈ మధ్యే ఈ వూరొచ్చింది

వయసు ఇరవై మించదు

పేరు తెలియదు

నిజమే అందంగా వుంటుంది

మొదట వాడు ఆమెని చూడగానే నా కౌగిలికి యిరుకై పోయాడు నాచెయ్యి విడిపించుకుని ఫ్రీగా కదిలి ఒళ్ళు విరుచుకుని ఆమెని గుచ్చిగుచ్చి చూడసాగాడు

"కొత్తగా వచ్చింది కాబోలు" అప్రయత్నంగా అనేశాడు

ఎదుటి అమ్మాయి అందం అంచనా కట్టాలంటే చంటి కళ్ళు చదవగలిగితే చాలు చాలా సులభం

వాడి అతిశయానికి ఆశ్చర్యపడి నేనామెని స్పష్టంగా చూడాల్సి వచ్చింది

బస్టాప్‌లో బస కోసం నిరీక్షిస్తుంది

మహా గ్రంథానికి కవర్‌పేజీలా నుదురు


కవర్‌పేజీ మీద చిత్రంలా నుదుట తిలకం

పంచదార చిలకముక్కు

ఆకర్షణ కోసం కాపింత బరువుకోసం కొట్టువాడు తడిపిన టొమాటోల్లా సహజంగా పెదాల రంగు

'ఎందుకొచ్చిన గొడవరా బాబూ' అని మూతి ముడుచుకోకుండా కామన్‌గా కట్టెదుట ప్రపంచంతో సామరస్యమైన ఫొత్తులాంటి మందహాసపు ముద్ర మొహం మీద

మొహానికి మాచ్ అవుతూ చక్కని



శరీరం

మించి—మంచి ఛాయ

మరి కళ్ళు?

అక్కడే పుల్‌స్టాప్ చంటి కూడా కళ్ళవంక ప్రశ్నార్థకంగా చూసాడు

కలువలంత కళ్ళకి చెరువులంత అద్దాలు! న ల్ల ద్దా లు 'కలువలంత' అనేది ఊహ కళ్ళు కనబడందే విశాలమైన పచ్చటి మైదానం లో చొరనీకుండా చుట్టూ ముళ్ళకంచెలా— కళ్ళని పూర్తిగా కప్పేస్తూ నల్లద్దాలు

"కళ్ళేమిటి? ఆ చూపులేమిటి? చూపులెటు? పాలసీ ఏమిటి ఆమె విదేశాంగ విధానం ఏమిటి (చంటికోడ్) ఏమీ తెలీనివ్వకుండా కళ్ళజోడు" చంటి గొణిగాడు

"తెలివైన ఆడపిల్ల" అన్నాను

"దారుణం కళ్ళజోడు పెడితే వివరాలు ఎలా తెలుస్తాయి"

"ఎందుకు తెలియాలి?"

"వ్యక్తిత్వం కొలవద్దా? సంస్కారం అంచనా కట్టవద్దా?"

"ఆ అమ్మాయి వ్యక్తిత్వంతో నీకు పనేవిటోయ్? పుల్లాయ్ "

"అలా అనకు బాబాయ్ ఏ అమ్మాయైనా అర్థం కాకపోతే నాకు తిండి సయించదు నిద్రపట్టదు"

"ఎవరూ నీకాలు చెయి మీద కత్తి కట్టలేదు లేకపోతే తిండి నిద్ర అలా వుంచి మందులే ఎక్కి వుండేవి "

ఎదురుచూస్తున్న బస్సు రావడంతో ఆమె ఎక్కిన తక్షణం అది తుర్రుమనడంతో కళ్ళజోడమ్మాయి అదృశ్యమయింది

అసంతృప్తితో చంటి తిరిగి నాకౌగిలి

చేరాడు యిద్దరూ నడక సాగించాం

* * *

కొన్నాళ్ళ తర్వాత—

ఓ ఉదయం మా కౌగిలి జంట పనీ పాటా లేక నడుస్తుంటే—దేవి శ్రీదేవి జంట థియేటర్ల ముందు ఎవరో కనబడి, చంటి బ్రేకుతొక్కాడు కాడికట్టిన ఎడ్లలో ఏ ఒక్కటి ఆగినా చాలు రెండో ఎద్దు కదలదు ఆగిపోయాను నా కౌగిలి విడిపించుకుని చంటి ఆడవాళ్ళ బుకింగ్‌లో వెనకనించి కనిపిస్తున్న ఒక యువతిని చూపించాడు నాకు తగని చిరాకు పుట్టింది "బాబాయ్ ఆమె మిస్ కళ్ళజోడు" అన్నాడు

"యింతమందిలో ఏమిటా అరుపులు" మందలించాను చంటి స్వరం తగ్గించి "సరే చెవిలోకి వచ్చి చెబుతా, ఆమె ఎవరనుకున్నావ్? మిస్ కళ్ళ జోడు" అన్నాడు

"ఆమే అని గారంటీ ఏవిటి?"

"నన్ను తక్కువ అంచనా వెయ్యకు బాబాయ్ ప్రస్తుతం ఆమె నా కరంట్ ఎకౌంట్ వంద మందిలో వున్నా గుర్తుపట్టగలను" అన్నాడు

యిక్కడ చిన్న పిట్టకథ చెప్పాలి బాక్ వ్యూ చూపి మోసపోయిన వాళ్ళలో చంటి కూడా ఒకడు చంటి నిత్యాన్వేషణలో ఒక సాయంత్రం ముందు నడుస్తున్న ఓ కన్నెని చూపి ఎకసక్కాలు మొదలుపెట్టాడు వెకిలి జోకులు విసిరాడు దగ్గరయ్యాక ఆమె కోపంగా తిరిగి చూసే సరికి మంచు పెళ్ళకింద యిరుక్కున్న మనిషిలా బిగుసుకుపోయాడు ఆమె ఎవరోకాదు— చంటి పెదనాన్న గారమ్మాయి, చెల్లెలవుతుంది కోపం మటుమాయం కాగా ఆమె జలపాతంలా నవ్వింది

"ఓరి వెధవన్నాయ్ నీ సంగతి— తెలుసురా ఎవరికీ చెప్పనులే యిప్పటికైనా బుద్ధి తెలుసుకుని ఈ బుద్ధి మానుకో" అని గడ్డిపెట్టింది ఆ గడ్డి ఆ పూటకే తర్వాత మామూలు చంటికి బుద్ధిచెప్పే సంఘటనలు యిలా చాలా జరిగాయి, కానీ యింగితం ఎలావస్తుంది బలహీనత మళ్ళీ మామూలుగా ప్రవేశించేది—గాయం మానాక తిరిగి వచ్చే చర్మంలా

"బాబాయ్ ఈరోజు మిస్ కళ్ళజోడు సంగతి అటో యిటో తేలిపోవాలి"

"అంటే?"

"ఆ నల్ల కళ్ళజోడులో ఏదో మర్మం ఉంది ఎండైనా వానైనా మబ్బైనా మసకైనా ఆ జోడు వదలదు"

నాకూ తెలీకుండా ఆమెని స్టడీ చేసాదులా వుంది

"ఆమె జోడు వదిలితే మనకేం, వదలకపోతే మనకేం" నేను


"ప్లీజ్ నన్నిలా ప్రశ్నించకు, నిన్ను కన్విన్స్ చెయ్యడం కష్టం"

"అయితే?"

"ఆ కళ్ళజోడు రహస్యాన్ని ఈరోజు భేదించాలి"

"నన్నేం చెయ్యమంటావ్?" అన్నాను అసహనంగా

"ప్లీజ్, మనంకూడ మార్నింగ్ షోకు వెళదాం, ఈ అవకాశం మళ్ళీరాదు"



"వీలుపడదు"

"బాబ్బాబు కాదనకు బాబాయ్"

"ఈ సినిమా చూసేశాను"

"సినిమా కోసంకాదు కళ్ళజోడు!"

"నీ కళ్ళజోడు మండిపోను నా ప్రాణాలు తీస్తున్నావ్"

"ఈ ఒక్కసారి రా నిన్ను మళ్ళీ అడగను దణ్ణం పెడ్తా" పెట్టాడు

నేను చెయ్యగలిగింది ఏమీ ఉంది కాదంటే గెడ్డం పట్టుకుంటాడు తర్వాత చేతులు ఆపైన కిందికిపాకి కాళ్ళు పట్టుకున్నా ఆశ్చర్యపడనక్కర్లేదు నేనెప్పుడూ వాడికి లొంగడమే ముగింపు రాస్కెల్ నేను చెయ్యగలిగినవి రెండు ఒకటి వాడ్ని మార్చగలగాలి లేకపోతే అంటిపెట్టుకునివుంటూ అవసరానికి హాస్పిటల్లో చేర్చగలగాలి

నా మౌనాన్ని అంగీకారంగా జమ కట్టుకుని చంటి బాల్కనీ బుకింగ్‌లోకి దూరాడు చిటికెలో రెండుటికెట్లు సంపాదించు కొచ్చాడు

కళ్ళజోడమ్మాయి టికెట్ తీసుకొని మాముందునించి వెళ్తూ ఒక్కసారి కుదిపినట్టు ఆగి కదిలింది కళ్ళజోడు లేకపోతే కన్నుల్లో ఉలికిపాటు కనిపించి వుండేది చంటి వేటని ఆమె పసిగట్టింది అందుకే ఉలిక్కిపడింది

ఆమె లోపలికెళ్ళిన ఐదు నిమిషాలకి చంటి నేను థియేటర్లో ప్రవేశించాం బాల్కనీ చాలా ఖాళీగావుంది ఇది నేను చూపిన సినిమాయే వచ్చి వారం రోజులు కాలేదు డబ్బాలు తిరుగుదోవ పట్టనున్నాయి ఈ చిత్రంలో—యువతీ యువకులు వయసు మైకంలోపడి చెడు తిరు

గుళ్ళు తిరగడంవల్ల అనర్థాలు చూపించా లనుకొని—ఎలా తిరగాలో బాగాచూపించి నట్టయింది; ఏడుగజాల చీరకి బెత్తెడు పైసె కార్డులా—పదిహేడురీళ్ళ భాగవ తానికి అడుగున రెండు నిమిషాల నీతి బోధ

నా ఆలోచనల్లో నేనుండగా చంటి హాలంతా కలయజూశాడు కళ్ళ జోడు అమ్మాయి రెండవ వరసలోవుంది కళ్ళ జోడు మొహానేవుంది చుట్టుపక్కలా ఎవరూ లేరు వెనకకూడా ఖాళీ ఆమె మావంకచూసి తల తిప్పేసుకుంది

వెనకసీట్లు ఖాళీగా వుండడంతో చంటి మనసు ఉప్పొంగింది కళ్ళు ఎగరేసాడు నావంక చూశాడు పెంపుడు కుక్కని పిలిచినట్టు చిటికెవేసి ముందుకు నడి చాడు నేను ఫాలో అయ్యాను గుడ్డిగా

ఆమె వెనకచేరాం చంటి సరిగ్గా ఆమె వెనక కూర్చున్నాడు నా శరీరం మూడున్నర టికెట్‌కి అం కి తం చేసి మౌనంగా కూర్చున్నాను మౌనంగా చూస్తున్నా

చంటి గొంతు సవరించాడు దగ్గి ప్రారంభించాడు

"నల్లకళ్ళజోడు ఎవరు ధరిస్తారో తెలుసా?

నేను ఊ కొట్టలేదు-ఈ మాదిరి ధోర ణికి నా సహకారం ఉండదని వాడికి తెలుసు ఆమెకు వినబడేలా గోడనో సినిమా తెరనో ఉద్దేశించి వాగడంప్రారం భించాడు

'నల్ల కళ్ళజోళ్ళు ధరించేది ఎవరో తెలీదా? రాజకీయ నాయకులు పారిశ్రామిక వేత్తలుబడావ్యాపారస్తులు క్రీడాకారులు ఎక్స్ట్రా ఎందుకు వాడుతారోతెలుసా? అదో ట్రిక్కులే; పెద్దవ్యూహం తమ ఎత్తుగడ ఎదుటివారికి తెలీకుండా సంతో షం దుఃఖం ఎదుటివారి మాటలకి రియా క్షన్స్ కనిపించ నివ్వకుండా తీసుకునే జాగ్రత్త కళ్ళలో బిజినెస్ ప్రొడక్షన్ వివరాలు అమ్మకాల గ్రాఫులు ప్రదర్శించ కుండా కళ్ళకి అడ్డంగా ముసుగు;' ఆగాడు

నేనే ఆ అమ్మాయినయితే— షటప్ అని అరిచేవాణ్ని ఓరగాచూస్తే ఆమె మొహంలో కోపంలేదు పైగా పెదాలు అదుపుతప్పి విడివడి చిరునవ్వు జార విడిచాయి ఎంతలోకువ చంటికి ఆలం బన దొరికింది ఆ చిరునవ్వు దొరక పుచ్చుకొని యింకా ఎగబాకాడు

ఎవరై వుంటుందీమె; పొలిటీషి యన్ కాదు పారిశ్రామిక ఆ చార్టులో మనిషికాదు సినీనటి అయుంటుందా, ఉహు సినిమావాళ్ళకీ నల్లద్దాలెందుకు వాళ్ళు సహజంగా నటించగలరు నల్ల ద్దాలు లేనంత మాత్రాన ఎవరికీ దొరికి పోరు "

ఈసారి ఆమెనవ్వు మరింత విస్తృత మయింది పలువరుస లైంలైట్‌లో తళుక్కుమంది అంతలోనే వ్యర్థమైన పెదాల బిగింపు

ఉహు కళ్ళజోడుతోచే పుట్టింది కాబోలు ఎండయినా మబ్బయినా ఎప్పుడూ కళ్ళజోడేనా? గిర కాబోలు "

" 'నవ్వలేదు మౌనం;

"ఫాషన్ కాబోలు



మౌనంకాదు కొంచెం కోపం!

పల్లెటూరి బైతు కాబోలు

కోపం కొంచమల్లా పెరగ నారంభించింది

ఇంతవరకూ వెనక్కి తిరగలేదు కోపమైనా—కనీసం కళ్ళుచూపి ప్రదర్శించలేదు ఎంతక్షమ ఇంత సహనం పనికిరాదు నేనయితే వాడి దంతఎరి అంతు చూసేవాణ్ని

"ఆ! దొరికింది క్లూ గుడ్డిది కాబోలు అన్నాడు

ఆమెమొహం వివర్ణమయింది పెదాలు కంపించాయి మనసు భగ్గుమందేమో మనిషి ఊగిపోయింది

చివుక్కున తిరిగి నిలబడి

ఛక్!

మని కళ్ళజోడు తీసింది చంటిని చూపి అంత కోపంలోనూ కన్నుకొట్టింది ఆశ్చర్యం

చంటి సీట్లోంచి లేచాడు

మళ్ళీ కన్నుకొట్టింది మరోసారి మళ్ళీ మళ్ళీ పది సెకన్లలో సుమార పదిసార్లు కొట్టింది

ఎవరు గుడ్డి? కళ్ళుండీ నువ్వుగుడ్డి నాకేం బంగారంలాంటి కళ్ళు కాకపోతే నరాల బలహీనతకొద్దీ ఈ అలవాటు! నీ లాంటి వెధవలు గుండెలు పాడుచేసుకుని అపార్థం చేసుకుని పీకలమీదికి తెచ్చుకునే వాళ్ళేగానీ — పాపం ఏదో అలవాటు అని సరిపెట్టుకునే దెవరు? సానుభూతి చూపే దెవరు? అందుకే ఈ కళ్ళజోడు అని అరిచి తిరిగి కూర్చుంది

చంటి అప్రతిభుడై పోయాడు

నేను శభాష్ అనుకుంటుంటే హఠా విడిగా హాల్లో లైట్లార్పేసి అసలు సినిమా ప్రారంభించారు

అప్పుడు అనుకున్నా ఆమెకళ్ళజోడ పెట్టుకుంది మగవాళ్ళకి భయపడికాదు— జాలిపడి అని □□

సీరియల్



మనిషికి ఏం కావాలి?

— కొమ్మూరి వేణుగోపాలరావు

గేటు అవతల శ్రీకాంత్

సున్నితంగా సుకుమారంగా, గోముగా శ్రీకాంత్!

"హాయ్! సునీతీ" అంటూ లోపలకు వచ్చేశాడు

జరిగిన కథ

కృష్ణమూర్తి బారినుంచి తప్పించుకుని పారిపోతున్న సునీతిని ఆదుకొన్నారు రాజారావుగారు పిల్లల్లేని రాజారావుగారు సునీతిని దగ్గరుంచుకొని చదివిస్తున్నారు సునీతి కాలేజి చదువులో ప్రవేశించింది రాజారావుగారికి వేరే మరో భార్యా, సంసారం ఉన్న దన్న విషయం తెలిసి ఆయనంటే అసహ్యం కలిగింది సునీతికి కాని రాజారావు ఏ పరిస్థితులలో తాను అలా చేయవలసి వచ్చిందో చెప్పినప్పుడు ఆయనలోని మంచితనం తెలిసొచ్చింది సునీతికి మద్రాసులో క్రికెట్ మాచ్ చూడటానికి వెళ్ళినప్పుడు శ్రీకాంత్‌తో పరిచయమయింది సునీతికి వీరిద్దరిమధ్య చనువేర్పడింది నారీద్వేషి అయిన తన ప్రాణస్నేహితుడు విశ్వందగ్గరకు సునీతిని తీసికెళ్ళాడు శ్రీకాంత్ విశ్వానికి స్త్రీలపైగల హీనమైన అభిప్రాయాలకు అసహ్యించుకుంది సునీతి తన ప్రేమో, విశ్వం స్నేహమో తేల్చుకోమని హెచ్చరించింది శ్రీకాంత్‌ను శ్రీకాంత్ తల్లడిల్లిపోయాడు రౌడీలబారినబడ్డ సునీతిని రక్షించాడు విశ్వం శ్రీకాంత్‌ని పెళ్ళిచేసుకునే ఉద్దేశ్యం అతని దగ్గర వ్యక్తపరచింది సునీతి బార్‌లోంచి బయటికి పంపేయబడ్డ విశ్వాన్ని తన కారులో తీసుకొని అతని రూంకెళ్ళింది దింపెయ్యడానికి విశ్వానికి యాక్సిడెం టయితే శ్రీకాంత్‌తో కలసి హాస్పిటల్‌కెళ్ళి అతన్ని చూసొచ్చింది సునీతి ఒంటరిగా పెళ్ళికెళ్ళివస్తూ వర్షానికి తలదాచుకొనేందుకు దగ్గర ఇంటి వరండాలో కెళ్ళిన సునీతి, ఆ ఇంట్లో విశ్వాన్నిచూసి ఆశ్చర్యపోయింది 'సునీతీ ఐ లైక్ యూ' అన్న విశ్వం కొంచెం త్రాగటంతోనే 'నో ఆడదాన్ని నమ్మకూడదు అన్న అభిప్రాయం వ్యక్త పరిచాడు రాజారావుగారు అనుకోకుండా తీసుకున్న నిర్ణయం మేరకు విశ్వం ఆయన ఆస్తిలో కొంత భాగానికి వారసుడయ్యాడు హఠాత్తుగా రాజారావు మరణించడంతో ఆ వేదనలో విశ్వం దగ్గర ఓదార్పు కోరింది సునీతి తనకు తెలియకుండానే విశ్వానికి దగ్గరైనట్లు అన్పిస్తోంది సునీతి శ్రీకాంత్, విశ్వంల ఆలోచనలతో తల్లడిల్లి పోతోంది సునీతి

ఇద్దరం ఒకరికొకరు అభిముఖంగా అతి దగ్గరగా నిలబడ్డాం నే నతని కళ్ళ లోకి చూస్తున్నాను అతను నా కళ్ళలోకి చూస్తున్నాడు

"ఎంత అద్భుతంగా వున్నావు ఎంత గొప్పగా వున్నావు"

ఆశ్చర్యంగా చూస్తున్నాడు

"హాయ్! ఎందుకా కన్నీళ్ళు? ఆనందబాష్పాలా?"

"నో నో "

"పరీక్షలో నన్ను నేను తెలుసుకున్నాను నాకు యీ ప్రపంచంలో కావల్సింది ఒకే ఒక్కటి తప్ప యింకేమీలేదు "

మెరుపుదాడిలా జరిగింది మేము గేటుకు దగ్గరగా వున్నామనీ, రోడ్డుమీద వాళ్ళకి కనిపిస్తామనీ ధ్యాసలేకుండా అతను రెండుచేతుల్తో నన్ను బంధించి నా ముఖాన్ని ముద్దులతో నింపేస్తున్నాడు

నాకు ఊపిరాడటంలేదు

"ఉండు శ్రీకాంత్ ఉండు "

అతను నా మాట వినేటట్లు లేదు

''ఊహూ వుండను ఇది రెండునెలల వియోగం ఇహ ఒక్కక్షణం కూడా వుండలేను "

నాకు ఉక్రోషం, కోపం, ఉద్రేకం, ఏడుపు అన్నీ వచ్చేశాయి నా బలమంతా ఉపయోగించి రెండుచేతులూ అతని ఛాతీపై పెట్టి దూరంగా తోశాను

ఉలికిపడినట్లయి నా వంక చూస్తున్నాడు

"ఇప్పుడు గుర్తు వచ్చానా నీకు? ఇప్పుడు? మా నాన్నగారు పోయారు అమ్మకూడా ఆయనవెంట వెళ్ళిపోయింది నేను నేను ఎలా వున్నానో— నీకేమైనా తెలుసా అసలు?"

నా కళ్ళవెంట నీళ్ళు జలజలమని రాలిపోతున్నాయి వాటిని తుడుచుకోకుండ ఆ పొరల్లోంచి అతనివంక అలాగేచూస్తూ నిలబడ్డాను

అతని ముఖం నల్లగా మాడిపోయింది కళ్ళలోని కాంతి దిగిపోయింది

"నేనులేని యీ రెండు నెలల కాలంలో యింత జరిగిందా యిక్కడ?"

"ఇంకా చాలా జరిగింది శ్రీకాంత్ "

దగ్గరకు వచ్చి నా ముఖాన్ని రెండు చేతుల్లోకి తీసుకున్నాడు

"ఏమిటి?"

పూస గ్రుచ్చినట్లు సర్వం చెప్పేద్దామనుకున్నాను—దాపరికంలేకుండా—కాని గొంతు విడివడలేదు

"చెప్పు సునీతీ "

"తర్వాత చెబుతాలే శ్రీకాంత్! ఇప్పుడు ఏమో తెలియటంలేదు "

నా ముఖ మింకా అతని చేతుల్లోనే వుంది ఎంత చల్లగా వున్నాయి ఆ చేతులు! కాని ఆ స్పర్శ నాకు భయంగావుంది నెమ్మదిగా విడిపించుకున్నాను

"సునీతీ! హఠాత్తుగా ఎంత వంటరిదానవై పోయావు!" అత నావేదనగా అన్నాడు

"ఇంత దుఃఖం, బరువు ఎలా భరించావు?"

ఒక్క నిముషం తెలియని మౌనంతో గడిచిపోయింది

హఠాత్తుగా అన్నాడు "ఇహ నిన్ను వొంటిగా వుంచను పద యిక్కడ్నుంచి వెళ్ళిపోదాం"

నాకు వొడలంతా నీరసం ఆవహిస్తోంది ముచ్చెమటలు పోస్తున్నాయి కళ్ళు చీకట్లు క్రమ్ముతున్నాయి

"సునీతీ! ఏమిటలా అయిపోతున్నావు?"

"వళ్ళు తూలుతున్నట్లుగా వుంది శ్రీకాంత్"

నా బుజాలు పొదివి పట్టుకున్నాడు "కాసేపలా సోఫాలో పడుకుందువుగాని రా సునీతీ! మానసికంగా చాలా అలసిపోయి వున్నావు"

నన్ను నడిపించుకువెళ్ళి నిలువు సోఫాలో కూర్చోపెట్టాడు "పడుకో సునీతీ!"

చెయ్యిజాచి అతని చేతివ్రేళ్ళు పట్టుకున్నాను "ఇలా నాప్రక్కన కూర్చోవూ?"

సోఫాలో నాప్రక్క అతని శరీరం తెలుస్తోంది

"శ్రీకాంత్! నీ వొళ్ళో పడుకుంటాను"

అతని వొడిలోనికి జరిగి కళ్ళు మూసుకున్నాను అతని చెయ్యి నా వీపు నిమురుతోంది

నా కళ్ళనుండి యింకా నీళ్ళు కారుతూనే వున్నాయి చీకటి దృశ్యాలలా మూసివున్న కనులలోంచి ఏవేవో నేను సర్కస్ గరల్‌లా క్రింద పెద్ద వల పరిచి వుండగా ట్రెపీజ్‌మీద ఫీట్సు కాసేపు అటు ఒకరిచేతులూ, మరికాసేపు యిటు ఒకరిచేతులూ పట్టుకుని ఊగుతున్నాను ఏక్షణంలో క్రింద పడిపోతానో తెలీదు

నేనుమాత్రం అతన్నంటి పెట్టుకుని చిన్నపిల్లలా పడుకుని వున్నాను

అలా ఎంతసేపు గడిచిందో తెలియదు బయట కారాగిన చప్పుడు వినిపించి గుండె గబగబ కొట్టుకుంది

గభాల్న లేచి కూర్చున్నాను

"సునీతీ! లేచిపోయావేం?"

"కారు కారు"

"అయితే ఏమిటి?"

నేనేం చెప్పానో నాకు తెలీదు బహుశా ఏమీ చెప్పలేదనుకుంటాను బయట అడుగుల చప్పుడుతోపాటు విశ్వం రూపం తలుపు దగ్గర అవతరించింది

ఒక్కక్షణం యిద్దరూ ఒకరివంక ఒకరు ఆశ్చర్యంగా చూసుకున్నారు శ్రీకాంత్‌వైపు చూశాను తాను చూసేది నిజమేనా అన్నట్లు చూస్తున్నాడు

మొదట విశ్వమే పలకరించాడు "ఎప్పుడొచ్చావు?"

"ఇంటికి రాత్రి వచ్చాను ఇక్కడికొచ్చి ఓ గంటయింది"

నేను కూర్చున్న చోటునుంచి కదల్లేదు విశ్వం దగ్గరకువచ్చి మా కెదురుగా వున్న పేము కుర్చీలో ఆసీనుడయాడు

"నన్నిలా చూస్తున్నందుకు ఆశ్చర్యంగా వుందా? నేను చాలా మారాను కదూ?"

శ్రీకాంత్ తల ఊపాడు

"అనుకోకుండా రాజారావుగారి కుటుంబానికి దగ్గరయాను ఆయనే నన్ను చేరదీసి ఆదరించారు ఇంతలో మరికొన్ని మలుపులు ఆపదలోవున్న సునీతికి రక్షణ యివ్వవల్సి వచ్చింది"

"చాలా సహాయంచేశావు నేను నీకు చాలా రుణపడివున్నాను"

విశ్వం కనుబొమలు ముడివడినాయి "నేను చేసింది చాలా తక్కువ"

"నా దృష్టిలో చాలా ఎక్కువ" శ్రీకాంత్ వెంటనే అన్నాడు అతని గొంతు గద్గదమైంది "నువ్వు మారినందుకు చాలా సంతోషం నువ్వంటే నాకెంత భక్తో గౌరవమో నీకు తెలుసు నిన్ను మళ్ళీ మనిషిని చెయ్యటానికి నా ఆస్తంతా ధారపోసయినా సరే నన్ను నేను నాశనం చేసుకునయినా సరే ఏదయినా మార్గముందా అని ఆలోచించేవాడిని అంతేగాక నేనత్యంతంగా ప్రేమించే వాళ్ళకోసం నిన్నెక్కడ దూరం చేసుకోవాలో అని మధనపడేవాడ్ని మొదట నిన్నిక్కడ హఠాత్తుగా చూసినప్పుడు నాకేం అర్థంకాలేదు ఏమయినా ఉపద్రవానికి సూచనా అని భయపడ్డాను కూడా కాని కాని నా కివేళ ఎంతో సంతోషంగావుంది నాభయం మంచులా విడిపోయింది నేనిప్పుడెవర్ని పోగొట్టుకోనక్కర్లేదు ఆడవాళ్ళని పరమద్వేషించే నువ్వు నా సునీతి ఆపదల్లో వున్నప్పుడు అంగరక్షకుడిగా నిలిచావు విశ్వం! ఇప్పుడు నిన్నింకా ఇంకా ఎంతో గొప్పగా ప్రేమిస్తున్నాను"

విశ్వం ముఖం నల్లబడిపోయింది "కాని శ్రీకాంత్ " అని ఏదో చెప్పబోతున్నాడు

శ్రీకాంత్ లేచి నిల్చున్నాడు "నీకు తెలీదు నువ్వు నా అన్నవి గురువ్వి దేముడివి నువ్వు నా సర్వస్వం ఇవేళ ఎంత సుదినం ఈ శుభదినాన ఒకసారి నీపాదాలు కళ్ళ కద్దుకోనీ"

ముందుకు నడిచి విశ్వం పాదాలు తాకటానికి క్రిందకు వొంగాడు

"శ్రీకాంత్!" అతను చప్పున స్నేహితుడ్ని భుజాలు పట్టుకుని లేవదీసి గట్టిగా కావిలించుకున్నాడు

"శ్రీకాంత్! శ్రీకాంత్!"

"విశ్వం! విశ్వం!!"

ఇద్దరి కళ్ళలో నీళ్ళు ఇద్దరి గొంతులూ తడబడుతున్నాయి ఈ దృశ్యాన్ని నేను చిత్రంగా చూస్తున్నాను

కాసేపటికి శ్రీకాంత్ అతన్ని వదిలిపెట్టి నావంక తిరిగాడు

"సునీతీ! ఈరోజంతా ముగ్గురం కలిసే గడుపుదాం ప్రోగ్రాం చెబుతున్నాను విను నువ్వు బలహీనంగా వున్నావు కాబట్టి కొంచంసేపు విశ్రాంతి తీసుకుంటావు మేమిద్దరం కలిసి కాఫీ తయారుచేస్తాం కాఫీ త్రాగాక కబుర్లు చెప్పుకుని ముగ్గురం బయటకి వెడతాం ఇవేళ చల్లగానేవుంది కదా షాపింగ్‌కు వెడతాం అన్నట్లు చెప్పటం మరిచిపోయాను నేను ఊళ్ళో లేని సమయంలో మా యింట్లో దొంగలుపడి నా బట్టలూ, మిగతా సామానూ చాలా చాలా ఎత్తుకుపోయారు నిజం చెప్పాలంటే యిప్పుడు నాకు కట్టుకోవటానికి బట్టలులేవు నా ప్యాంటు షర్టు వగైరాలన్నీ నువ్వే సెలక్టు చెయ్యాలి ఆ తర్వాత ముగ్గురం కలిసి తాజ్‌కివెళ్ళి లంచ్ తీసుకుంటాం అక్కడ్నుంచీ, సినిమాకివెళ్ళి చాలారోజులయింది కాబట్టి మ్యాట్నీకి ఆ తర్వాత ఏం చెయ్యాలీ అంటే సినిమాలో ఆలోచిస్తాం ఓకే?"

కళ్ళప్పగించి చూడటం మినహాయిస్తే జవాబుచెప్పే స్థితిలో లేను నిస్సహాయంగా తల ఊపాను

19

ఆ రోజంతా అలా గడిచిపోయింది కార్లోగానీ, క్లాత్ షాప్‌లోగాని, హోటల్లో గాని సినిమాహాల్లోగాని—అన్ని గంటలసేపువిశ్వం, నేనువిపరీతమైన పరిస్థితిలోపడి

పోయి యిద్దరి మధ్యా ఒకమాటా లేదు మంతీలేదు కనీసం ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకోలేక పోయాం

సినిమా హాల్లో యింటర్వెల్ టైములో శ్రీకాంత్ టీ త్రాగుదామని లేచి "నువ్వు రావూ?" అన్నట్లు నావంక చూశాడు ఆ జనంలో, యిరుకులో నాకు బయటకు వెళ్ళాలని లేదు అదేమాట చెప్పాను విశ్వం వంక చూశాడు విశ్వం అయోమయ స్థితిలో పడిపోయి, లోపల కూర్చోవటానికి గిల్టీగా ఫీలయి "పద" అంటూ లేచాడు

అయిదునిమిషాల తర్వాత యింకా లైట్లార్పకముందే విశ్వం ఒక్కడే లోపల కొచ్చాడు

తప్పుచేసినట్లుగా నా గుండె గబగబ కొట్టుకుంది శ్రీకాంత్ ఎందుకని రాలేదు? ఎవరయినా స్నేహితుడు కనిపిస్తే మాట్లాడుతూ కూచున్నాడా?

నా ప్రక్క శ్రీకాంత్ సీటుంది విశ్వం అందులో కూర్చుంటాడేమో నను కున్నాను కాని అది ఖాళీగానేవుంచి అతను తన సీట్లోకిపోయి కూచున్నాడు

కనీసం నావైపు చూడలేదు స్క్రీన్‌వైపు తదేకంగా చూస్తూన్న భంగిమలో వుండిపోయాడు నే నంతకన్నా తల త్రిప్పలేకుండా వున్నాను

లైట్లుకూడా ఆరిపోయాయి తెరమీద ఏవో స్లైడ్లు వేస్తున్నారు

అయినా యిద్దరిలో ఎవరం మాట్లాడలేదు ఏదో తప్పు చేసినట్లు గుండెల్లో దడ నాలాగే అతనూ యిదే అవస్థలో వున్నాడా?

సినిమా తిరిగి మొదలుపెట్టిన అయిదు నిమిషాలకు శ్రీకాంత్ లోపలకు వచ్చాడు

"ఎంతసేపయింది? పాటేమన్నా అయిపోయిందా? ఎవడో బిడ్డుగాడు తగిలాడు" అన్నాడు నా ప్రక్కన కూచుంటూ

ఆ రోజంతా ఎక్కడకు వెళ్ళినా యిదే యాతన

* * *

ఒక్కొక్కదినం గడిచినకొద్దీ యీ నరకం భరించటం కష్టంగా వుంది

ఎటైనా పారిపోదామా అనిపిస్తోంది


ఒకరోజు మధ్యాహ్నం కలత నిద్దట్లో వున్నాను

ఎవరో బజర్ నొక్కారు

మెలకువ వచ్చిందిగాని వెంటనే లేవలేక పోయాను కాళ్ళేమిటో కదలనట్లుగా అయిపోయాయి

"సునీతీ! సునీతీ!' ఎవరో మంత్రించినట్లు హాయిగా పిలుస్తున్నారు

అంతటి కలత నిదురలోనూ ఒక్క ఉదుటున లేచి మెరుపులా వెళ్ళి తలుపు తీశాను



తలఎత్తిచూస్తే తప్ప కనిపించని ఆరడుగుల రెండంగుళాల విశ్వం
"సునీతీ! ఎందుకిలా చేస్తున్నావు?"
"నేనేం చేశాను?"
"ఎందుకిలా దాగుడుమూత లాడుతున్నావు?"
"నా జాతకచక్ర మాడిస్తోంది నేను నా చేతుల్లో లేను "
లోపలకు అడుగుపెట్టి తలుపులు దగ్గరగా మూశాడు "పద! వెంటనే యిక్కడ్నుంచి వెళ్ళిపోదాం "
"పదండి" అన్నాను నేనూ వెంటనే
నా రెక్క పట్టుకునిలాగి తలుపులు తీశాడు గుండె ఆగి పోయినట్లయింది
అయిదడుగుల ఎనిమిదంగుళాల శ్రీకాంత్! వెన్నలాంటి మెత్తటి శ్రీకాంత్!
"నాకంతా అర్థమయింది విశ్వం! ద్రోహీ! ఇదా నువ్వు చేసిన రక్షణ? అంగ రక్షకుడిగా నువ్వు నిర్వర్తించిన ధర్మం ఇదా?" అసహ్యంగా అన్నాడు
"శ్రీకాంత్! నువ్వు నామాటని జవదాటలేవు కదూ"
"ఇంతవరకూ."
"ఇప్పుడు కూడా! నీ కన్యాయం జరుగుతోందని నాకు తెలుసు అయినా నీకన్నా జీవితంలో ఎక్కువగా దెబ్బతిని వున్నవాడ్ని ఇప్పుడు నాకన్నీ వున్నాయి- ఒక్క ఓదార్పు తప్ప ఆ ఓదార్పు సునీతి దగ్గర తప్ప ఎక్కడా లభించదు ఆమెను నేను తీసుకుపోతున్నాను "

శ్రీకాంత్ కళ్ళు చింతనిప్పులయ్యాయి ఆవేశంతో మనిషి బుసకొట్టినట్లయి పోయాడు

'ఛీ! నువ్వింత దుర్మార్గుడివా? చూడు నిన్నేం చేస్తానో' అంటూ అతని మీదకు దూకాడు సింహంమీదకు పెద్దపులి దూకినట్లు దూకాడు

నేను ఒక్క కేక పెట్టాను

కళ్ళు విప్పేసరికి బయటెవరో బజర్ నొక్కుతున్నారు కలకీ నిజానికీ ఎంత దగ్గర! చప్పున మంచం మీదనుంచి ఒక్కసారిగా లేచేసరికి కళ్ళు చీకట్లు క్రమ్మినట్లయింది ఒక్కక్షణం తమాయించుకుని విశ్వం కాదుకదా విశ్వంకాదు కదా అనుకుంటూ వెళ్ళి తలుపు తీశాను

బయటెవరో ఓ కొత్త అబ్బాయి నిలబడివున్నాడు నన్ను చూడగానే నమస్కారంచేసి 'విశ్వంగారు పంపించారండీ అని చేతికో ఉత్తరం అందించాడు

అందులోని చీటిలో యిలా వుంది

'సునీతీ! నీతో కొంచం మాట్లాడాలి కారు పంపిస్తున్నాను యితను నాకారు డ్రైవరు వెంటనే ఒకసారి వస్తావుకదూ

విశ్వం!'

ఆలోచించుకోవటానికి రెండు నిమిషాల వ్యవధి కావల్సివచ్చింది

వస్తున్నానుండు' అని లోపలకువెళ్ళి వాష్‌బేసిన్ దగ్గర ముఖం కడుక్కున్నాను తర్వాత త్వరత్వరగా చీరే అవీ మార్చుకుని యివతలకు వచ్చి యిల్లు తాళం పెట్టాను

కారులో ఎక్కి కూర్చుని "పోనియ్ అన్నాను

వెనక నాన్నగారితో ఒకసారి వెళ్ళాను విశ్వం యింటికి ఇది రెండోసారి

ఇంటిముందు కారాగేసరికి గేటుదగ్గర విశ్వం ఎదురుచూస్తూ కనిపించాడు పంచా లాల్చీ వేసుకుని బెంగాలీ బాబులా వున్నాడు నన్నుచూడగానే అతనిముఖంలో జరజర ప్రాకిన మెరుపురేఖల్ని నా చూపులు పట్టుకున్నాయి

లోపలకు పోదాం రా అని చెయ్యి అందించాడు నేనేమి సంకోచించలేదు ఆ చేయి అందుకుని అతని వెంట లోపలకు నడిచాను

ఇల్లంతా వెనకటి మాదిరిగానే నీట్‌గా వుంది నేను సోఫాలో అతను అలవాటు ప్రకారం పేముకుర్చీలో కూర్చున్నాం

సునీతీ! అన్నాడు ఈ రెండుమూడు రోజుల్లోనే మనిషెంతో నలిగినట్లు కనిపిస్తున్నాడు 'ఏం నిర్ణయించుకున్నావు?

'దేన్నిగురించి?"

'నీకు తెలుసు

ప్రశ్న తెలియక పోలేదు జవాబు?

సునీతీ! స్వార్థాలూ దుర్మార్గాలూ వీటిని గురించి మనమిప్పుడు మాట్లాడుకో

వద్దు మనిషి ఒక్కోసారి యీ పరిధులు అతిక్రమించి ముందుకెళ్ళి పోతూవుంటాడు. అలాంటప్పుడు మన మనస్సులే మనకు మార్గదర్శకాలు వాటికి మనం విలువనిద్దాం సునీతీ!"

"ఒక్కొక్కసారి మనస్సులే మనని మోసంచేస్తూంటాయేమో విశ్వం"

"ఏ దారీ లేనప్పుడు వాటిమీద ఆధారపడక తప్పదు సునీతి"

"నీవేం ఆలోచించావు?"

"సునీతీ!" అతని గొంతు గాద్గదికంగా వొణికింది "ఈ మూడు రోజులూ కంటికి నిద్రలేకుండా నేను చాలా తీవ్రంగా ఆలోచించాను మనకు అత్యంత ఆహ్లాదం కలిగించే వస్తువును పోగొట్టుకుని ఆ నరకంలో జీవితమంతా యాతనపడటం కన్న కాపాడుకుని సుఖపడటం మంచిదని తీర్మానించుకున్నాను సునీతీ! నువ్వు నాకు కావాలి నన్ను నేను తెలుసుకున్నాను నువ్వు లేకుండా నేను బ్రతకలేను తెలిసిందా? ఐ వాంట్ యు"

నేనేం జవాబు చెప్పలేను తల వంచుకుని కుడికాలి బొటనవ్రేలితో నేలమీద రాస్తున్నాను

"చెప్పు"

అప్పటికీ ఏం మాట్లాడలేదు

"ప్లీజ్! మాట్లాడు!"

తల ఎత్తి అతని ముఖంలోకి చూశాను చిత్రం! మనిషిలోని నిజాయితీ అతని కోరిక ఎంత అసమంజసమైనా, స్వార్థపరుడిగా మాత్రం కనిపించ నివ్వదు

మాట్లాడుదామని నరాలన్నీ స్వాధీనంలోకి తెచ్చుకున్నాను పెదవులు కదలబో తున్నాయి

బయట కారాగిన చప్పుడయింది ఏదో పరిచితమైన శబ్దాన్ని విన్నట్లు విశ్వం ముఖంలో వ్యాకులపాటు కనిపించింది లేచి కిటికీ దగ్గరకు వెళ్ళి విండో కర్టెన్‌ను ప్రక్కకి తొలిగించి బయటకుచూసి "శ్రీకాంత్!" అన్నాడు

నా ఒడలంతా వణికినట్లయింది

"ఏం చెయ్యను?" అన్నా నప్రయత్నంగా

"ఇలాగే కనబడటం మంచిది"

"నో-" అంటూ చప్పున లేచి నిలబడి, అంతే వేగంగా లోపలి గదిలోకెళ్ళి పోయాను

మరు క్షణంలో "విశ్వం!" అంటూ శ్రీకాంత్ గొంతు వినిపించి గుండె గుబ గుబలాడింది

"ఏం చేస్తున్నావు వొంటరిగా?"

"విముక్తి పొందుదామని ప్రయత్నిస్తున్నాను"

"ఎక్కడ్నుంచి?"

"వొంటరితనం నుంచి "

శ్రీకాంత్ పకపకమని నవ్వి "నువ్వూ మా దారిలోకి వచ్చినందుకు సంతోషం మొదట నా పెళ్ళికానీ, తర్వాత నిన్నూ ఓ యింటి వాడ్ని చేస్తాను "

ఎంత బోళాతనం! ఒక్కోసారి గొప్పతనం గుండెల్ని తోడేస్తే మరొకప్పుడు మంచితనం మనసుల్ని పిండేస్తోంది

లోపలి గదిలో చీకటిగా వుంది ఉక్కగా వుంది నేను వున్న స్థితి నాకే హృదయ విదారకంగా, దీనంగా వుంది

"విశ్వం! నీతో ఓ మాట చెబుదామని వచ్చాను "

" "

"ముందు సునీతికి చెబుదామని అక్కడికి వెళ్ళాను యిల్లు తాళంపెట్టి వుంది సిద్ధాంతిగార్ని సంప్రదించాను రేపు శుక్రవారం అన్నీ సవ్యంగా అమరినాయిట అంటే యింకో మూడు రోజులుంది ఆ రోజున సునీతిని పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను నాకు నువ్వుతప్ప యీ ప్రపంచంలో ఎవరూ లేరు ఈ పెళ్ళికి నువ్వే ఆధ్వర్యం వహించాలి "

విశ్వం ఏదో అన్నాడు వినబడలేదు

"దాహంవేస్తోంది విశ్వం ఫ్రిజ్ లోపల వుంది కదూ " శ్రీకాంత్ లోపలకు రాబోతున్న సవ్వడి అయింది

భయంతో వళ్ళు గగుర్పొడిచింది ప్రక్కకి తప్పుకోవాలంటే ఆ చీకట్లో ఎటువైపు పోవాలో తెలియలేదు గోడవైపు జరిగి మూలకి వొదిగి నిలబడ్డాను ముచ్చెమటలు పోస్తున్నాయి

"నువ్వుండులే నే తీసుకొస్తాను" అతన్ని వారించి విశ్వం వేగంగా లోపలకి వచ్చి నా ప్రక్కనుంచి వెళ్ళిపోయాడు

అతని వెంట శ్రీకాంత్ ఎక్కడ లోపలకొస్తాడోనని నేను బిక్కుబిక్కుమంటున్నాను కాని అంతపని జరగలేదు విశ్వం మళ్ళీ బయటకు రావటం, కాసేపు యిద్దరూ మాట్లాడుకోవటం, అయిదు నిమిషాల తర్వాత "నే వస్తా" అని శ్రీకాంత్ వెళ్ళిపోవటం వరుసగా జరిగిపోయినాయి

కొంచం సేపటికి విశ్వం "సునీతీ!" అన్న కంఠం వినిపించింది

నేను జీవచ్ఛవంలా బయటకు వచ్చాను

"సారీ సునీతీ!"

"విశ్వం! నాకు వంట్లో బాగుండలేదు వెళ్ళిపోతాను "

ఒక నిమిషం మెదలకుండా వూరుకున్నాడు "నీ యిష్టం కారులో వెళ్ళు "

నేను జవాబు చెప్పకుండా బయటకు వెళ్ళబోతున్నాను

"ఒక్క నిమిషం " అంటూ అల్మైరా దగ్గరకు వెళ్ళి, ఏదో వెదికి ఓ కవరు తీసుకువచ్చాడు

దీన్ని ఇంటికి వెళ్ళి చదువు!"

తల తిరుగుతోంది! యంత్రంలా ఆ కవరు అందుకుని అక్కడ్నుంచి బయట పడ్డాను

20

ఇంటికొచ్చి కవరు విప్పాను

విశ్వం!

దేముడున్నాడో లేదో నాకు తెలీదు పవిత్రమైన మనసుతో నిజజీవిత సంఘటనల్ని ఎదుర్కోవటంలో దైవత్వముందని నా నమ్మకం మనసుని వంచించుకోకుండా ప్రతికేవాడే మనిషని నమ్మాను ఆ నమ్మకంతోనే కొన్ని పనులు చేశాను సరస్వతిని దగ్గరకు తీసినా సునీతికి స్థానమిచ్చినా నీ జీవితంలో కొత్త మలుపు కలిగించినా పవిత్రమైన మనసుతో చేశాను

నా గుండెబలం సన్నగిల్లింది అది ఏ క్షణంలోనైనా ఆగిపోవచ్చు

నేను వెళ్ళిపోయాక సరస్వతి యీ భూమ్మీద వుండలేకపోవచ్చు ఆమె అంతర్యం నాకు బాగా తెలుసు సునీతిని గురించి నాకు చాలా బెంగ వుంది ఆమె జీవితానికి యింతవరకూ రక్షణ ఏర్పడలేదు ఆ రక్షణ ఇప్పుడు నీవల్ల లభిస్తుందన్న విశ్వాసం కుదిరింది ఆ భారం నీమీద వుంచుతున్నాను ఇంతకంటే రాసే స్థితిలో లేను

రాజారావు "

చేతులు వొణుకుతున్నాయి

ఏం చేయాలి? మెదడు పని చెయ్యని స్థితిలోకి వచ్చేసింది

ఇన్ని సంఘర్షణలు తట్టుకోలేను నా శరీరంమీద మనసుమీద నాకే ఏవగింపు కలిగింది

ఇక్కడ్నుంచి వెళ్ళిపోతేనేం? నే నెవరికీ చెందకూడదు ఎలా వచ్చానో అలానే వెళ్ళిపోవాలి

గబగబ సూట్‌కేసులో నాలుగయిదు చీరెలు వగైరాలు సర్దుకున్నాను ఈ యిల్లూ నాన్నగారు నా కిచ్చిపోయిన ఆస్తీ సంపదా ఇవన్నీ నా కనవసరం కొంచం డబ్బు మాత్రం తీసుకున్నాను

నాన్నగారికీ అమ్మగారికీ దణ్ణం పెట్టాలనిపించింది సూట్‌కేస్ క్రిందపెట్టి గోడకున్న అమ్మా నాన్నల ఫోటోలదగ్గరకెళ్ళి అంజలి ఘటించాను కనులు అవే మూతలు పడినాయి

అలా అయిదు నిమిషాలు గడిచాయేమో కళ్ళు తెరుద్దామనుకున్నాను గాని సాధ్యం కాలేదు ఎవరివో చేతులు వాటిని మృదువుగా మూసివుంచాయి

ఎవరో తెలుసు [ప్రేళ్ళతో ఆ చేతుల్ని విడిపించటానికి ప్రయత్నించాను
వొదలను "
"ప్లీజ్ శ్రీకాంత్,
నీకోసం వచ్చి యెంత ఆశాభంగంతో వెళ్ళిపోయానో తెలుసా? ఎక్కడి కెళ్ళావో చెబితే విడుస్తాను
ధైర్యంగా అబద్ధం చెప్పాను నీ దగ్గరకే నువ్వు లేవు కాసేపు అటూ ఇటూ తిరిగి వచ్చేశాను
చేతులు తీసేశాడు భుజాల వొదివి పట్టుకుని తనవైపు త్రిప్పుకున్నాడు "ఇద్దరం దాగుడుమూతలాడుతున్నామన్నమాట
అంతలోనే ఆశ్చర్యంగా అన్నాడు అదేమిటి? ఎందుకు కన్నీళ్ళు?
రుద్ధకంఠంతో కన్నీళ్ళా? తెలియదే జీవితంలోని ఫిలాసఫీ యీ కన్నీళ్ళే నేమో శ్రీకాంత్ అని చెప్పు ఏమిటి? అన్నాను
ఎమిటి?
అదే ఏమిటి?
ఇద్దరం ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకున్నాము నా కళ్ళకి అమాయకమైన పసిబాలుడిలా కనిపించాడు అనుకోకుండా ఇద్దరి పెదవులమీదికి నవ్వు వచ్చింది ఇప్పుడు జీవితం యెంతో హాయిగా స్వచ్ఛంగా వున్నట్లనిపించింది
అతని గుండెమీద వాలి తల దాచుకున్నాను అతని చెయ్యి నా వీపు నిమురు తోంది
సునీతీ! రేపు శుక్రవారం ముహూర్తం నిర్ణయించాను కళ్యాణమండపం బుక్ చెయ్యటం కూడా అయిపోయింది ఈ రెండు మూడు రోజులూ ఇలాగే దాగుడు మూతలాడుకుందాం తర్వాత అక్కడ ఇల్లు మన నివాసం ఇది విలాస కేంద్రం
ఏం చెప్పను? కరిగిపోవటం మినహా ఎమీ చేతకావటంలేదు
నా చెవిలో ఏదో చెపుతున్నాడు ఎక్కడో నిర్మలమైన లోకాల్లో విహరిస్తు న్నట్లుగా వుంది సూట్‌కేసు ఏమయిందో ఉన్నా దాన్నేం చెయ్యాలో పాలుపోవటం లేదు నా నిస్సహాయత నాకు తెలివచ్చింది

* * *

శుక్రవారం వచ్చింది సాయంత్రం ఆరుగంటలకి ముహూర్తం
ఆ రోజు ఉదయంనుంచీ నాకు శ్రీకాంత్ కనబడలేదు మధ్యాహ్నం ఫోన్ చేశాడు
సునీతీ! అద్భుతంగా అలంకరించుకోవాలి సరిగ్గా సాయంత్రం అయిదు గంటలకి వస్తాను—తీసుకెళ్ళటానికి ఎద్దంగా వుండు (శేషం)

మధురవాణి

వ్యాఖ్యాత కె వి నాగేశ్వరరావు

ఉపార్జితానాం విత్తానాం
త్యాగఏవహి రక్షణం
తటాకోదర సంస్థానాం
పరివాహ ఇవామ్భసామ్ 46

తటాకములోని నీళ్ళకు కలుజు రక్షణగా నున్నట్లు కూడబెట్టిన ధనమునకు దానమే రక్షణమగుచున్నది

ధానం ప్రియవాక్సహితం
జ్ఞానమగర్వం క్షమాన్వితం శౌర్యం
విత్తం త్యాగనియుక్తం
దుర్లభమే తచ్చతుష్టయంలోకే 47

మంచిమాటతో కూడిన దానము గర్వములేని జ్ఞానము క్షమతో కూడిన శౌర్యము త్యాగముతోకూడిన ధనము ఈ నాల్గును లోకములో లభించవు

నాప్రాప్యమభి వాఞ్ఛన్తి
నష్టం నేచ్ఛన్తి శోచితుమ్
ఆపత్స్వపిన ముహ్యన్తి
నరాః పణ్డిత బుద్ధయః 48

వివేకముగల బుద్ధిమంతులు దొరకని దానిని కోరరు పోయినదానికి విచారించరు ఆపదలయందుకూడ తెలివిని కోల్పోరు

నస్వల్ప మప్యధ్యవసాయ భీరోః
కరోతి విజ్ఞాన విధిర్గుణం హి
అంధస్యకిం హస్తతలస్థి తోఽపి
ప్రకాశయత్యర్థ మిహప్రదీపః 49

ప్రయత్నములేని వానికెంత విజ్ఞానమున్నను సుంతైనను గుణమునివ్వదు అంధునికి అరచేతిలో దీపమున్నను వస్తువులు కనిపించవుగదా।

సుఖమాపతితం సేవ్యం
దుఃఖమాపతితం తథా
చక్రవత్పరి వర్తన్తే
దుఃఖాని సుఖాని చ 50

ప్రాప్తించిన సుఖములను అనుభవించునట్లే వచ్చిన కష్టములను గూడ అనుభవించవలెను సుఖదుఃఖములు అనునవి చక్రమువలె తిరుగుచుండును

ఉత్సాహసంపన్న మదీర్ఘసూత్రం
క్రియావిధిజ్ఞం వ్యసనేష్వ సక్తం
శూరం కృతజ్ఞం దృఢసౌహృదంచ
లక్ష్మీః స్వయంయాతి నివాసహేతోః 51

ఉత్సాహముతో నుండువాడు కార్యమును త్వరగా నెరవేర్చువాడును మర్మము నెఱింగినవాడును సప్తవ్యసనములైన జూదము మొదలగు చెడుప్రవర్తన లేనివాడును శూరుడైనవాడును ఉపకారములను మరువనివాడును విడువక స్నేహముచేయు వాడును అయిన నరునియందు లక్ష్మీదేవి స్వయముగావచ్చి నివసించును

ధనవానితి హిమదోమేకిం
గతవిభవో విషాద ముపయామి
కరనిహత కన్దుకసమాః
పాతోత్పాతా మనుష్యాణామ్ 52

ధనముకల్గినపుడు గర్వపడరాదు అది పోయినపుడును బాధపడరాదు నరులకు సుఖదుఃఖములు చేతిలోని బంతివంటివి అవి వచ్చుచుపోవుచుండును

జనయన్త్యర్జనే దుఃఖం
తాపయన్తి విపత్తిషు
మోహయన్తిచ సంపత్తౌ
కథమర్థాః సుఖావహాః 53

సంపాదించునపుడు కష్టమును కల్గించునట్టివి నష్టములు సంభవించినపుడు దుఃఖమును కల్గించునట్టివి సంపదవున్నపుడు తెలివిని కోల్పోవజేయునట్టివి అయిన ధనములు సుఖములనీయజాలవు □

మెరుపు

వీరభద్రరావు పమ్మి

నేనక్కడకు చేరుకునేసరికి రాత్రి యేడు గంటలయింది అప్పటికే రాఘవ ఇంటిముందు కుర్చీలేసుకుని కూర్చుని వాళ్ళంతా నాకోసం ఎదురు చూస్తున్నారు

బ్రహ్మచారి లేటుగా రావడమేమిటి అన్నాడు కృష్ణ

పాపం—అతనికే ఎక్కువ పనులుంటాయి అంది అతనిభార్య శాంత

ఆ మాటకు రాఘవ—ఆయన భార్య పద్మ ఫక్కున నవ్వారు అక్కడున్న కొత్తమ్మాయి మాత్రం వచ్చే నవ్వును ఆపుకుంది ఆమె తన స్నేహితురాలు జ్యోతిగా పద్మ నాకు పరిచయం చేసింది ఆమెకూడా పద్మ కాలేజీలోనే లెక్చరర్‌గా పని చేస్తోంది ఆమె ఇల్లుకూడా ఆ కాలనీలోనే ఉందట

ఇంట్లోకెళ్ళి ఓ పళ్ళెనిండా వేరుశెనగ గింజలు ఓ సాసర్‌నిండా బెల్లంముక్కలు తెచ్చి టీపాయ్‌మీద పెట్టింది పద్మ

ఎంత వర్షాకాలమైనా ఇన్ని వేరుశెనగలు తించే పైత్యిస్తుంది అన్నాన్నేను

ఆమాత్రం తినకపోతే కథేం చెబుతారు— అంది శాంత

అంటే కథ చెప్పినందుకు ఇవ్వేనా? వేరే భోజనం వగైరా ఏమీ పెట్టరా? భయంగా అడిగాను

అవన్నీ కథ పూర్తయ్యాక— పద్మ అంది

"ప్రస్తుతం దేశానికి వీలాంటి వాళ్ళు కావాలి ఒక్కో కథకి ఓ క్కో పూట భోజనం పెడితే రచయితలు వేరే వుద్యోగాలు చెయ్యక్కరలేదు

నా మాటలకు అంతా ఫక్కున నవ్వారు

నాకు హైద్రాబాద్‌లో వున్న మంచి స్నేహితుల్లో పైనల్గురు ముఖ్యులు— శెలవురోజుల్లో వీలైనప్పుడల్లా ఎక్కడో అక్కడ కల్సుకుని కబుర్లు చెప్పుకుంటూ గడపడం మాకు రివాజు నేను అడపా దడపా కథలు రాస్తాను కాబట్టి నేను రాయబోయే లేక రాసినకథ చెప్తుంటాను

వర్షాకాలం మూలంగా ఆరుబయట కాస్త చలిగావుంది ఆ ఇంటి వీధిగుమ్మం పైనవున్న వందకాండిల్ బల్బు పేదవాడి న్యాయంలా జయించలేనని తెల్సీ పోరాడుతోంది ఇప్పుడెలావున్నా ఓ రాత్రివేళ విరుచుకు పడతామన్నట్టు మేఘాలు అటూ ఇటూ హడావుడిగా తిరుగుతున్నాయ్ ఆకాశంలో చుక్కలు మధ్యతరగతివాడి ఆశలాగ మిణుకుమిణుకు మంటున్నాయి

శాంత ఏదో మాట్లాడబోయింది

ఆగు! గురుడు సిగరెట్ ముట్టించాడు కథ మొదలౌతుంది అన్నాడు కృష్ణ

జ్యోతి నా ముఖంలోకి ఆశగా ఉత్సాహంగా చూసింది

* * *

నేను మధ్యప్రదేశ్‌లోని సాగర్‌యూనివర్సిటీలో ఎం ఎస్సీలోచేరి అప్పటికి నాలుగు నెలలయ్యింది అక్కడ హాస్టల్లో నాకున్న స్నేహితుల్లో మిశ్రా ముఖ్యుడు


అతను ఫిజిక్స్‌లో రిసెర్చ్ చేస్తున్నాడు మిశ్రా మంచి ఛెస్ ఆటగాడు నేనతని దగ్గర ఛెస్ నేర్చుకునేవాడ్ని

ఆరోజు ఆదివారం మధ్యాహ్నం మూడయ్యింది నేను మరో యిద్దరు ఫ్రెండ్స్ మిశ్రా రూంలో కూర్చుని ఛెస్ ఆడుకుంటున్నాం ఇంతలో హాస్టల్ రెండో అంతస్థులో పెద్దగా కేకలు అరుపులు వినబడ్డాయి ఏదో గొడవ జరుగుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది ఏమిటో చూద్దామని మేమంతా హడావుడిగా అక్కడకు పరుగెత్తుకెళ్ళాం

ఓ రూంముందు జనం మూగివున్నారు వాళ్ళమధ్య ఓ పదిహేడేళ్ళ కుర్రాడు భయం భయంగానిలబడున్నాడు అతని జుట్టు అంతా రేగిపోయివుంది నిద్రపోతున్న పులిని చీకట్లో తొక్కి- ఆది గాండ్రుమంటే బెదిరిపోయిన లేడిపిల్ల భయం అతని కళ్ళల్లో కనపడుతోంది

చావుకి బతుక్కి మధ్య సన్నటి తీగమీద నడుస్తున్న మనిషిలా అతను అసహనంగా వున్నాడు ఉరిశిక్ష తప్పదనుకున్న ముద్దాయి జడ్జిమెంటు వినడానికి నుంచున్నట్టు అతను చిరాగ్గా వున్నాడు

అతనికేం శిక్ష విధించాలా?—అని మిగతా వాళ్ళు వాదులాడుకుంటున్నారు ఇంతలో ఒకతను ఆ కుర్రాడి చెయ్యి పట్టుకుని "వీడు మా డిపార్ట్‌మెంటులో చదువుతున్నాడు—ఇలాంటి వెధవపనిచేసి మా ఫార్మసీ డిపార్ట్‌మెంటుకే నల్ల మచ్చ



లచ్చాడు కాబట్టి మా ప్రొఫెసర్ ఇంటికి తీసుకెళ్ళి తగ్గ శిక్ష వేయిస్తాం అన్నాడు-

అంతా సరేనన్నారు

నల్గురు కుర్రాళ్ళు అతన్ని యూనివర్శిటీ కాంపౌండ్‌లోనే ఉన్న ప్రొఫెసర్ ఇంటికి తీసుకెళ్ళారు

తర్వాత జరిగిన విషయం వాకబు చేశాం—

ఆ కుర్రాడి పేరు సక్సేనా

అతను అప్పుడే ఇంటర్ పాసయ్యి బి ఫార్మ్‌లో చేరాడు అతనూ హాస్టల్లో వుంటున్నాడు

ఆ రోజు పక్కరూంలో స్టూడెంట్ బాత్రూంకెళ్ళగా చూసి సక్సేనా అతని రూంలో చొరబడి పాతికరూపాయల దొంగతనం చేసాడు అతన్ని పట్టుకున్నారు

సక్సేనా చేసిన నేరం ఒప్పుకున్నాడు మరెప్పుడూ చెయ్యనని లెంపలు వేసుకున్నాడు—అయినా అతన్ని వాళ్ళు వదల్లేదు

మర్నాడు సాయంత్రం లాబ్‌నుంచి తిరిగొచ్చేసరికి బాగా లేటయింది

మిశ్రా హడావుడిగా నారూంకొచ్చాడు వస్తూనే "గొప్ప ఘోరం జరిగిపోయింది అన్నాడు

ఏమైంది? ఆత్రంగా అడిగాను

నిన్న సక్సేనాను వాళ్ళ ప్రొఫెసర్ దగ్గరకు తీసుకెళ్ళారుగా—

నేనేం చెయ్యలేను వైస్ ఛాన్సలర్ దగ్గరికి తీసుకెళ్ళండన్నాట్ట ప్రొఫెసర్

ఈ రోజు వైస్‌ఛాన్సలర్ దగ్గరికి తీసుకెళ్ళారు

"ఆ కుర్రాడుచేసిన నేరం మూలంగా మా డిపార్ట్‌మెంట్ పరువు పోయింది అతనిమీద కఠినమైన ఏక్షన్ తీసుకోవాలని గొడవపెట్టారట—

గట్టిగా పదిమంది అరిస్తే మన వి ఐ గార్కి దడ వస్తుందికదా — సక్సేనాను యూనివర్శిటీ నుంచి ఐదేళ్ళ పాటు బహిష్కరిస్తూ ఆర్డర్స్ వేసాడు

పాపం ఆ కుర్రాడి జీవితం నాశనమై పోయింది

మిశ్రా ఎంతో బాధపడుతూ చెప్పాడు

అతని మాటలు విని నేను నిశ్చలంగా ఉండిపోయాను

నోట మాట రాలేదు ఏం చెయ్యడానికీ తోచలేదు

"నేనూ మిశ్రా సక్సేనా రూంకెళ్లాం-

అప్పటికే బాగా చీకటి పడింది

సక్సేనా రూం తలుపు గెంటి లోపలికెళ్ళాం

గదంతా ఏడుపులా చీకటిగా వుంది


సన్నగా మూలుగు మాత్రం వినిపిస్తోంది

లైటు వేశాను

సక్సేనా తలగడలో తలదూర్చి ఏడుస్తున్నాడు

అలికిడికి లేచి కూర్చున్నాడు నేనూ మిశ్రా మంచంమీద అతని పక్కనే కూర్చున్నాం సక్సేనా కిటికీలోంచి శూన్యంలోకి నిరాశగా చూస్తున్నాడు

ఏం మాట్లాడాలో ఎలా మాట్లాడాలో-అసలు సంభాషణ ఎలా మొదలెట్టాలో తెలియలేదు శవంలేచిన ఇంట్లో వాళ్ళని పరామర్శ చెయ్యడానికి వెళ్ళినట్టు ఫీలవుతున్నాం మేం—



మా మధ్య నిశ్శబ్దం కాలాన్ని మింగుతోంది

మరింక ఇప్పుడేం చెయ్య దల్చుకున్నావ్ ? అన్నాను ఎటో చూస్తూ

అతను కుళ్ళి కుళ్ళి ఏడవడం మొదలెట్టాడు

ఆ ఏడుపుతో అతని వంట్లో నరాలు పుటుక్కున తెగిపోతాయేమో ననిపించింది

బల్లి కడుపులోకిపోయిన దీపంపురుగు ఆక్రందన సింహానికి ఎదురుబడ్డ మేక ఎల్ల కాళ్ళ వణుకు అతని ఏడుపులో స్పష్టంగా తెలుస్తున్నాయ్

తల్లి తండ్రి సమాజం దైవం ఎవ్వరూ తీర్చలేని బాధను ఏడుపు పోగొడుతుందేమో ననిపించింది ఏడుపు మనిషికి ఎంత చక్కటి వరం ? ఏడుపు అతన్ని తల్లిలా వళ్ళో దాచుకుంది స్నేహితురాలిలా కౌగిలించుకుంది

యూనివర్శిటీవాళ్లు అతని కిచ్చిన రస్టికేషన్ ఆర్డర్ చూశాను అతన్ని యూనివర్శిటీనుంచి బహిష్కరించినట్టు దేశంలో అన్ని యూనివర్శిటీలకు తెలియబరుస్తారు అంటే సక్సేనా మరో ఐదేళ్ళపాటు ఈ దేశంలో ఎక్కడా చదువుకోలేడు

ఐదు సంవత్సరాలు పూర్తయేసరికి అతనికి చదువుకోవల్సిన అవసరం వుండదనుకుంటాను అతనప్పటికి జీవితంలో స్థిరపడిపోవడమో నాశనమైపోవడమో జరిగిపోతుంది

సక్సేనా ఇంటికి వెళ్ళిపోవడానికే నిశ్చయించుకున్నాట్ట

మరి డబ్బుందా? అనడిగాను

ఉంటే అలాటి పనెందుకు చేస్తాను? అని తిరిగి ప్రశ్నిస్తాడనుకున్నాను

కాని అలా అనలేదు లేదనిమాత్రం చెప్పాడు

నేను మిత్రాకలిపి ఓ యాభై రూపా యలు సర్దాం అదతను ఇంటికి వెళ్ళ టానికి సరిపోతాయి

ఆరాత్రి నాకు చదవ బుద్ధికాలేదు చాలాసేపు ఆ కుర్రాడిగురించే ఆలోచిస్తూ నిద్రపోయాను

సక్సేనా బంగారు భవిష్యత్తుకోసం కలలుకన్న అతనితండ్రి గుండాగి చచ్చి పోయినట్టు అతని చదువుకోసం కూలి పనులు చేసే అతని తల్లికి ఎచ్చెక్కినట్టు పీడ కలొచ్చిందినాకు

ఏమైతేనేం అతని భవిష్యత్తు శూన్యమై పోయింది

* * *

వీధిలో రెండు కరెంటు తీగలు కల్సు కుని తోరణంలా మంట పుట్టింది

చటుక్కున కరెంటు పోయింది

కథ చెప్పడం ఆపి ఎగరెట్ ముట్టిం చాను

తర్వాతేం జరిగింది ఆత్రంగా అడి గింది శాంత

ఆమెకు కథలు వినడమన్నా చదవడ మన్నా మహాయిష్టం కృష్ణ కథలు రాయడు చెప్పడు (అయినా వాళ్ళ దాంపత్యం అన్యోన్యంగానే సాగుతోంది అదివేరే విషయం)

ఉండవోయ్ ఏమిటా బంగారు అంది పద్మ

వాళ్ళమాటలు వినబడుతున్నాయి తప్ప ముఖాలు కనబడ్డంలేదు

ఆకాశం మబ్బుల దురాక్రమణ ఎక్కు వవుతోంది చుక్కలు అపజయంపొందిన సైనికుల్లా పారిపోయాయి

పద్మ రెండు కాండిల్స్ వెలిగించి తెచ్చి టీపాయ్‌మీద పెట్టింది

ఇహ మొదలెట్టు అన్నాడు రాఘవ

జ్యోతి చటుక్కున నా మొహంలోకి చూసింది ఆమెకు కథమీద యెక్కువ శ్రద్ధ వుందనిపించింది

* * *


మర్నాడుదయమే నేను డిపార్ట్ మెంటుకి వెళ్ళిపోయాను తిరిగొచ్చేసరికి ఐదయింది మిత్రా రూంకెడితే ఇంకా రాలేదని తెల్సింది

సక్సేనా గురించి వాకబు చేశాను అతనారోజు వాళ్ళ వూరు వెళ్ళిపోయినట్టు తెల్సింది

రూంకెళ్ళి తీరికగా పేపరు చూస్తు న్నాను అందులో ఓ వార్త నన్నాకర్షిం చింది

మధ్యప్రదేశ్‌లోని చంబల్ లోయలో ఎన్నో సంవత్సరాలనుంచి నిగూఢంగా వుంటూ హత్యలు దోపిడీలు చేస్తున్న బందిపోట్లు కొందరు గాంధీగారి విగ్రహం ముందు ఆయుధాలు విసర్జించి ప్రభుత్వానికి లొంగిపోయారు వారలా లొంగిపోతే వారికి కొన్ని సదుపాయాలు సమకూరుస్తా మని ముందే హామీనిచ్చారు

వాళ్ళు అంతవరకు దోచుకున్న బంగారం డబ్బు అవి పోగొట్టుకున్న వారికిగాని—ప్రభుత్వానికిగాని ఇవ్వనక్కర లేదు బందిపోట్ల కుటుంబాలకు అంత క్రితం వారివల్ల నష్టపోయిన కుటుంబాల నుంచి ఏ ప్రమాదమూ రాకుండా ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది వాళ్ళ పిల్లలు చదువు కుంటే స్కాలర్ షిప్పులివ్వబడతాయి వారిని జైల్లో రాజకీయ ఖైదీలతోపాటు



సమంగా చూస్తారు ఋజువులు సాక్ష్యాలు ఉన్న కేసులు తప్ప—చిన్నచిన్న కేసుల గురించి ప్రభుత్వం పట్టించుకోదు

పై కండిషన్లకు అంగీకరించి కొందరు బందిపోట్లు ప్రభుత్వానికి లొంగిపోయారు

వాళ్ళు ఎన్నో హత్యలు దోపిడీలు మానభంగాలు చేసారు ఎంతోమంది స్త్రీలను చెరపట్టారు మరికొందరి నుదుట కుంకుమ చెరిపేశారు కొంతమంది వృద్ధ మాతల కడుపులో చిచ్చుపెట్టారు కొంతమంది పిల్లలకు తండ్రంటే ఎలా వుంటాడో తెలియకుండా చేసారు

స్త్రీలను మానభంగం చేసి వికసించిన పువ్వుల్లాంటి వాళ్ళ జీవితాలను నలిపేశారు వారిలో కొంతమంది పతితలై వుండొచ్చు కొంతమంది అవమానాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకుని వుండొచ్చు మరి కొంతమంది అయిన వాళ్ళందరి చేతా తిరస్కరింపబడి కూటికోసం వళ్ళమ్ముకుని బతుకుతుండవచ్చు


నరరూప రాక్షసుల్లా ఆ ప్రాంతాలన్నిటినీ భయోత్పాదంతో నింపి—మానవత్వానికి మాయని మచ్చతెచ్చి ఒక్కొక్కడు ఒక్కొక్క హిట్లర్‌లా ప్రవర్తించిన వాళ్ళపై అంత క్షమా?

పదిహేడేళ్ళ కుర్రాడు తెలిసో తెలియకో అవసరంవల్లో పాతికరూపాయలు దొంగతనం చేస్తే — అతని జీవితానికి సరిపడినంత శిక్షా?—

ఒకే న్యాయ వ్యవస్థలో ఒకే సాంఘిక న్యాయం కింద బతుకుతున్న వీళ్ళిద్దరిమధ్య ఎంత తేడా?

చేసిన నేరాన్నిబట్టి శిక్ష — అన్న సామాజిక సూత్రం వీరిద్దరికీ చెరో రకంగాను వర్తిస్తుందా?


గంగ, యమున, సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం
"త్రివేణి" వక్కపొడి
TRADE MARK
Regd No 169505
TRIVENI
PARIMALA
NUT POWDER
PHONE-270
తయారుచేయువారు..
త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ
మేనేజింగ్ పార్ట్నర్.... దోసు వెంకటసుబ్బారావు....
పోర్టురోడ్ .... మచిలీపట్నం (ఆంధ్ర)
బ్రాంచీలు హైదరాబాద్, సికింద్రాబాద్, ఏలూరు, కాకినాడ, గుడివాడ, విజయవాడ



ఇప్పటికీ నాకీ ప్రశ్నలకి సమాధానం దొరకదు సక్సేనాను తల్చుకుంటే అతని భవిష్యత్తు శూన్యమైపోయింది అతని జీవితం నాశనమైపోయింది—అని తలుచుకున్నప్పుడల్లా నేను వణికిపోతాను ఎండిపోయిన ఆకులా వణికిపోతాను

* * *

కథ పూర్తయ్యింది

ఈదురు గాలి రయ్‌మని వీచింది టీపాయ్ మీదున్న రెండు కొవ్వొత్తులు ఒకేసారి ఆరిపోయాయి ఆ చీకట్లో ఎటు చూసినా శూన్యమే ఎవ్వరూ మాట్లాడ లేదు

కథవిన్న వాళ్ళ మొహాల్లో భావాలు చదువుదామంటే ఎవరి మొహాలు నాక్కన బడ్డం లేదు

అక్కడి నిశ్శబ్దం నాకు చిరాకు తెప్పిస్తోంది

"తన భవిష్యత్తు శూన్యం కాకూడదని ఆనాడే నిర్ణయించుకుంటే అతనో పని చేసుంటాడు

ఆ మాటలన్న గొంతు నాకు కొత్త కాబట్టి జ్యోతి అందని వెంటనే కనిపెట్టాను

ఏం చేసుంటాడంటారు? చాలా ఉత్సాహంగా అడిగాను

"అతనూ చంబల్ లోయకు వెళ్ళుంటాడు —


తడుముకోకుండా చెప్పింది

ఆకాశంలో పెద్ద మెరుపు మెరిసింది

అంత చీకట్లో అంత కాంతిని ఒక్కసారిగా భరించలేకో తెలియదు ఆ మాటల వెనకాల భావానికో తెలియదు కాని నేను మాత్రం విపరీతంగా భయపడ్డాను

* * *

[సక్సేనా లాంటి ఓ దురదృష్టవంతుడికి] □□


billyboy
SUITINGS
AARBEELON SILKMILLS
BOMBAY-400 068

ఆడదాన్ని ఉద్ధరించాలా? ఎందుకు? ఎలా?

మునిసిపల్ ఆఫీసులో పదకొండు గంటలు కొట్టేరు

మూడొంతులు ఆకాశం నల్లముసుగేసుకుంది ఓ మూలమాత్రం ఒంటిచంద్రుడు బిక్కుబిక్కు మంటున్నాడు కారుమబ్బు దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న నక్షత్రాల్ని చూసిన చంద్రుడికి చాలా కోపం వచ్చింది ఒక్కరు అయినా సాయం ఉండకూడదూ ఆడవాళ్ళంతా యింతే సెల్ఫిష్ ఫెలోస్ ఎప్పటికి తెల్లారుతుందో!

"అబ్బ! పదకొండైనా పిల్ల యింకా ఇంటికి రాలేదేం చెప్మా అనుకున్నారు అనసూయమ్మగారు

"ఇంత రాత్రివరకు ఎక్కడా ఎప్పుడూ ఉండడం అలవాటులేదు ఏమైందో ఏమిటో?" సన్నగా భయం వేసిందావిడకి

కాలంలో వున్న ఆడపిల్లని ఆఫీసులంట పంపిస్తేగాని గడవని కాలం వచ్చింది అసలే రోజులు బావుండేవు మనసు నిలవడంలేదావిడకి


అమ్మలూ అక్కయ్య యింకా రాలేదు ఓసారి చూసొద్దావుటే పక్కన పడుకున్న రెండో కూతుర్ని లేపేరు రెప్పలు లేవడంలేదు రెండో కూతురికి అమ్మకంతా చాదస్తం భయమూను అక్క చిన్నపిల్లా ఏమిటి?

వస్తుందిలే ఏ ఫ్రెండుతోనో సినిమాకి పోయివుంటుంది పడుకో" కళ్ళు మూసుకునే అభయం యిచ్చింది ఆ పిల్ల అభయం అనసూయమ్మగారి భయం తగ్గించలేదు

అన్నంతిని అరగంటైనా కాలేదు కడుపులో ఒకటే మంటగావుంది లేచి రెండు గ్లాసులు మంచి నీళ్ళు తాగినా మంట తగ్గలేదు

పిచ్చిపిల్ల తండ్రి పోయినదగ్గర్నుంచి తనే లాక్కొస్తోంది యీ బండిని అప్పట్లో సరదాకు నేర్చుకున్న టైపు యిప్పుడు అన్నం పెడుతోంది లేకపోతే నలుగురు పిల్లలు తను రోడ్డుమీద ఉండేవారు ఆ వయసుపిల్లలంతా పెళ్ళిళ్ళు చేసుకొని లక్షణంగా కాపరాలు చేస్తున్నారు ఈ పిల్లలంతా పెరిగేదెప్పుడు? అది పెళ్ళి చేసుకునేదెప్పుడు? కూతురిమీద జాలేసిందావిడకి

బీనా దేవి


కొనుగోలుదారుల సంతృప్తియే
మా ఆశయం
అశోక్
స్టోర్సు
* బీసెంటురోడ్
* విజయవాడ-2.
సరసమైన
ధరలు,
గ్యారంటీగల
వస్త్రములు,
సరికొత్తడిజైనులు
గల
పట్టుచీరెలకు
మాప్రత్యేకత।

"ఆలశ్యం అయిపోయిందని ఏ ఫ్రెండింట్లోనో వుండిపోయివుంటుంది" అని తనకితనే నచ్చచెప్పుకుని నడుం వాల్చబోయిన సమయంలో "లేదు అన్నట్టు తలుపు చప్పుడైంది

గుమ్మంలో నిల్చున్న నలుగురిని చూడగానే ఆవిడ గుండె గుభేలుమంది! ఎవరు కావాలి అన్నమాట పెదవి చివరే ఆగిపోయింది వాళ్ళు గాయత్రిని తీసుకొచ్చి లోపల మంచం మీద వెయ్యగానే

గొల్లుమన్లేదావిడ అసలు కంట నీరు రాలేదు

అల్లప్పుడెప్పుడో అతను తాగివచ్చి తనని తన్నబోయి కాలుజారి కత్తిపీట మీద పడి కాటికి వెళ్ళిపోయినప్పుడూ కంట నీరు రాలేదు ఆ తరవాత ఆర్నెల్లకి పుట్టిన పసిముండకి జబ్బుచేస్తే డబ్బు చేతిలో పెడితేగాని మందివ్వని డాక్టరు ఆ పిల్లని తండ్రిదగ్గిరికి పంపించేసినప్పుడూ కంట నీరు తిరగలేదు

ఆ మంచంమీదున్నదెవరు?

"అమ్మా నీకేం భయంలేదు తన వాళ్ళని పోషించుకోవడానికికొడుకైతేనేం కూతురైతేనేం! కూలి చేసేనా సరే మిమ్మల్ని పోషిస్తాను అని తనకి ధైర్యం చెప్పిన గాయత్రేనా?

ఇరవై ఏళ్ళు గుండెల్లో పెట్టుకొని పెంచిన బంగారు తల్లేనా?

ఈవేళ కొంచెం ఆలశ్యమైంది ఈ మాత్రానికే యింత భయపడతావా? అంటూ తన దగ్గరికి రాదేం?

ఏమైంది? ఎవరూ మాట్లాడరేం?

సాయంత్రం సడన్‌గా గుండె నొప్పి అంది హాస్పటల్‌కి తీసికెళ్ళేం ఐయామ్ సారీ లాభం లేకపోయింది మాట్లాడేడు ఒకతను

అతను గాయత్రి బాస్

చేతులెత్తి దణ్ణం పెట్టిందావిడ

ఆస్పత్రికి తీసికెళ్ళేడుగాని ఆయుర్దాయం పొయ్యగలడా?

కాని ఎప్పుడూ తలనొప్పి కూడా ఎరగదే పొద్దున్న పదిగంటలకి ఆఫీసుకి వెళ్తున్నప్పుడు బాగానే వుందే!

ఔను అప్పుడేవిటి? సాయంత్రం ఆఫీసు అయ్యేవరకూ బాగానేవుంది

ఈ వెధవ్వర్షంలో ఇంటికెలాగ వెళ్ళడం? అని బెంగ పెట్టుకుంది కూడా ఆ తరవాత నేనూ అటే వెళ్తాను మీ ఇంటి దగ్గర డ్రాప్‌చేస్తాను రా అన్న బాస్ మాటకి థాంక్యూసర్ అని పైకి అన్నా మనసులో అతన్ని అభినందించింది

ఎంత మంచివాడు కాకపోతే ఆఫ్టరాల్ టైపిస్టుని అతని ఎగరెట్టు ఖర్చుపాటి లేదు తన జీతం—ఆఫీసర్ని అన్న గర్వం లేకుండా తన కార్లో లిఫ్టుయిస్తాడు!

జస్ట్ ఫైవ్ మినిట్స్ ఇప్పుడే వస్తాను కూర్చో అని అతను ఓ గెస్ట్ హౌస్ దగ్గర కారాపితను ఆ వరండాలో కూర్చున్నప్పుడూ బాగానేవుంది

లోపలికెళ్ళిన బాస్ అయిదారు నిమిషాల్లో రాలేదు ఇదిగో ఈ ఒక్క రౌండు అంటూ అతన్ని ఆపేశారు లోపలున్న నలుగురు ఫ్రెండ్సు ఒకతను డాక్టరు నారాయణరావు! ఒకతను కంట్రాక్టరు కామేశం మూడోవాడు ఇంజనీరు ఆనందరావు నాలుగోవాడు లెక్చరర్ మాణిక్యాలరావు



మీ అందానికి తగిన
మిల మిల మెరిసే చీరెలు!
కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, ఆరణి. పట్టు చీరెలు!!
వేలకొలది రకములు
గ్యారంటీ వెండి
జరీతో తయారైనవి
లభించును
లక్ష్మీ
జనరల్ స్టోర్స్
గవర్నరుపేట, విజయవాడ-2
గ్రామ్స్: శిల్పా, ఫోన్: 73467, 77052

అరగంటైంది గంటైంది

"వర్షం కొంచెం తగ్గినట్టుంది అతన్తో చెప్పి నడిచిపోతే బావుండును అనుకుంది గాయత్రి

"అమ్మాయి వుంటే బావుండును అన్నాడు కావేశం

బైటుంది అన్నాడు మూడోరౌండు మత్తులో బాస్

భేష్ అన్నారు నలుగురూ

బాస్తో చెప్దామని గదిలోకి వెళ్ళిన గాయత్రి మళ్ళీ బైటికి రాలేదు

ఓ తల్లి కడుపులో పేగు మెలి తిరిగింది

జాతస్య మరణం ధృవం అన్న వేదాంతం అందరికీ తెలుసు

చావులు ఎన్నో రకాలు ఏక్సిడెంట్లు జబ్బులు హత్యలు యివన్నీ అందరికీ సమానమే

కాని గాయత్రి చావులాంటిది స్త్రీలకి ప్రత్యేకం కాలేజీల్లోను ఎటీబస్సుల్లోను సినిమా హాల్సులోను స్త్రీలకి సీట్లు ప్రత్యేకం వుంటున్నట్టే యీ చావు కూడా స్త్రీలకే ప్రత్యేకం

ఇలాంటి భయంకరమైన చావు మగవాడికి ఎప్పుడైనా విన్నారా?

ఆడదానికి చదువుకోవడానికి కాలేజీలు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు యివ్వగానే సరి కాదు అవి ఉపయోగించుకునే అవకాశాలు యివ్వండి


సాధారణంగా ఏ ఆడదీ అవసరంలేక పోతే ఉద్యోగం చెయ్యదు చెయ్యడానికి యిష్టపడదు డబ్బు పులిఎపోయి ఇంట్లో పనిలేక కేవలం ఫేషను కోసం ఉద్యోగాలు చేసే ఆడవాళ్ళు లేకపోలేదు అయితే వాళ్ళమీద ఈగఎల్ల కూడా వాలదు దోమ గుడ్డుకూడా పెట్టదు

దేశంలో గాయత్రి చావులాంటివి తరచు వినిపిస్తూనే వుంటాయి మగ మహారాజులందరికీ ఒక అతిచిన్న మనవి మీ అవసరాలకి సరదాలకి కావాలనుకుంటే మీరు తయారుచేసిన అభాగ్యులు ఎందరో ఉన్నారు అంచేత పెళ్ళి అనవసరంగా పెళ్ళికావలసిన అమ్మాయిల్ని వాళ్ళమీదే బతికే వాళ్ళ కుటుంబాన్ని ఒకే సారి చంపేకండి వాళ్లు మీకెప్పుడూ ఎలాంటి బాధ కలిగించరు కలిగించలేరు మీక్కావలసింది కేవలం ఒక ఆడపు అయినప్పుడు యిదివరకే సమస్తం చందే కాని వొట్టిశరీరం మాత్రమేవున్న మీ బొమ్మలు చాలవా? లేకపోతే మిమ్మల్ని కట్టుకున్నదీ ఆడదేకదా పాపం! ఆవిడ కూడా మీరు ఏ పరిస్థితిలో ఇంటికొచ్చినా ఏం? ఏం? అనదు ఏది యిమ్మన్నా కాదనదు లేదనదు అంచేత ఆ పుచ్చుకొనేదేదో ధైర్యంగా ఇంటిదగ్గరే పుచ్చుకోండి మీరు మందు స్విమ్మింగ్ పూల్లో యీత కొట్టినా మీ ఆవిడ ఏం అనదు నాది హామీ ఆవిడ పవిత్ర భారత నారీమణి అంతేకాని అభం శుభం తెలీని ఆడపిల్లల్ని నిష్కారణంగా చంపేకండి

ఆడదానికి మంచిబతుకు యివ్వక పోయినా కనీసం మంచి చావైనా ఇవ్వండి

(గమనిక ఈ మహాజ్యోతిలో నేను రాసేవి అందరు మగవాళ్ళకీ వర్తిస్తాయనుకుంటే అది పొరపాటే మొగాళ్లలోనూ వుంటారు మహానుభావులు) □

శ్రీశ్రీ నిర్వహించు పదబంధ ప్రహేళిక



ఆధారాలు

అడ్డం

1 ——అంటే మనమే!

4 విప్లవాల తల్లి

7 ఈమె అగ్నిప్రవేశం ఒక కావ్య వస్తువు

9 పొడి పొడిగా నవ సమాజం!

11 మునితో సాయంత్రం

12 ఇదిలేని ప్రపంచం ఎప్పుడో?

14 సృష్టిలో తీయనిది

15 రాత్రి లేదా త్రిరా

16 ఒక ఎనీగేయం మొదలు

17 గ్రాంధికంలో చేస్తుంది

19 అంగి

22 వాడు వీడు కావాలంటే వాపీ వెళ్ళిపో

23 సాహిత్య సంస్థలో పోతేనేమి!

25 సాము

26 దున్నపోతు

నిలువు

1 కాదు (పువ్వు) కాదు
3 ఒకటి కంటె రెండు నయం
4 ఒక రాగం
5 చెవికి అలంకారం
6 వేదాలలో చెట్టు
8 మనదేశంలో రాష్ట్రం
10 వర్త్తికా వజీర్? ఒక యింటిపేరు
11 మృకండుసూ
13 you know కాదు యూ నో
16 అణాలో భాగం
18 చెప్పు
20 కోటవాకిలి
21 మూలధనం బురదేనా
23 చేసేది కోతి
24 ఈ దానం తలా ఎడికెడు

నవంబరు సమాధానాలు

అడ్డం 1 నాజూకు 4 అవడి 7 దండకవి 9 పోక 11 గోకు 12 తిరుగు 14 చీకులు 15 పదార్లు 16 మనికి 17 కష్టమా 19 నది 22 మిత్ర 25 కాలణా 26 దక్కుడు

నిలువు 2 జూదం 3 కుదతా 4 అవిరి 5 వలె 6 కపోతి 8 అకులు 10 కరుణానిది 11 గోకులాష్టమి 13 వేదాన్తి 16 మనవి 18 మాత్రలు 20 అరాణా 21 దురద 23 ఎల 24 ముక్కు

నిబంధనలు గమనించండి !

పదబంధ ప్రహేళిక కొట్టివేతలు దిద్దుబాట్లూ లేకుండా పూర్తిచేసి డిసెంబర్ 1 తేదీలోపు మాకు చేరునట్లు పంపండి తెల్లకాగితం మీద గళ్ళుగీసి పూర్తిచేసి పంపిన ఎంట్రీలు చెల్లవు ఎంట్రీలు పంపువారు వారి పూర్తి చిరునామా ఎంట్రీపైనే రాసి పంపాలి ఆల్‌కరెక్ట్ ఎంట్రీకి రు 50/ బహుమతి ఒకటికి మించి ఆల్ కరెక్ట్ ఎంట్రీ వొచ్చినప్పుడు బహుమతి సొమ్ము విజేతలకు సమానంగా పంచబడుతుంది ఆల్‌కరెక్ట్ ఎంట్రీ ఒకటీ రాకపోతే బహుమతి సొమ్ము పైనెల బహుమతి సొమ్ముకు కలిపి అందజేయబడుతుంది

నవంబరు పదబంధ ప్రహేళిక ఫలితం

ఆల్‌కరెక్ట్ ఎంట్రీ ఒక్కటీ రాలేదు

ఈనెల బహుమతి

జాక్‌పాట్ రు **150/-**

మీ ప్రశ్నకు మా
మా ప్రశ్నకు మీ **జవాబు**
నిర్వహణ ధనికొండ హనుమంతరావు

బి రాజ్యలక్ష్మి విశాఖపట్టణం

కొందరు ప్రతి పుస్తకాన్ని అంటే కనబడ్డ చిత్తుపేపరుతో సహా చదివేస్తారు మరికొందరు చదవందే నిద్రే రాదంటారు కొందరికి చదవందే తోచదంటారు ఎన్ని పుస్తకాలు చదివినా మనిషిలో మార్పుగాని అభిప్రాయాలుగాని మారవు పుస్తకం మూయగానే ఆ సంఘటనలు ఆ మాటలు మరిచిపోయామంటారు మరి పుస్తకాలు చదివేది కాలక్షేపం కోసమంటారా? అసలు పుస్తకాలు ఎందుకు చదవాలి?

(25 రూపాయలు బహుమతి పొందిన ప్రశ్న)

చదవటం అలవాటయ్యాక క్రమంగా అది వ్యసనంగా మారుతుంది చదవందే ఉండలేని పరిస్థితి ఏర్పడుతుంది చదివే దాంట్లో నూటికి 90 వొంతులు చెత్త మిగిలిన 10 వొంతులకోసం మొత్తం చదువుతేనేకాని కుదరదు మంచి రచన హృదయాన్ని కదిపి ఆలోచనల్ని రేపే దిగా ఉంటుంది అలాటి రచన చదువుతే అందులోని సంఘటనలు కలకాలం గుర్తుంటవి మంచి మాటలు జ్ఞాపకం ఉంటవి పుస్తకం మూయగానే అంతా మరిచిపొయ్యే రచన చెత్త రచన పాఠకుని మనసును ఆకట్టుకోలేని రచన మంచి రచనలు చదివి విజ్ఞానంపొంది ఆలోచనా సరళులు మార్చుకొని ఆలోచనలుచేసి కుతర్కం విసర్జించి జీవిత విధానంలో మార్పులు తెచ్చుకునే అవకాశం తప్పక ఏర్పడుతుంది

ఈ శీర్షికలో పాఠకుల ప్రశ్నలకు ప్రముఖ రచయిత శ్రీ ధనికొండ హనుమంతరావు సమాధానాలిస్తారు సీరియస్ ప్రశ్నలకు సీరియస్ సమాధానాలతో పాటు చిలిపి ప్రశ్నలకు చురకలంటిస్తారు కూడా (నో అఫెన్స్ ప్లీజ్) ఉత్తమ ప్రశ్నకు రు 25/ బహుమతివుంది అంతేకాదు ప్రతినెలా పాఠకులను శీర్షికా నిర్వాహకులు ఒక ప్రశ్న వేస్తారు ఆ ప్రశ్నకు వచ్చిన సమాధానాలలో ఉత్తమమైనదానికి రూ 25/ బహుమతివుంది ఒకటికి మించి సంతృప్తి కరమైన సమాధానాలున్నచో బహుమతి సొమ్మును పంచి ఇవ్వడం జరుగుతుంది

ప్రశ్నలూ జవాబులూ కూడా వీలయినంత వరకూ పోస్టుకార్డు మీదనే రాసిపంపండి మీ పూర్తి చిరునామా ఇవ్వటం మరువకండి ప్రతినెలా ఒకటోతేదీ వరకూ వచ్చే ఎంట్రీలు పరిశీలనలో కొస్తాయి ఆ తర్వాత వచ్చే ప్రశ్నలు మాత్రం తరువాతి నెలకు పరిశీలిస్తాము

వచ్చే నెలకు ప్రశ్న:
ఏది పోగొట్టుకుంటే జీవించటం దుర్లభమౌతుంది? ఎందుకని?

ప్రశ్నకు జవాబు:

ప్రపంచంలో నీవు ఎవరినైనా మోసం చేయగలవేమో కాని, నిన్ను నీవు మోసం చేసుకోలేవు. ఎందుకంటే నిన్నుగూర్చి నీకు సంపూర్ణంగా తెలుసు. తెలిసిన వాణ్ణి మోసం చేయటం అసంభవం.

ఈ జవాబుకు దరిదాపుల్లో ఉన్న యీ కింది అయిదుగురికీ బహుమతి మొత్తం పంచబడుతుంది:

1. జిల్లుడుమూడు ఋషి, శ్రీకాకుళం. 2. ఎ. సీతామనోరమ, రోర్‌కేలా.
3. కె. గోపాలకృష్ణయ్య, డొంకరాయి. 4. ఎం. శ్రీనివాసరావు, అమలాపురం.
5. ఎస్. రవికుమార్. పార్వతీపురం.

రాగతిరమ, విశాఖపట్టణం.

జీవితంలో ఎక్కువ కష్టాలు, ఎదురు దెబ్బలు రుచిచూపి, అనేక అనుభవాలు జీర్ణించుకున్న రచయిత కలం నుండే ఉత్తమ సాహిత్యం సృష్టించబడగలదని నా ఉద్దేశ్యం. దీనిపై మీ అభిప్రాయం.

నూటికి నూరుపాళ్ళు నిజం. కష్టాలు ఎదురైనప్పుడే ఆలోచనలు రేగుతవి. ఎదురైన సమస్యను గూర్చి అన్ని కోణాల్లోనూ ఆలోచించటం జరుగుతుంది. ఆ మధనంలోనే సత్యం బైటపడి ఆ సాహిత్యం ఉత్తమంగా రూపొందే అవకాశం ఉంటుంది.

పూర్వపు కవులు వారి తొలి రచన వారి వారి ఇష్టదైవాలకు అంకితం చేసేవారు. మరి మీ తొలి రచన ఎవరికి అంకితం చేశారు?

పాఠక మహాశయులకు!

ఆర్. పురుషోత్తమరావు, బోనకల్లు.

ఇంటికొక 'సాహిత్య కార్ఖాణ' వెలపి ఉత్పత్తి చేస్తున్న సరుకునంతా 'అచ్చోసి' జనం మీదికు వదలటానికి ఊరుకోక 'పత్రిక' కుక్క గొడుగుల్లా లేస్తున్నాయి. వీటిలో ఏదని కొని చదవాలి?

మీరు ఏది బాగుందనుకుంటే అదే కొని చదవండి. పాఠకుల ఆదరణ లేని పత్రికలు, వాటంతటవే నిలిచిపోతవి.

బి. శ్రీనివాసులురెడ్డి, ఎడవలూరు.

'ఆదరించేవారు అరుదై, ఎదిరించేవారు ఎక్కువైపోయారు' ఏమి చేయడం?

ఎందుకనో ఆలోచించండి. మీ ప్రవర్తనలో మార్పులుఅత్యవసరమనుకుంటాను. వాటిని మీకు మీరుగానే ఆచరించాలి.

బి. సామ్రాజ్యలక్ష్మి, తెనాలి.

ఎంతటి వారలైనా కాంతలకు దాసులే అన్న సత్యం మీ మగవారికి తెలియదా? మరి తెలిసికూడా ఎందుకు యింత అహంభావం? అధికారం?

కామం అనే పొర ఉన్నంతసేపే మగవాడు కాంతకు దాసుడు. అది విడిపోతే

కాంత అతన్నేమీ చేయలేని అశక్తురా లవుతుంది. మేనకను మోహించిన విశ్వామిత్రుడు, ఆ మోహం చల్లబడగానే ఆమెను విడిచిపెట్టిన విషయం మీకు తెలుసుకదా! ఇక అహంభావమంటారా— అది అతని పిచ్చి. అధికారం అని మోస పోతున్నాడు. నిజమైన అధికారం కాంత లోనే వుంది. ఆ వ్యామోహంలోనే మగాణ్ణి కట్టి ఉంచడం ప్రతి స్త్రీకి తెలిసివ చిట్కాయే!

బి. శ్రీధర్, హైదరాబాద్.

నేను ఎటువంటి ప్రశ్న వేస్తే మీరు జనవరి నెలకు ఉత్తమప్రశ్నగా ఎన్ను కుంటారు?

ఉత్తమప్రశ్న వేయగలిగితే!

సుప్రజ, కాకినాడ-2.

తన ఎదుటనున్న మనిషిని మనిషిగా గుర్తించని ఈ మానవుడు దేవుడనే వాడ్ని హెచ్చుగా ఆరాధిస్తాడు— ఎందుకని?

దేవుడు ఎదుట లేడు కనుక!

ఎస్. కూర్మయ్య, దుర్గాపూర్.

స్త్రీ పురుషుడికి అన్యాయం చేస్తోందా? పురుషుడు స్త్రీకి ఎక్కువ అన్యాయం చేస్తున్నాడా?ఎవరు ఎక్కువఅన్యాయం చేస్తున్నారు?

అటూ ఇటూకూడా ఉన్నది. ఆయా సందర్భాలను అనుసరించి నిర్ణయించవల సిన విషయమిది.

కె. బాబ్జీ, గూడూరు.

ప్రకృతి వాతావరణంకు రాజకీయ వాతా వరణంకు గల తేడా?

ఏమీ లేదు. హఠాత్తుగా వర్షం వచ్చి నట్లు, తుఫాను రేగినట్లూ. అది పూర్తి కాగానే వాతావరణంలో జరిగే అనేక మార్పుల్లాగే రాజకీయ వాతావరణం కూడాను. సూర్యుడు చరచరలాడే ఎండ ప్రసరించిన విధంగానే రాజకీయనాయకుడు పదవిలో ఉండగా ప్రకాశిస్తాడు. మబ్బులు కమ్మి సూర్యరశ్మిని ఆటంకపరిచిన విధం గానే పదవి పోగొట్టుకొని, నిస్తేజుడౌతు న్నాడు.

ఎ. రామవిజయ. చల్లపల్లి.

వాస్తవ జీవితాన్ని ప్రతిబింబించే నవ లలు తెలుగు సాహిత్యంలో నేడు అరుదుగా వెలువడుతున్నవి. సమాజ శ్రేయస్సుకు, సంఘ పరిణామానికి యిటువంటి నవలలు ఎంతవరకు అవ సరము?

కాలక్షేపం మొదటి ఉపయోగం. చెడు రచనలు ఉంటేనేతప్ప మంచి రచనలు ప్రసిద్ధికెక్కవు. అందుకని చేతి దురద ఉన్నంతవరకూ రచనలు సాగించటం తద్వారా పత్రికల పేజీలు నింపటం అవ సరం. వీటివల్ల చదివే అలవాటవుతుంది. ఆ తరువాత క్రమంగా మంచి అభిరుచుల్ని పెంపొందించుకోవచ్చు.

సి.హెచ్. వెంకటేశ్వరరావు, నెల్లూరు.

స్త్రీలకేనా శీలం అనేది ముఖ్యము? మరి పురుషులకు అవసరంలేదా?


శీల మనేది ఉభయులకూ ముఖ్యమే!

బి. రాధాకృష్ణమూర్తి. బొమ్మూరు.

"మా ఆఫీసరు చాలా మంచివాడు. దేవుడిలాంటివాడు" అంటూంటారు. దీని అర్థమేమిటో చెబుతారా?

ప్రస్తుత కాలాన్నిబట్టి ఆ ఆఫీసరు అస మర్థుడు అని చెప్పవలసి వుంటుంది. □

పలురంగాలలో ఆంధ్ర ప్రముఖులు



శ్రీ వి. మోహనరావు

శతాబ్దంపైగా వ్యాపార రంగంలో అనుభవం గడించిన కుటుంబంలో జన్మించిన వ్యక్తి శ్రీ వి. మోహనరావు, సహజంగానే వ్యాపారవేత్త అయ్యారు. ది మైసూర్ ఫెర్టిలైజర్ కంపెనీ వ్యవస్థాపకులు కీ॥ శే॥ వేణుగోపాల్‌గారి తనయుడీయన. ఆ కంపెనీకి, మైకోఫార్మ్ కెమికల్స్ కంపెనీలకు మేనేజింగ్ డైరక్టరుగా వున్న శ్రీ మోహనరావు మరికొన్ని సంస్థలలో డైరక్టరుగా వున్నారు. శ్రీ మోహనరావు నిర్వహణాధికారిగా, నిర్వహణలో భాగస్తుడుగా వున్న కంపెనీలు దాదాపు ఎనిమిదివందల కుటుంబాలకు ప్రత్యక్షంగా రెండువేల కుటుంబాలకు పరోక్షంగా జీవనాధారం కల్పిస్తున్నాయి. శ్రీ మోహనరావు 'ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్' నిమిత్తంగా ఎన్నోసార్లు ఇతరదేశాలు పర్యటించి వచ్చారు.

శ్రీ మోహనరావు కుటుంబం తరపున విద్య, ఆరోగ్యం, మరియు సాంస్కృతిక విషయాలపై అవసరమైన వారికి సాయపడేందుకుగాను ఒక ట్రస్ట్ నడపబడుతోంది. చిత్తూరు జిల్లాలోని కుప్పం (వారి జన్మస్థలం)లో 'యం. ఎఫ్. పి. జూనియర్ కాలేజి' వీరి ఆధ్వర్యంలో నడుస్తూంది. అంతేకాక మద్రాసులో తెలుగు విద్యార్థులు అధికంగా వున్న 'వాణీ విద్యాలయ' నిర్వహించే కమిటీకి అధ్యక్షులుగా వున్నారు శ్రీ మోహనరావు.

ఇప్పటి విద్యా విధానాన్ని ప్రస్తావించినప్పుడు "ఎక్కువ పాఠాలూ, తక్కువ ప్రాక్టికల్స్‌గానూ ఉంటున్నాయి. అలా కాకుండా ఎక్కువగా ప్రాక్టికల్ ట్రెయినింగ్, ఎడ్యుకేషనల్ టూర్స్‌తోకూడిన విద్య ఉపయోగకరంగా వుంటుంది" అన్నారాయన.

యువకులకు తన సలహాగా "చెయ్యదలచుకొన్నది నిశ్చయంగా నిర్ణయించుకోవాలి. ఏ మార్గాన కృషి సలపాలో ఎన్నుకోవాలి. ఏవిధమయిన ఇతర ఆలోచనలు లేకుండా చేస్తున్న పనిపై శ్రద్ధచూపాలి. అడుగు ముందుకు పడిన కొద్దీ తెలియని విషయాలు తెలుసుకొంటూ, పరిజ్ఞానం పెంపొందించుకొంటూ సాగాలి" అన్నారాయన.

విద్యార్థులకు రాజకీయాల పరిశీలన అవసరమేగాని, విద్యార్థి దశలో వారు 'యాక్టివ్ పాలిటిక్స్'లో పాల్గొనకూడదని అభిప్రాయ పడతారాయన.

— పి. సరళాసూర్యారావు

సినిమా

ఎవరి కధ?

ఒక "శారద" కధ. ఒక "ఊర్వశి" కధ. ఒక "జ్యోతి" కధ. ఒక "కల్పన" కధ. సినిమాలుగా చూపించిన క్రాంతి కుమార్ ఈసారి తమ చిత్రాన్ని "ఆమె కధ"గా చూపిస్తున్నారు. "జ్యోతి" చిత్రాన్ని అత్యంత సమర్ధవంతంగా చిత్రీకరించి మంచి దర్శకుడిగా పేరు పొందిన రాఘవేంద్రరావు ఈ చిత్రానికి దర్శకుడు "కథానాయిక" పరంగా చిత్రాలు నిర్మిస్తున్న ఈ సంస్థ ఈసారి ముగ్గురు కథానాయికలతో ఈ చిత్రాన్ని తీసింది ఇంతి. పూబంతి. చామంతిలాటి ముగ్గురమ్మాయిలతో (జయసుధ. ప్రభ. శ్రీప్రియ) పాటు మురళీమోహన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో ఒక ప్రత్యేక తరహా పాత్రలో నటుడు రజనీకాంత్ (చిలకమ్మ చెప్పిందిలో "అబ్బాయి") నటించారు ప్రముఖ రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి నవల ఆధారంగా నిర్మించబడ్డ ఈ చిత్రం రసవత్తరమైన కధతో. ఉత్కంఠను కలిగించే సన్నివేశాలతో నిండివుంది। (నే నెందుకు చెప్పాలి? ఈ పత్రిక మీకందిన కొద్ది రోజులలోనే ఆ సినిమా ఆంధ్రదేశంలోని ప్రధాన నగరా లన్నిటిలోనూ విడుదలవబోతోంది)



'మొరటోడు'లో జయసుధ

కళావాహిని జరిపిన నాటకోత్సవం

మద్రాసులోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళావాహిని ఆధ్వర్యంలో తొలి సారిగా కేంద్రప్రభుత్వ సమాచారశాఖ నిర్వహణలోవున్న సాంగ్ అండ్ డ్రామా డివిజన్ (హైదరాబాద్ సెంటర్) సభ్యులచే మద్రాసులో నాటకాలు ప్రదర్శించబడ్డాయి ఈ ప్రదర్శనలు మూడు రోజుల పాటు మద్రాసులోని వాణీమహల్‌లో జరిగాయి ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాంఘిక చైతన్యం కలిగిస్తూ ప్రజల నుత్తేజపరిచే సందేశాలూ 'తప్పక ఉండవలసిన'-వారి నాటకాలూ, ఇతర కళారూపాలూ జనరంజకంగానే ఉన్నాయి నటీనటులందరూ సుశిక్షితులైన వారు కావడంచేత ప్రచారోద్దేశ్యమే ప్రధానమైనా నాటకాలు రక్తి కట్టించ గలిగారు ఈ ప్రదర్శనలు మొదలుపెట్టే ముందురోజు కళావాహిని ఒక ప్రెస్‌మీట్ నిర్వహించి సాంగ్ అండ్ డ్రామా డివిజన్ తరపున ఈ ప్రదర్శనలలో పాల్గొనే నటీనటులనూ, సాంకేతిక నిపుణులనూ పరిచయంచేసింది ఆ సందర్భంలో నిర్మాణాత్మకమైన పద్ధతిలో కళావాహిని అభివృద్ధికి తాము చేస్తున్న కృషిని వివరించారు ఆ సంస్థ అధ్యక్షులు బి కృష్ణమూర్తి 1954 లో స్థాపించబడిన తెలుగు మహాజన సమాజం తన సాంస్కృతిక విభాగంగా కళావాహినిని 1971 లో ఏర్పరచుకొంది ఈ సంస్థల నిర్వహణలో తమిళనాడు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన స్థలంలో ఒక స్కూలు భవనం, ఆడిటోరియం, లైబ్రరీ భవనాలు కలిపిన ఒక పెద్ద కాంప్లెక్స్ నిర్మాణం జరగబోతోంది ఈ భవనాల నిర్మాణాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు విరాళం కూడా యిచ్చింది మద్రాసులోని తెలుగువారి కెంతో ఉపయోగించే ఈ కాంప్లెక్స్ నిర్మాణం తలపెట్టిన 'కళావాహిని' ఎంతేని అభినందించ దగ్గది



సాంగ్ అండ్ డ్రామా డివిజన్ ప్రదర్శించిన 'ధర్మశాల' నాటకంలో ఒక దృశ్యం



'సీతా మాలక్ష్మి'లో తాళ్లూరి రామేశ్వరి చంద్రమోహన్

కళాసాగర్ ఫిల్మ్ అవార్డ్స్

మద్రాసులోని సాంస్కృతిక సంస్థ కళాసాగర్ తన అయిదవ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా అక్టోబర్ 9 వ తేదీన జరుపుకొంది ఆ సందర్భంగా ఎసీనటి జ్యోతిలక్ష్మి నాట్య ప్రదర్శన సంగీత దర్శకుడు సత్యం నిర్వహించిన మ్యూజికల్ నైట్ కళాసాగర్ ఫిల్మ్ అవార్డ్స్ బహూకరణ నిర్వహించిందా సంస్థ కళాసాగర్ ఫిలిం ఎవార్డ్స్ పొందిన చిత్రాల చిత్ర ప్రముఖుల వివరాలు ఎరిపరి మువ్వ (ఉత్తమ చిత్రం) ఊరుమ్మడి బ్రతుకులు నిర్మాత జి కె మూర్తి (ఉత్తమ నిర్మాత) అమెంకా అమ్మాయి నిర్మాత ఎస్ కృష్ణంరాజు (ఉత్తమ నిర్మాతగా ప్రశంస) కె విశ్వనాథ్ (ఉత్తమ దర్శకుడు) బాపు (ఉత్తమ దర్శకుడిగా ప్రశంస) చంద్రమోహన్ (ఉత్తమ నటుడు) సత్యనారాయణ (ఉత్తమ క్యారెక్టర్ నటుడు) జయసుధ (ఉత్తమ నటి) జయప్రద (ఉత్తమ నటిగా ప్రశంస) అల్లురామలింగయ్యకు (ఉత్తమ హాస్య నటుడు — ఇది ఉత్తమ హాస్య నటుడిగా తానందుకొంటున్న మొదటి బహుమతి అన్నారు రామలింగయ్య—ఆశ్చర్యమే!) సారధి

(హాస్య నటుడిగా ప్రశంస), రమాప్రభ (ఉత్తమ హాస్య నటి), సత్యం (ఉత్తమ సంగీతం), రమేష్‌నాయుడు (ఉత్తమ సంగీతానికి ప్రశంస), మల్లెమాల (ఉత్తమ గీత రచన), బాలసుబ్రహ్మణ్యం(ఉత్తమ గాయకుడు), సుశీల (ఉత్తమ గాయని.)

రామకృష్ణులు!

అన్నపూర్ణా స్టుడియోస్ & జగపతి ఆర్ట్ పిక్చర్స్‌పతాకం క్రిందఎన్.టి.రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ జయ ప్రదలతో రంగుల చిత్రనిర్మాణం జరుగు తోంది. అన్నపూర్ణా స్టుడియోస్ (హైదరాబాద్)లో నిర్మాణం జరిగే ఈ చిత్రానికి వి. బి. రాజేంద్రప్రసాద్ నిర్మాత, దర్శకుడు. ఆత్రేయ రచన, కె.వి. మహదేవన్ సంగీతం గల ఈ చిత్రం తాలూకు పాటలు డిసెంబర్ నెలాఖరుకు రికార్డు చెయ్యబడ తాయి. మే మాసాంతానికి నిర్మాణం పూర్తి అవుతుందని నిర్మాతల అంచనా.

అయిదుపైసలకురూపాయిపర్సా!

అవును! అలానే అనిపించింది సీతాలుకి. సీతాలు ఒక సినిమాహాల్లో పనిమనిషిగా ఉంది. కొండయ్యకూడా అక్కడే పనిచేస్తున్నాడు. ఒకరోజు రెండో ఆట తర్వాత సీతాలు 'హాలు'లో ఊడుస్తూండగా చీపురుకి తగిలిన పర్సులో కేవలం అయిదు పైసలే ఉండటంతో అలా అనుకొంది. అయిదు పైసల్తోపాటు నిరోధ్ ప్యాకెట్టు కూడా ఉంది ఆ పర్సులో. 'ఇదేంటి మామా తలనెప్పి బిళ్ళా' అంది కొండయ్యతో సీతాలు. కొండయ్యకి అదేంటో తెలుసు. చెప్పడానికి మహా ఇబ్బంది పడ్డాడు ...."అదేంటో తెలిస్తే..నువ్విక్కడుండవు లేవే...." అని చమత్కరించాడు. ఈ చమత్కారం యువ చిత్ర నిర్మించే 'సీతామాలక్ష్మి'లోనిది. కొండయ్యగా చంద్రమోహన్, సీతాలుగా నూతన నటి తాళ్ళూరి రామేశ్వరి నటించారు. కె. విశ్వనాధ్ దర్శకత్వంలో తయారవుతోందీ చిత్రం. నిర్మాత కె. మురారి.

జన్మస్థలంలో అల్లుకు సత్కారం!

350 చిత్రాలకు పైగా నటించి, 'హాస్యకళాప్రపూర్ణ' బిరుదునందుకొన్న అల్లు రామలింగయ్య చిత్రసీమలో ప్రవేశించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆయన జన్మస్థలమైన పాలకొల్లులో 'అల్లు రామలింగయ్య చలనచిత్ర రజతోత్సవం' భారీ ఎత్తున నిర్వహించబడుతుంది. ఈ ఉత్సవం 1978 జనవరిలో జరగబోతోంది.



అల్లు రామలింగయ్య

"బి. ఎన్." మనకిక లేరు

"మల్లీశ్వరి" లాటి మరపురాని చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల కందించి "మరపురాని దర్శకుడి"గా ప్రసిద్ధుడై మరెన్నో మంచి చిత్రాలను తెలుగువారి కందించిన శ్రీ బి. యన్. రెడ్డి—పద్మ భూషణ్ [ఈ గౌరవ సంకేతాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రయోగించకూడదు అయినా ఈ సమయంలో గుర్తుచేసుకోకుండా ఉండలేకపోతున్నాము]గా భారత ప్రభుత్వంచే గౌరవించబడటమే గాకుండా, వెంకటేశ్వరా యూనివర్శిటీనుండి డాక్టరేట్ పట్టాన్ని పొంది, చలన చిత్ర పరిశ్రమకు సంబంధించి అత్యుత్తమమైనదిగా భావించబడుతున్న "దాదా సాహెబ్ ఫాల్కే ఎవార్డ్"నూ పొందిన శ్రీ బి. ఎన్. రెడ్డి-తెలుగు చిత్ర పరిశ్రమాభివృద్ధికి జరిగిన కృషిలో, మంచి చిత్రాల నిర్మాణం సాగించే ప్రయత్నంలో ప్రముఖుడైన శ్రీ బి. ఎన్. రెడ్డి మనకిక లేరు. మద్రాసులో, మంగళవారంనాడు రాత్రి (8-11-77) ఆయన మరణించారు. ఎన్ని బహుమతులొచ్చినా, ఎన్ని బిరుదులొచ్చినా నన్ను "బి.ఎన్"గానే చూడండి అనేవారు శ్రీ బి. ఎన్. ఘనుడైన ఆయనను "మన బి. ఎన్"గా గుర్తుంచుకొంటూ, ఆయన కుటుంబానికి తన సానుభూతి తెలుపుకొంటూంది జ్యోతి.



'సతీ సావిత్రి'లో వాణిశ్రీ

'ఇంద్రధనుస్సు'

ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ పతాకం క్రింద కె. బాపయ్య దర్శకత్వంలో నన్నప నేని సుధాకర్, సుబ్బానాయుడు నిర్మించిన 'ఇంద్రధనుస్సు' వర్ణచిత్రం యీ నెల 30న

లక్ష్మి ఫిలిమ్స్ ద్వారా విడుదలకానున్నది కృష్ణ శారద నాయకానాయికలుగా నటించిన యీ చిత్రంలో గుమ్మడి శ్రీధర్ ప్రభాకరరెడ్డి గిరిబాబు నాగేష్ శరత్ బాబు కాకరాల కాంచన జయమాలిని గిరిజారాణి ఫణి పుష్పకుమారి బేబి వరలక్ష్మి ముఖ్యపాత్రలు ధరించారు

మల్లెపూవు

సమతా ఆర్ట్స్ సంస్థ పాటలతో పలకరించి పన్నీటిని చిలకరించే మమతల మాలికగా రూపొందించిన ప్రణయ వర్ణకావ్యం మల్లెపూవు డిసెంబరులో విడుదల కానున్నది ఈ చిత్రంలో శోభన్‌బాబు జయసుధ లక్ష్మి రావుగోపాలరావు శ్రీధర్ గిరిబాబు అల్లు రామలింగయ్య కె వి చలం, నిర్మల, కె. విజయ ముఖ్య పాత్రధారులు ఈ చిత్రంలోని పాటలన్నీ యిప్పటికే రికార్డులద్వారా విడుదలై విశేష ప్రజాదరణ పొందాయి ఆచార్య ఆత్రేయ మాటలు చక్రవర్తి సంగీతం యస్ వెంకటరత్నం ఛాయాగ్రహణం నిర్వహించిన యీ వర్ణచిత్రాన్ని వి మధుసూదనరావు దర్శకత్వంలో వి ఆర్ యాచేంద్ర కె చటర్జీ నిర్మించారు

నాయుడు బావ

చక్కని అభిరుచితోపాటు మంచి చిత్రాలను నిర్మించాలనే తపన ఆశయం వున్న వ్యక్తి యం యస్ రెడ్డి ఇపుడు ఆయన కౌముదీ పిక్చర్స్ పతాకం క్రింద రూపొందిస్తున్న నవరసభరిత వర్ణచిత్రం "నాయుడు బావ యీనెల 10 నుంచి ప్రారంభమైన చివరి షెడ్యూల్ తో



'ప్రయాణంలో పదనిసలు'లో జయచిత్ర



'పంతులమ్మ'లో రంగనాథ్, దీప


పూర్తవుతుంది. శోభన్‌బాబు "నాయుడు బావ"గా నటిస్తున్న ఈ చిత్రంలో జయసుధ, జయప్రద నాయికలుగా నటిస్తున్నారు. సత్యనారాయణ, రాజబాబు, మోహన్‌బాబు, సాక్షి రంగారావు మమత, నిర్మల, జయమాలిని, విజయ లక్ష్మి, సుధ యితర ముఖ్య పాత్రధారులు.



'ఆత్మీయుడు'లో మురళీమోహన్, జయమాలిని



'చరిత్రహీనులు'లో రావుగోపాలరావు



'కరుణామయుడు'లో విజయ్ చందర్

బండారు సంగీతోత్సవం

హైదరాబాదు, రవీంద్రభారతిలో అక్టోబరు 25వ తేదీన బండారు సంగీతోత్సవం జరిగింది. ఈ సభలో ప్రసంగిస్తూ మధ్య తరహా నీటిపారుదల శాఖా మంత్రి వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు రాష్ట్రంలో సినిమా పరిశ్రమాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన సహాయాన్నందజేస్తుందని హామీ ఇచ్చారు.

ప్రఖ్యాత సినీనటి జమునా రమణారావు అధ్యక్షత వహించారు. ప్రఖ్యాత సినీ దర్శకుడు దాసరి నారాయణరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. సంగీత దర్శకుడు చక్రవర్తి ఆధ్వర్యంలో బండారు, వారి బృందం, దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరధి, సి. నారాయణరెడ్డి, బోయిభీమన్న, మున్నగువారు రచించిన పాటలను పాడి ప్రేక్షకులను ఆహ్లాదపరిచారు. ఈ సందర్భంలో శోభన్‌బాబు, చక్రవర్తి గార్లకు సన్మానం జరిగింది.

హైదరాబాద్‌లో 'మంచి బాబాయ్'

గతంలో "ఖైదీ బాబాయ్" వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన బాబుల్‌నాథ్, లక్ష్మణరావులు ప్రస్తుతం శ్రీ బాలాజీ చిత్రనికేతన్ పతాకం క్రింద నిర్మిస్తున్న "మంచి బాబాయ్" వర్ణచిత్రం అక్టోబరు 14 ఉదయం హైదరాబాద్ సమీపంలోని మంచిరేవుల గ్రామంవద్ద ప్రారంభమైంది. లక్ష్మీఫిలిమ్స్ అధినేత కె. యల్. యన్. ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్‌చేయగా, జి. రాఘవేంద్రరావు క్లాప్ చేశారు. శోభన్‌బాబు, సత్యనారాయణ, రాజబాబు, మోహన్‌బాబు, శరత్‌బాబు, వంకాయల, జయచిత్ర, దీప, రమాప్రభ, నిర్మల, రాధాకుమారి, కె. విజయ, కాంతారావు, శ్రీధర్ నటిస్తున్నారీ చిత్రంలో. ఈ చిత్రానికి దర్శకుడు టి. కృష్ణ. సత్యానంద్, మహాదేవన్, సుందరబాబు, తోట తెర వెనుక కళాకారులు.

—యసీఁనారాయణ



Edited&Published by V. Leelavathy Raghavaiah, at 17B Rajaram Colony Kodambakkam, Madras-600 024,& Printed by D Hanumantha Rao at Kranti Press, 12, Francis Joseph Street, Madras-600 001